సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
8-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 37 పేజీలు: 10+4 వెల: 6.50

కాంగ్రెస్ రాగానే ఐదు హామీల అమలు: రాహుల్

జెలెన్‌స్కీ, గ్రీక్ పిఎంకు తృటిలో తప్పిన ప్రాణాప్రాయం

5లో

Government of India

మోదీ ప్రభుత్వ గ్యారంటీ
అంటే ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల హామీ
అటల్ సేతు,అతి పొడవైన సముద్ర వంతెన; చీనాబ్, ప్రపంచంలోని అత్యంత ఎత్తైన రైల్ ఆర్చ్ వంతెన
మన సంకల్పం వికసిత భారత్
మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి
cbc 22201/13/0334/2324

# సఖ్యతతోనే సాధిస్తాం

## కేంద్రంతో ఘర్షణ వైఖరెందుకు!

### ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్ (అల్వాల్), మార్చి 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రయోజనాలు కోసం ఒక మెట్టు దిగి అందరిని కలుపుకుని ముందుకు సాగుతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికలు సందర్భంగానే రాజకీయాలు చేస్తామని తరువాత అభి వృద్ధి ఎజెండాగాముందుకు సాగుతామన్నారు. కేంద్రంతోఘర్షణాత్మకమైన వైఖరితో కాకుండా సఖ్యతతో ఉంటూనే తెలంగాణ రాష్ట్ర హక్కులను సాధించుకుంటామని తెలిపారు. బిఆర్ఎస్‌ప్రభుత్వం భేషజాలు కారణంగా ప్రజలు ఎంతో నష్ట పోయారని విమర్శించారు. గురువారం అల్వాల్ టిమ్స్ రాజీవ్ రహదారి వద్ద 2,232 వేలు కోట్లు వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఎలివేటెడ్ కారిడార్ పనులకు సీఎం శంఖుస్థాపన చేశారు. హైదరబాద్ జిల్లా ఇన్‌చార్జ్

>>2


ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేస్తున్న సిఎం రేవంత్

# కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు!

## తెలంగాణ సహా 10 రాష్ట్రాలకు పేర్లు పరిశీలించిన సిఇసి

### ఢిల్లీలోసిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,మార్చి7,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ తుది అంకానికి గురువారం సాయంత్రం చేరుకొంది. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జుఖర్గే అధక్ష్యతన జరిగింది. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఏఐసిసి ప్రధాన కార్యదర్శికెసి వేణుగోపాల్, అంబికాసోని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఇరిగేషన్ మంత్రినల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.తెలంగాణ,కర్నాటక,కేరళతో సహా 10 రాష్ట్రాల కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు దాదాపు ఒకే అయ్యాయి. మహబూబ్‌నగర్-వంశీచంద్‌రెడ్డి, నిజామాబాద్ -జీవన్‌రెడ్డి, పెద్దపల్లి-గడ్డం వంశీకృష్ణ, కరీంనగర్

>>2

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై హైకోర్టు కీలక తీర్పు

## మళ్లీ కేబినెట్‌లో ప్రతిపాదించి పేర్లు పంపాలి

### శ్రవణ్, సత్యనారాయణలకు ఊరట





## కోదండరామ్, అలీఖాన్ నియామక ఉత్తర్వులు రద్దు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి7:** ఎమ్మెల్సీల నియామకాలపై తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకంపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఎమ్మెల్సీల పేర్లను మళ్లీ కేబినెట్‌లో ప్రతిపాదించి గవర్నర్‌కు పంపాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

మళ్లీ కొత్తగా ఎమ్మెల్సీల నియామకం చేపట్టాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను ఉన్నత న్యాయస్థానం తాజాగా కొట్టివేసింది. దాసోజు శ్రవణ్, సత్యనారాయణల నియామకాన్ని కొట్టివేసే అధికారం గవర్నర్‌కు లేదని హైకోర్టు తెలిపింది.

కేబినెట్‌కు తిప్పి పంపాలి తప్ప తిరస్కరించొద్దని హైకోర్టు పేర్కొంది. ఈ క్రమంలోనే కోదండరామ్, అలీఖాన్‌ల నియామకాన్ని కొట్టివేసింది. కాగా, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు దాసోజు శ్రవణ్,కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ మంత్రి మండలి తీర్మానం చేసింది. వీరి పేర్లను

>>2

# దిగిన 'టానిక్కు' కిక్కు!

## వందల కోట్ల పన్ను ఎగవేత

### టానిక్ వైన్స్ యాజమాన్యానికి ఎక్సైజ్ శాఖ నోటీసులు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** తెలంగాణలో సంచలనం సృష్టించిన టానిక్ లిక్కర్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గత ప్రభుత్వంలోని పెద్దల అండదండలతో అన్ని నిబంధనలూ ఉల్లంఘించి రాష్ట్రంలో కేవలం ఒక్క టానిక్ సంస్థ మాత్రమే 13.6 శాతం టాక్స్ కట్టకుండా మద్యం విక్రయాలు జరుపుకునేలా వెసులు బాటు పొందింది.

హైదరాబాద్‌లోని టానిక్, వాటి అనుబంధంగా ఉన్న మరో 8క్యూ మద్యం దుకాణాల్లో గత మూడు రోజులుగా ఎక్సైజ్ శాఖ తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలలో మద్యంనిల్వ చేసే గోదాముల్లో నిర్వహించిన తనిఖీలలో జీఎస్టీ, వ్యాట్ సైతం ఎగవేసినట్లు గుర్తించారు. విదేశీ మద్యం విక్రయాల్లో సైతం ప్రభుత్వానికి పన్నులు చెల్లకుండా ఎగవేసినట్లు తాజాగా ఎక్సైజ్ శాఖ

>>2

# కేంద్ర ఉద్యోగులకు 4% డిఎ పెంపు

## ఉజ్వల సిలిండర్ రాయితీ గడువు పొడిగింపు

### కేంద్రకేబినెట్ నిర్ణయాలు

**న్యూఢిల్లీ, మార్చి 7:** సార్వత్రిక ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వ ఉద్యో గులకు తీపికబురు వచ్చింది. కరువుభత్యం నాలుగు శాతం మేర పెరిగింది. ఇప్పటి వరకూ 46 శాతం ఉన్న డిఎ 50 శాతానికి చేరుకుంది. 2024 జనవరి ఒకటవ తేదీనుంచి అమలులోకి వస్తుందని ప్రభుత్వం తెలిపింది. తాజా నిర్ణయంతో కోటిమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,

>>2

అతి పెద్ద ప్రాపర్టీ షో
CREDAI HYDERABAD
CREDAI HYDERABAD PROPERTY SHOW 13TH EDITION
TRANSPARENT. TRUSTWORTHY. TRANSFORMING.
8/9/10 MARCH 2024 HITEX, HYD.


శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం & విద్యా శాఖ మంత్రి


శ్రీ మల్లు భట్టి విక్రమార్క
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక & విద్యుత్ శాఖ మంత్రి


శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ & హౌసింగ్ మంత్రి, సమాచార మంత్రి

ప్రారంభోత్సవం 10:00 am, 8th March'24.

Title Sponsor: APARNA Lead the future
Powered by: VASAVI GROUP You dream. We deliver.
Palladium Plus Sponsor: 360LIFE ULTRA-LUXURY HIGH RISE
Palladium Sponsor: HONER HOMES
Platinum Plus Sponsors: MY HOME GROUP, TERMINUS FINISH STRONG
Platinum Sponsors: SMR HOLDINGS, Janapriya UPSCALE, Vertex LIVING MODERNISED Since 1994, indis, RAJAPUSHPA PROPERTIES PVT. LTD, Primark, RAMKY ESTATES, Hallmark, SUMADHURA, CYBERCITY, AURO REALTY, ASBL, urbanrise, NAMISHREE, GREENMARK DEVELOPERS
Diamond Sponsors: OORJITA, RV NIRMAAN, JAIN, VEEKAY, SATTVA, WESTERN CONSTRUCTIONS WINDSOR PARK LLP, sunshine developers
/credaihyderabad



గురువారం శ్రీనగర్‌లో శంకరాచార్య పర్వతానికి నమస్కరిస్తున్న ప్రధాని మోదీ

# కేంద్ర ఉద్యోగులకు 4% డిఏ పెంపు

>> పెన్షనర్లు ప్రయోజనం పొందు తారు. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ సమావేశం వివరాలను కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ వివరిం చారు. డిఏ, డిఆర్‌పై కేంద్రం నిర్ణయంతో ఖజానాపై ఏటా 12,869 కోట్లరూపాయలు భారం పడుతుందని, 2024-25 సంవత్సరానికి ఈభారం 15,014 కోట్లవరకూ ఉంటుందని ఆయన వెల్లడించారు. అలాగే కృత్రిమ మేథ అభివృద్ధి పరిశోధనల కోసం సమగ్ర వ్యవస్థ ఏర్పాటుచేసేదిశగా రూ.10వేల కోట్లతో ఎఐమిషన్‌కు కేంద్రం ఆమోదం చింది. ఎఐపై యువతకు శిక్షణ ఆవిష్కరణ కేంద్రాలు ఏర్పాటు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలు తీసుకుంటారు. గోవా శాసనసభలో ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించే బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 40 స్థానాలున్న గోవా అసెంబ్లీలోప్రస్తుతం ఎస్టీలకు రిజర్వేషన్ సీట్లులేవు. జనాభా ఆధారంగా ఆసీట్ల కేటాయింపు చర్యలు తీసుకుంటారు.

ఈశాన్య భారత్‌కోసం 10,037 కోట్లతో కొత్తపారిశ్రామిక అభివృద్ధిపథకం ఉన్నతికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2024-25 సీజన్‌లోముడి జనపనారకు కనీస మద్దతుధరను క్వింటాలుకు రూ.285కి పెంచారు. దీనితోమొత్తంధర 5335కి చేరింది. ఈనిర్ణయంతో ఈశాన్యరాష్ట్రాలు, పశ్చిమబెంగాల్ రైతులకు ఎంతోమేలు జరుగుతుంది. భారత సైన్యం ఇండియన్ కోస్ట్‌గార్డ్ అవసరాలకోసం 34 కొత్త ఎఎల్‌హెచ్‌ధృవ్ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదించింది. ఆర్మీకి 25, ఇండియన్ కోస్ట్‌గార్డ్‌కు తొమ్మిదిచొప్పున హెలికాప్టర్లను సమకూర్చనున్నారు. హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ వీటిని తయారుచేస్తుంది. అలాగేఉజ్వల సిలిండర్లపై ఇచ్చే రాయితీ300 రూపాయల గడువును మరికొంతకాలంపెంచింది. ముడిజనపనారకు కనీస మద్దతుధరలకూడా ప్రకటించింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు కేంద్ర కేబినెట్ ఉజ్వల గ్యాస్ లబ్దిదారులకు ఇస్తున్న రాయితీని మరింత పొడిగించింది. ఒక్కొక్క సిలిండర్‌పై ప్రస్తుతం 300 రూపాయల సబ్సిడీని కేంద్రం అందిస్తోంది. ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ప్రారంభం అయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో కూడా ఈ రాయితీ అమలవుతుంది.ఏడాదికి 12 సిలిండర్లవరకూ ఈ రాయితీ లభిస్తుంది. మార్చి 31వ తేదీతో ఈ గడువు ముగియనున్న వేళ మోదీ నేతృత్వంలోజరిగిన కేబినెట్ సమావేశంలో ఈపొడిగింపునిర్ణయం తీసుకున్నారు.

దీనివల్ల పదికోట్ల కుటుంబాలకుప్రయోజనం చేకూరనున్నదనికేంద్రమంత్రి పియూష్‌గోయల్ అన్నారు. ప్రభుత్వ ఖజానాపై 12 వేలకోట్ల భారం పడుతుందని అన్నారు. 2016లో ఉజ్వలపథకంప్రారంభించారు. ఈస్కీంలో గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇస్తారు. సిలిండర్‌ను మార్కెట్‌ధరకు కొనుగోలుచేస్తారు. ఉజ్వల కింద తీసుకున్నవారికి ఒక్కో సిలిండర్‌పై 200 సబ్సిడీని కేంద్రం ప్రకటించింది. అక్టోబరులో సబ్సిడీ మొత్తాన్ని 300కి పెంచింది. ఉజ్వల పథకం కింద లబ్దిదారులుసగటున ఏడాదికి 3.68 రీఫిల్స్ వినియోగిస్తున్నారు. అలాగే సమావేశంలో ముడిజనపనారకు 2024-25 సీజన్‌కు సంబంధించి కనీస మద్దతుధరనుప్రకటించింది. క్వింటాలుకు 5050 వరకు ఉన్న ఈ ధరనున ఇకపై 5335కి పెంచినట్లు కేంద్ర మంత్రి పియూష్ గోయల్ కేబినెట్ వివరాలను వెల్లడించారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు!

>> -ప్రవీణ్‌రెడ్డిలేదా వెలిచాల రాజేందర్‌రావు, జహీరాబాద్- సురేష్‌షెట్కార్, సికింద్రాబాద్- బొంతురామ్మోహన్, నల్గొండ- జానారెడ్డి, భువనగిరి -చామలకిరణ్‌కుమార్‌రెడ్డి, మహబూబాబాద్ -బలరాంనాయక్, వరంగల్- అద్దంకి దయాకర్/సరేందర్/సత్యనారాయణ, మెదక్- నీలం మధు,హైదరాబాద్ -ఫిరోజ్‌ఖాన్ వేస్తే- సునీతా మహేందర్‌రెడ్డి మహబూబాబాద్ బలరామ్‌నాయక్ ఖమ్మం-నందిని లేదా ప్రసాద్‌రెడ్డి లేదా యుగేందర్ పేర్లు పరిశీలిస్తున్నారు. నాగర్‌కర్నూల్ మల్లురవిపేరుతోపాటు సంపత్ కుమార్ పేర్లు పరిశీలిస్తున్నారు.

## రేవంత్‌రెడ్డి మరో ఏక్‌నాథ్ షిండే!

### సిఎం ప్రతిపక్షంలో ఉన్నట్లే మాట్లాడుతున్నారు: డికె అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 7 ప్రభాతవార్త: రేవంత్‌రెడ్డి సీఎంలా మాట్లాడడం లేదని, ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నా అనుకుంటున్నా రని అహంకారంతో కూడిన మాటలు తగ్గించుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. కాంగ్రెస్ నుంచి ఎవరైనా మరో 40మంది ఎమ్మెల్యేలతో ఏక్‌నాథ్‌షిండేలా వస్తే అప్పుడు ప్రభుత్వం మారిపోతుందేమో అని, రేవంత్‌రెడ్డి ఏక్‌నాథ్‌షిండే అవుతాడేమో అంటూ విమర్శలు వస్తున్నాయన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రపంచ దేశాలే ఇవాళ భారతదేశాన్ని మోదీని చూసి గర్వపడుతుంటే అంత గొప్ప ప్రధానిని మోదీ కేడీ అనడం సమంజసం కాదన్నారు. మొన్న ఆదిలాబాద్‌లో జరిగిన సభలో మోదీ బడేభాయ్ అంటూ సంభోధించి,నిన్న మహబూబ్‌నగర్‌లో కేడీ అనడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. కెసిఆర్ కూడా ఇలాగే అహంకారంతో విర్రవీగితే ప్రజలు ఫామ్ హౌజ్‌కే పరిమితం చేశారని గుర్తు చేశారు. వాళ్లలో వాళ్లకే నమ్మకం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరో దించాల్సిన అవసరం లేదని ప్రజలే దింపుతారని అన్నారు.ఆరు గ్యారంటీల పేరుతో 412 హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టారని, ఇప్పటికీ ఒక్క పథకం కూడా సరిగా అమలు చేయలేదన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:07/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 353950
2nd Prize Rs.7000/- 43876
3rd Prize Rs.3500/-
05487 06436 12450 21849 50414
54340 55080 60252 76108 81048
4th Prize Rs.200/-
1556 2028 3561 4145 4672 5847 6203
6463 7558 9915
5th Prize Rs.100/-
0077 1320 2919 3024 4578 4802 7563
8342 8845 9035
6th Prize Rs.50/-
0055 1364 3144 4842 5857 7007 9038
0192 1365 3197 4843 5976 7233 9157
0211 1468 3365 4849 6088 7264 9178
0277 1751 3386 4983 6134 7614 9257
0334 1790 3408 5192 6328 7704 9315
0345 1822 3573 5358 6365 7872 9523
0640 1962 3961 5467 6380 7892 9550
0653 1973 4033 5493 6484 7964 9618
0661 2256 4236 5549 6491 8327 9647
0898 2261 4338 5618 6575 8524 9956
0980 2946 4490 5687 6690 8549
1016 3031 4501 5697 6697 8735
1181 3046 4531 5710 6718 8759
1255 3072 4593 5807 6814 8837
1356 3124 4711 5851 7003 8909

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 664602
2nd Prize Rs.7000/- 74116
3rd Prize Rs.3500/-
16051 25437 39034 44321 47893
51754 68064 75023 80021 88432
4th Prize Rs.200/-
0269 0438 1573 2219 2819 3358 3441
3454 7885 8008
5th Prize Rs.100/-
0936 1468 2573 3827 3839 4428 5086
5774 7131 8488
6th Prize Rs.50/-
0048 1743 3247 4821 6025 7983 9179
0202 1768 3310 5034 6170 8107 9288
0209 1961 3382 5056 6184 8234 9320
0247 2102 3542 5099 6198 8258 9382
0248 2143 3699 5264 6211 8259 9389
0317 2213 3811 5341 6339 8536 9503
0366 2225 3842 5344 6420 8580 9595
0470 2294 3869 5458 6462 8698 9678
0498 2400 4308 5499 6466 8731 9855
0736 2511 4410 5690 6501 8766 9886
0773 2547 4503 5706 6783 8771
1072 2667 4574 5732 7069 8841
1359 2957 4627 5806 7392 8842
1558 3006 4635 5940 7622 9014
1627 3104 4722 6008 7949 9039

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:07/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 935669
2nd Prize Rs.7000/- 28688
3rd Prize Rs.3500/-
02644 23969 29539 41005 57008
76720 84772 92836 93418 95629
4th Prize Rs.200/-
0448 0915 3534 3635 4040 5210 6435
7405 8461 9254
5th Prize Rs.100/-
0059 3154 3219 3364 3885 4389 6112
7000 8813 9010
6th Prize Rs.50/-
0017 1848 3864 5169 6616 8312 9515
0072 1998 3984 5187 6653 8421 9548
0146 2166 4213 5508 6683 8512 9572
0212 2171 4239 5734 6770 8555 9573
0491 2489 4246 5765 6966 8569 9597
0615 2633 4248 5777 6992 8690 9619
0654 2761 4407 5857 7045 8741 9660
0661 2861 4430 6038 7058 8771 9709
0754 2973 4524 6083 7240 8859 9729
1015 3149 4572 6166 7872 8883 9776
1137 3202 4608 6169 7980 8992
1483 3366 4725 6286 8021 9042
1488 3439 4729 6338 8086 9103
1607 3633 4850 6346 8192 9107
1667 3751 4862 6369 8238 9431

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 836598
2nd Prize Rs.7000/- 86454
3rd Prize Rs.3500/-
04006 04636 05000 10195 26107
45443 59761 72936 82514 91425
4th Prize Rs.200/-
0216 1558 3151 4124 5269 5647 6356
6418 9192 9624
5th Prize Rs.100/-
0415 1452 1476 2779 3129 5005 6504
7428 9157 9839
6th Prize Rs.50/-
0022 1467 3582 5101 6372 7957 9033
0106 1728 3712 5273 6455 8135 9094
0125 1862 3797 5674 6482 8142 9106
0143 1871 3811 5762 6532 8157 9451
0161 2360 3846 5800 6619 8194 9484
0698 2382 3861 5809 7026 8294 9521
0779 2472 3889 5947 7283 8304 9764
0861 2503 4011 6035 7338 8312 9829
1016 2517 4101 6044 7354 8313 9907
1028 3038 4250 6079 7515 8559 9933
1136 3320 4354 6090 7526 8569
1208 3341 4398 6098 7757 8802
1254 3469 4703 6111 7777 8885
1390 3519 5031 6238 7811 8901
1438 3529 5059 6286 7883 8922

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:07/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 948509
2nd Prize Rs.7000/- 32207
3rd Prize Rs.3500/-
07664 08350 08926 24465 41016
91274 92794 93428 94253 97345
4th Prize Rs.200/-
0076 2113 3227 3438 3600 5888 5990
7119 8541 9139
5th Prize Rs.100/-
2599 2743 3013 3397 4082 4684 5959
7128 7205 7356
6th Prize Rs.50/-
0097 0899 2772 5328 6664 7585 9270
0214 0972 2811 5367 6832 7717 9424
0232 1097 2914 5426 6885 7928 9433
0247 1127 2978 5532 6887 7930 9454
0295 1195 3393 5546 6953 7992 9530
0428 1236 4093 5656 6956 8179 9700
0441 1342 4134 5902 6975 8207 9707
0469 1619 4420 5926 7081 8298 9813
0530 1702 4511 6037 7091 8305 9898
0576 1764 4779 6070 7116 8459 9970
0577 1947 4964 6078 7138 8521
0672 1980 5213 6106 7310 8555
0695 2040 5264 6181 7441 8678
0753 2754 5267 6260 7475 8884
0788 2756 5273 6510 7519 8943

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 335907
2nd Prize Rs.7000/- 52940
3rd Prize Rs.3500/-
16509 20568 32090 38199 39147
43255 43417 69954 84830 96576
4th Prize Rs.200/-
0323 0853 1494 2448 2594 2854 6942
7775 7948 8366
5th Prize Rs.100/-
3580 3753 4250 5866 6274 6721 7627
7897 8148 9433
6th Prize Rs.50/-
0054 2047 3043 4350 5919 6975 8625
0110 2106 3349 4453 5980 7100 8934
0150 2129 3365 4551 6010 7209 9030
0294 2178 3383 4588 6018 7273 9064
0594 2212 3402 4713 6103 7342 9622
0839 2224 3658 4722 6105 7534 9662
0848 2400 3662 4825 6303 7647 9665
1092 2424 3773 5048 6424 7963 9761
1419 2492 3795 5159 6601 7989 9804
1603 2532 3930 5380 6609 8141 9998
1660 2875 4061 5389 6718 8153
1663 2912 4199 5600 6769 8178
1873 2927 4231 5678 6772 8208
1929 2979 4264 5791 6897 8229
1967 3034 4271 5841 6898 8447

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:07/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 265176
2nd Prize Rs.7000/- 89586
3rd Prize Rs.3500/-
21466 31137 35625 38581 47712
51055 67769 87477 89596 99062
4th Prize Rs.200/-
0491 3810 5376 6122 6581 7141 7320
7645 8711 9266
5th Prize Rs.100/-
1312 4320 4403 5595 6064 6283 6909
8950 9322 9439
6th Prize Rs.50/-
0064 2304 3513 5313 6737 8384 9516
0433 2394 3633 5402 6756 8500 9557
0584 2398 3680 5477 6782 8543 9576
0861 2409 3946 5491 6946 8709 9697
1071 2414 3971 5845 6961 8742 9755
1085 2467 4130 5905 7105 8914 9757
1127 2513 4141 5919 7115 8930 9798
1138 2608 4686 6025 7171 8948 9918
1425 2626 4791 6098 7260 9118 9942
1583 2642 4916 6214 7350 9267 9991
1600 2734 5035 6221 7364 9275
1705 2933 5096 6327 7587 9410
1802 3040 5154 6649 7764 9431
1916 3214 5175 6702 7811 9434
1989 3363 5186 6730 7865 9442

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 135558
2nd Prize Rs.7000/- 26231
3rd Prize Rs.3500/-
29492 36053 36544 41772 50640
77207 89894 90016 92231 92676
4th Prize Rs.200/-
0231 3450 3584 4021 5434 5749 5904
7049 8974 9942
5th Prize Rs.100/-
2811 3917 4397 4712 4782 6148 7506
7988 8342 8883
6th Prize Rs.50/-
0348 1487 2859 4054 5750 7188 8780
0455 1581 2875 4138 5794 7229 8977
0468 1790 2892 4235 5800 7308 9171
0503 1863 2924 4241 5939 7407 9578
0856 1931 3038 4308 5969 7492 9596
1017 1961 3270 4313 5980 7551 9605
1076 2023 3369 4504 6244 7676 9670
1122 2088 3454 5044 6398 7858 9702
1162 2120 3510 5079 6446 7932 9749
1208 2281 3555 5081 6692 7990 9934
1215 2395 3623 5283 6722 8015
1220 2617 3626 5330 6840 8074
1231 2717 3773 5483 7033 8148
1289 2846 3850 5624 7065 8329
1447 2847 3952 5627 7162 8739

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:07/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 421545
2nd Prize Rs.7000/- 93360
3rd Prize Rs.3500/-
06924 08202 16383 30009 45032
46702 61115 76199 81390 81828
4th Prize Rs.200/-
0236 1547 3534 3562 4068 4954 4978
6114 8178 9723
5th Prize Rs.100/-
0422 3160 3865 4429 5419 6578 7372
7392 9104 9648
6th Prize Rs.50/-
0028 1436 3176 4806 5911 7207 9115
0141 1443 3232 4837 5976 7220 9121
0191 1471 3370 4890 6086 7230 9204
0228 1510 3383 4905 6204 7322 9478
0246 1536 3487 4916 6218 7531 9487
0354 1663 3508 4929 6227 7595 9582
0375 1953 3551 4977 6327 7604 9766
0548 2051 3603 5054 6348 7683 9784
0636 2210 3851 5139 6466 7750 9874
0711 2494 4139 5205 6527 7976 9957
0743 2547 4144 5252 6650 8346
0883 2705 4176 5374 6867 8533
0890 2712 4354 5553 6918 8578
1083 3026 4677 5559 7077 8898
1343 3166 4729 5878 7127 9016

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 514311
2nd Prize Rs.7000/- 33212
3rd Prize Rs.3500/-
00691 01962 04860 16234 16908
17337 22484 47694 83083 89470
4th Prize Rs.200/-
1464 1621 2120 2339 3399 4590 6630
7200 8447 9198
5th Prize Rs.100/-
0072 0195 1076 3823 4390 6313 6761
6845 7125 9279
6th Prize Rs.50/-
0040 1683 3293 4866 6309 7469 9265
0265 1790 3353 4957 6350 7631 9341
0444 1932 3608 5086 6374 7649 9455
0504 2063 3767 5138 6406 7739 9542
0599 2231 3788 5161 6577 8038 9583
0872 2280 3864 5217 6676 8063 9711
1019 2323 3942 5547 6752 8295 9792
1027 2390 3960 5599 6861 8423 9863
1146 2404 3963 5616 6898 8565 9870
1221 2490 4025 5625 6994 8750 9921
1331 2512 4045 5840 7080 8870
1378 2718 4369 5941 7081 8896
1524 2936 4565 6116 7086 8985
1562 3005 4710 6120 7271 9030
1580 3176 4772 6267 7346 9108

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:07/03/24

SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 315337
2nd Prize Rs.7000/- 48201
3rd Prize Rs.3500/-
15839 26283 37501 48798 59513
61313 72631 83395 94210 94688
4th Prize Rs.200/-
0244 1431 3441 4672 5853 6064 7903
8391 8530 8921
5th Prize Rs.100/-
0196 0274 1565 4375 4417 7677 7681
9733 9897 9931
6th Prize Rs.50/-
0056 1736 2828 4468 6244 7408 8768
0069 1764 3110 4670 6362 7439 8849
0252 1770 3192 4715 6375 7502 9103
0412 1827 3249 4738 6417 7561 9180
0474 1850 3375 4842 6485 7624 9216
0624 1860 3394 4969 6515 7759 9346
0852 1873 3445 5138 6572 7830 9408
1071 1912 3548 5153 6703 7895 9444
1335 2114 3623 5179 6993 7988 9775
1347 2205 3644 5349 6995 8033 9984
1479 2378 4052 5354 7144 8048
1497 2408 4189 5535 7159 8064
1574 2629 4224 5542 7297 8115
1628 2637 4258 5621 7317 8232
1641 2763 4288 6163 7390 8462

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 836733
2nd Prize Rs.7000/- 58229
3rd Prize Rs.3500/-
14388 25712 36405 47207 58408
69607 71291 82510 82941 93215
4th Prize Rs.200/-
1368 2689 2959 3867 5421 5545 6105
6912 8226 9663
5th Prize Rs.100/-
0632 0855 1764 3700 4567 4970 5992
8042 9243 9311
6th Prize Rs.50/-
0049 1879 3074 4112 5491 7246 8633
0157 2157 3147 4220 5620 7315 8634
0290 2238 3164 4278 5710 7456 8642
0336 2282 3202 4333 5878 7464 8936
0404 2326 3211 4362 6094 7643 9057
0535 2545 3388 4453 6139 7647 9355
0765 2636 3411 4507 6290 7672 9387
0825 2637 3428 4597 6423 7708 9485
1005 2665 3625 4602 6636 7754 9600
1011 2681 3723 4885 6663 7773 9919
1310 2700 3763 4914 6827 7964
1330 2759 3873 4949 6958 8020
1371 2761 4023 5075 7085 8232
1494 2872 4028 5279 7108 8330
1707 3009 4080 5437 7230 8519

# కోదండరామ్, అలీఖాన్ నియామక ఉత్తర్వులు రద్దు

>> గవర్నర్ తమిళిసై ఆమోదానికి పంపారు. దాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న తిరస్కరించారు. అనంతరం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగడం, కొత్త ప్రభుత్వం ఏర్పడటం చకచకా జరిగిపోయింది. ఇదిలా ఉండగా, గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్,సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టికల్ 171(5) ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిందని కోర్టుకు తెలిపారు. కేబినెట్ నిర్ణయాన్ని తిరస్కరించే హక్కు గవర్నర్‌కు లేదని పేర్కొన్నారు. గవర్నర్ పరిధి దాటి వ్యవహరించారని,మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ పిటిషన్‌పై హైకోర్టు ఏ విషయం తేల్చే వరకూ గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక ఉండబోదని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. కానీ ఇంతలో రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసి గవర్నర్ వద్దకు పంపింది. రాష్ట్ర మంత్రి మండలి సిఫార్సును అనుసరించి వారి పేర్లను తమిళిసై ఆమోదించారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం కూడా లభించడంతో వారి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో వారు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారానికి కూడా సిద్ధమయ్యారు. అయితే దీన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్,కుర్రా సత్యనారాయణ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై నిర్ణయం వెలువడే వరకు ఈ నియామకాలు ఆపాలని పిటిషన్‌లో వాదించారు. దీనిపై పిటిషనర్లు,రాష్ట్ర ప్రభుత్వం,గవర్నర్ కార్యాలయం తరఫున న్యాయవాదులు సుదీర్ఘ వాదనలు వినిపించారు.వాదనలు విన్న ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను కొట్టివేస్తూ గురువారం తీర్పును వెలువరించింది. ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వం పునఃసమీక్షించుకోవాలని సూచించింది.గవర్నర్ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నేరుగా తిరస్కరించకుండా తిరిగి పంపించాల్సిందని కోర్టు అభిప్రాయపడింది. ఇదిలా ఉండగా, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా తమ నామినేషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పును బిఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్,కుర్రా సత్యనారాయణ స్వాగతించారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని గవర్నర్‌కు దాసోజు శ్రవణ్ విజ్ఞప్తి చేశారు. హైకోర్టు తీర్పుతో పాటు రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఉన్న మా అర్హతలను దృష్టిలో ఉంచుకుని, జులై 2023లో మంత్రి మండలి చేసిన నామినేషన్లను అమలు కోసం మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలని తెలంగాణ గవర్నర్‌ను తాము హృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నామని పేర్కొన్నారు.

# ఒంటిపూట స్కూళ్లు 15 నుంచి

హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులను నిర్వహించాలని పాఠశాల విద్యా శాఖ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను పాఠశాల విద్య కమిషనర్ జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో ఒంటిపూట బడులను ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు కొనసాగించనున్నారు. ఒంటిపూట బడులు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయి. మధ్యాహ్నం 12.30గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించనున్నారు. ఈ నెల 18 నుంచి ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాలు ఉన్న స్కూళ్లలో మధ్యాహ్నం 1 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నుంచి తరగతులను నిర్వహించాలని ఉత్తర్వుల్లో సూచించారు.

## మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్‌కుమార్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి7: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.నవీన్‌కుమార్‌రెడ్డిని ప్రకటించింది. అభ్యర్థిగా నవీన్ కుమార్‌ను పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఖరారుచేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నేతల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకు న్నారు. నవీన్‌కుమార్ స్వస్థల నందిగామ మండలం మామిడిపల్లి. ఆయన ఉమ్మడి పాలమూరు జెడ్పీ వైస్ ఛైర్మన్‌గా పనిచేశారు. స్థానికసంస్థల కోటాలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డి ఐదేళ్ల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర సంస్కృత వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో విద్యార్థులకు పట్టాలను అందజేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. చిత్రంలో కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తదితరులు

# దిగిన 'టానిక్కు' కిక్కు!

>> టానిక్ వైన్స్‌పై జరిపిన దాడుల్లో వెల్లడైంది. దీంతో పాటు గత ఏడేళ్లుగా టానిక్ వైన్స్ షాపు నిర్వాహకులు వందల కోట్ల రూపాయల ట్యాక్స్ ఎగవేతకు పాల్పడినట్లు ఎక్సైజ్ శాఖ గుర్తించింది. టానిక్ గ్రూప్స్‌కు ఏ4 ఎలైట్ కింద లైసెన్స్ జారీ చేయగా, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఎలైట్ అనుమతులు కేవలం టానిక్ బ్రాండ్‌కు మాత్రగే గత ప్రభుత్వంలో అధికారులు కేటాయించారు. ఇది పూర్తిగా ఎక్సైజ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఉందని అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ గోదాముల నుంచి దుకాణాలకు మద్యం నిల్వలు తీసుకెళ్లే వ్యాపారులు ఎంత వ్యాట్ చెల్లించారనే వివరాలను బిల్లులపై రాయాలి. అయితే, అందుకు విరుద్ధంగా వ్యాట్ ప్రస్తావనే లేకుండా మద్యం నిల్వలను ఈ దుకాణాలకు పంపుతున్నప్పటికీ ఏళ్ల తరబడి కార్పొరేషన్ పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జీఎస్టీ కింద మద్యం అమ్మకాలు లేనప్పటికీ టానిక్ వైన్స్ నిర్వాహకులు ప్రజల నుంచి పన్ను ఎందుకు వసూలు చేశారు అనే విషయంపై సైతం ఎక్సైజ్ శాఖ అధికారులు లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు. మరోవైపు,విదేశీ మద్యం విక్రయ అనుమతులు కలిగిన టానిక్ వైన్స్ నుంచి అనుబంధ సంస్థల్లోకి విదేశీ మద్యాన్ని అక్రమంగా తరలించారనే కోణంలో సైతం ఎక్సైజ్ శాఖ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విదేశీ మద్యం అమ్మకాలపై స్పెషల్ ప్రివిలేజ్ ఫీజు చెల్లించాల్సి ఉండగా టానిక్ వైన్స్ యాజమాన్యం ఆ నిబంధనను కూడా తుంగలో తొక్కినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, టానిక్ వైన్స్‌లో తక్కువ ధర కలిగిన మద్యం విక్రయిస్తున్నారా అనే అంశాన్నీ పరిశీలించి ఆ విధంగా విక్రయాలు కొనసాగిస్తున్న కొన్ని మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అంతేకాకుండా హైదరాబాద్ శివార్లలోని బోడుప్పల్‌లో కాస్మోపాలిటన్ లిక్కర్ షాప్ పేరుతో లైసెన్స్ పొంది క్యూ పేరుతో నిర్వహిస్తూ ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. గత మూడు రోజులుగా టానిక్ వైన్స్‌పై నిర్వహించిన తనిఖీలలో యాజమాన్యం అన్ని నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయాలు జరిపినట్లు వెల్లడి కావడంతో టానిక్ వైన్స్ షాపు నిర్వాహకులకు ఎక్సైజ్ శాఖ నోటీసులు జారీ చేసింది. అర్ధరాత్రి 2 గంటల వరకు మద్యం అమ్మకాలు జరుపుకునేందుకు గత ప్రభుత్వం ఇచ్చిన స్పెషల్ జీవోను రద్దు చేస్తూ రాష్ట్రంలోని మిగతా అన్ని వైన్స్ షాపుల మాదిరిగానే టానిక్ లిక్కర్ షాపులన్నీ రాత్రి 11 గంటలకు మూసివేయాల్సిందేనని ఎక్సైజ్ శాఖ జారీ చేసిన నోటీసులలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన టానిక్ లిక్కర్ కేసుకు సంబంధించి తెలంగాణ వైన్ డీలర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ వెంకటేశ్వరరావు గురువారం సంచలన విషయాలను బయటపెట్టారు. 2016లో టానిక్ సంస్థ కోసం ఒక చీకటి జీవో తీసుకొచ్చారనీ, వైన్ డీలర్స్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే పైలెట్ ప్రాజెక్టు కింద టానిక్ సంస్థకు అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ వైన్స్ షాపుకూ లేని విధంగా కేవలం ఒక్క టానిక్ సంస్థకు మాత్రమే 13.6 శాతం టాక్స్ కట్టకుండా వెసులుబాటు కల్పించారనీ, అప్పటి ఎక్సైజ్ కమిషనర్ చంద్రవదన్, ప్రిన్సిపల్ సెక్రటరీ సోమేశ్ కుమార్ కలిసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. స్పెషల్ జీవోపై తాము తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేయగానే, రాత్రికి రాత్రి రూల్స్ మార్చి లైసెన్స్‌లు మంజూరు చేశారని తెలిపారు. అంతేకాకుండా తమపై కేసులు పెట్టడమే కాకుండా తమ వైన్స్ షాపులను అక్రమంగా మూసి వేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో టానిక్ సంస్థ లబ్ది పొందేలా 5 సంవత్సరాల పాటు టాక్స్ ఫ్రీతో పాటు మరో 18 డిపోల నుంచి వైన్‌ను దిగుమతి చేసుకునే సౌకర్యం కల్పించారని వెల్లడించారు. మిగిలిన వారికి మాత్రం కేవలం తమకు కేటాయించిన డిపోలలో మాత్రమే దిగుమతి చేసుకునేలా ఆదేశాలిచ్చారనీ, దీని ద్వారా ప్రభుత్వానికి కోట్ల రూపాయలలో నష్టం వాటిల్లిందని వివరించారు. మిగిలిన షాపులతో పోలిస్తే టానిక్ షాపులకు రెండు గంటలు అదనంగా అమ్మకాలు చేసుకునేలా వెసులుబాటు కల్పించారన్నారు. టానిక్ వైన్స్ యాజమాన్యానికి గత ప్రభుత్వం ఎందుకు లబ్ది చేకూర్చింది ? అందుకు సహకరించిన పెద్దలు ఎవరు ? ఎక్సైజ్ శాఖ అన్ని నిబంధనలకు గాలికి వదిలి కేవలం ఒక్క టానిక్ వైన్స్‌కు మాత్రమే స్పెషల్ జీవో మంజూరు చేయడానికి కారణం ఎవరు అనే అంశాలపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## వారం - వర్జ్యం

తేది: 08-03-2024,శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
త్రయోదశి ఉ 9:58 , శ్రవణ ఉ 10:40
వ,మ 02:12 -03:37,
దు:ఉ 08:53 - 09:41,2) మ 12:51-1:39
శుభసమయం ఉ.6:30-7:15,
రాహుకాలం - ఉ. 10:30-12:00 వరకు

## వార్తాఫలం

**మేషం**:సంఘంలో గౌరవం లభిస్తుంది.ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృషభ**:పాతమిత్రులు నుంచి కీలక సమాచారం అందుతుంది. ప్రయాణాలలో అసౌకర్యంకలుగును.

**మిథునం**:మానసిక ప్రశాంత దూరం అవుతుంది.ఆలోచనలు వేధిస్తాయి. ప్రేమ వివాహాలు కుదురుతాయి.

**కర్కాటకం**: పనుల్లో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు. శిరో వేదన కలుగును.

**సింహం**: ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.ఆరోగ్య సమస్యలు ఎదురు అవుతాయి.జాగ్రత్త.

**కన్య**: సోదరుల నుంచి ధనలాభం పొందుతారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల** : దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుతుంది. ఇంటాబయటా చికాకులు.

**వృశ్చికం**:బాధ్యతలు ఉక్కిరి బిక్కిరి చేసిన సమర్ధవంతంగా నిర్వహిస్తారు. వస్తువు కొనుగోలు.

**ధనుస్సు**: జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.ధనలాభం కలుగున.

**మకరం** :ఇంటాబయటా చికాకులు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక సహాయం లభిస్తుంది.

**కుంభం**:వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**మీనం** :విలువైన వస్తువులు, వస్త్రాలు ఆభరణాలు కొనుగోలు చేస్తారు. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సఖ్యతతోనే సాధిస్తాం

>> మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎలివేటెడ్ కారిడార్ ఉత్తర తెలంగాణాకు మణిహారం వంటిదని పేర్కొన్నారు. నగరం నుంచి జిల్లాకు ట్రాఫిక్ లేని రవాణాకు అవకాశం కలుగుతుందన్నారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట్ ఓఆర్ఆర్ వరకు వాహన రాకపోకలకు ఎటువంటి అంతరాయం ఉండదన్నారు. మెదక్, కరీంనగర్, అదిలాబాద్, మంచిర్యాల వరకు కారిడార్ ద్వారా లబ్ది చేకూరుతుందని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంతో మొండి వైఖరి ప్రదర్శించడం భూములు బదలాయింపులులో ఆలసత్వం కారణంగా కారిడార్ పనులు పురిటిలోనే ఉండి పోయాయన్నారు. ఎంపీగా అనేక పర్యాయాలు కేంద్ర పెద్దలుతో కారిడార్ విషయంలో సంప్రదింపులు జరిపానని తెలిపారు. సీఎంగా బాధ్యతలు తీసుకున్న తరువాత ప్రధాని, రక్షణశాఖ మంత్రి, ఆర్థిక మంత్రిలో సంప్రదింపులు జరిపి కారిడార్ నిర్మాణానికి అనుమతులు పొందామని ఇది మూడు నెలులోనే సాధ్యమైందని తెలిపారు. నేవీ శాఖకు వికారాబాద్ పూడూర్‌లో 2,900 ఎకరాలు, చంద్రాయణగుట్ట రక్షణశాఖ ఆధీనంలోని భూములు లీజు రెన్యువల్ చేయడం ద్వారా ఢిల్లీ స్థాయిలో రక్షణ భూములు బదలాయింపులు వ్యవహారం సాఫీగా సాగిందని చెప్పారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలు ఇచ్చాయని తెలిపారు. రాష్ట్రాలు అభివృద్ధిలో కేంద్రం పాత్ర కీలకమనే విషయాన్ని మరువరాదన్నారు. ఇటీవల ప్రధాని రాష్ట్ర పర్యటనలో తమ్మ డిహట్టి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులు కోసం సహకరించాలని కోరారని పేర్కొన్నారు. నగరంలో 75 కిలోమీటర్లు మేర మెట్రోలైను పొడిగింపు, మూసీ రివర్ ఫ్రంట్‌లకు నిధులు కేటాయించమని ప్రధానిని కోరగా సానుకూలంగా స్పందించారని సీఎం తెలిపారు. నిరీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ప్రధాని, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంప్రదింపులు కారణంగా సానుకలూల వాతావరణం వచ్చిందన్నారు. హైదరాబాద్ నగరం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రం వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అన్న తండ్రిని ఆదర్శంగా తీసుకుని మూసీ రివర్ ఫ్రంట్ నిర్మాణం నిధులు కోసం కేంద్రంతో పోరాటం చేయడానికి మాజీ మంత్రి కేటిఆర్ నిధులు రావుడో కెటిఆర్ సచ్చుడో అనే నినాదంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు రక్షణ ఇస్తారని సీఎం ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ కంబంపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారుడు వేణు గోపాల్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, వేం నరేందర్ రెడ్డి జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండి విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యపై పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి

## జగ్జీవన్‌రామ్ రాజకీయాల్లో ఉన్నంత కాలం కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తి రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బంజారాహిల్స్‌లో నిర్మించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఎన్నో సంస్కరణలకు కృషి చేశారన్నారు. జగ్జీవన్ రామ్ రాజకీయాల్లో ఉన్నంత కాలం ఆయన గాంధీ కుటుంబంతో,కాంగ్రెస్ పార్టీతో కొనసాగారని అన్నారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, గిరిజనులు, బీసీ మైనారిటీలందరికీ ఒకేచోట ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా అధికారులను ఆదేశించామన్నారు. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ లకు విడివిడిగా ఉండేవని పేర్కొన్నారు. దళితులు,గిరిజనులు,ప్రతీ నియోజకవర్గంలో ఒకే క్యాంపస్‌లో గురుకులాలన్నీ ఉండేలా ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలు చెరిపేయాలనుకుంటున్నామని తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో శంకుస్థాపన చేస్తామన్నారు. అంతేకాకుండా 'చదువు మీద పెట్టేది ఖర్చు కాదు... పెట్టుబడి అని అన్నారు. చదువుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అంటూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్,ఆకునూరి మురళి లాంటి వారికి చదువుతోనే గుర్తింపు, గౌరవం వచ్చాయన్నారు. లోక్‌సభ స్పీకర్‌గా తెలంగాణ బిల్లుకు ఆమోదించింది జగ్జీవన్‌రామ్ కూతరు మీరాకుమారి అని,తెలగాణ రాష్ట్రమంతా మీరాకుమారిని ఎప్పుడూ గుర్తు చేసుకుంటుందని అన్నారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఒకసారి దొరల చేతిలో ఉంటే... ఒకసారి దళితుల చేతుల్లో ఉంటుందని అన్నారు. దొరలకు ఇష్టం ఉన్నా లేకున్నా ఇవాళ అసెంబ్లీ స్పీకర్ స్థానంలో ఉన్న గడ్డం ప్రసాద్‌ను అధ్యక్షా అని పిలవాల్సిందేనని అన్నారు. కొందరు కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారని, అసలు ఆ ప్రశ్నించే హక్కును,అధికారాన్ని కల్పించింది కాంగ్రెస్ పార్టీనేనని రేవంత్ అన్నారు. చదువును ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని, చదువే లక్ష్యంగా పెట్టుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.

## జైలు నుంచి విడుదలైన ప్రొఫెసర్ సాయిబాబా



**ముంబై, మార్చి 7:** మావోయిస్టులతో సంబంధమున్న కేసులో నిర్దోషిగా తేలిన ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా గురువారం నాగ్‌పూర్ జైలు నుంచి విడుదలయ్యారు. బాంబే హైకోర్టు తీర్పు ఇచ్చిన రెండు రోజుల అనంతరం విడుదలైన ఆయన ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుస్తోంది. బయటకు వచ్చిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'నా ఆరోగ్యం ఎంతో క్షీణించింది. ప్రస్తుతం మీతో మాట్లాడలేను. నాకు చికిత్స అవసరం. ఆరోగ్యం కుదుటపడిన అనంతరం మీతో మాట్లాడతా' అని సాయిబాబా సమాధానం ఇచ్చారు. తన రాక కోసం ఎదురుచూస్తున్న కుటుంబసభ్యులను ఆయన కలుసుకున్నారు. మావోయిస్టులతో సంబంధాలు కొనసాగిస్తూ, దేశంపై యుద్ధం చేస్తున్నారని సాయిబాబాతో సహా మరో ఐదుగురిని మహారాష్ట్ర పోలీసులు 2014లో అరెస్టు చేసిన విషయం విదితమే. తర్వాత ఈ కేసు విచారణకు జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ చేపట్టింది. 2017లో గడ్చిరోలి సెషన్స్ కోర్టు నిందితులందరికీ జీవితఖైదు విదించింది. అంగవైకల్యంతో వీల్‌ఛైర్‌కు పరిమితమైన ఆయన అప్పటి నుంచి నాగ్‌పూర్ జైల్లోనే శిక్ష అనుభవించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసుపై బాంబే హైకోర్టు విచారణ చేపట్టింది. అనంతరం నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ మార్చి 5న తీర్పు వెలువరించింది.

## వర్ధమాన్ కోఆపరేటివ్ బ్యాంకుకు పటిష్టమైన సైబర్ సెక్యూరిటీ: ఛైర్మన్ రితీష్ కుమార్ డాగే

**హైదరాబాద్, మార్చి 7,ప్రభాతవార్త:** వర్ధమాన్ మహిళా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పటిష్టమైన సైబర్ సెక్యూరిటితో వినియోగదారుల పొదుపుకు భద్రత కల్పిస్తున్నదని బ్యాంక్ ఛైర్మన్ రితీష్ కుమార్ డాగే అన్నారు. గురువారం వర్ధమాన్ మహిళా కోఆరేటివ్ అర్బన్‌బ్యాంక్ 56వ సర్వసభ్య సమావేశం రాంకోటిలోని కచ్చిభవన్‌లో జరిగింది. బ్యాంకు సిఇవో ఎడిఎన్‌వి ప్రసాద్ సభ్యులకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఛైర్మన్ రితేష్ మాట్లాడుతూ 2022-23 బ్యాంకు ఆర్థికలావాదేవిల ఆడిట్ ప్రకారం వర్ధమాన్ బ్యాంక్ ఫైనాన్సియల్‌గా చాలా బలంగాను.నిర్వహణ పరంగా పటిష్టంగా ఉందని ఆయన తెలిపారు. బ్యాంకు పాత హార్డ్‌వేర్ అన్నింటిని మార్పు చేయలని నిర్ణయించామని తెలిపారు. సెబర్ సెక్యూరిటీ ఆడిట్ కూడా బ్యాంకు నిర్వహణ తీరును ప్రశంసించిందని ఆయన తెలిపారు. తోతుకుంట బ్రాంచిని మార్పు చేయాలని మహావీర్ హస్పిటల్ కౌంటర్‌ను పూర్తిస్థాయిలో బ్రాంచిగా మార్పుచేస్తామని తెలిపారు.కొత్తగా రెండు బ్రాంచిలను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైస్‌ఛైర్మన్ నిర్మలాదాగే మాట్లాడుతూ నగదు నిష్పత్తి, నిర్వహణమూలధన నిష్పత్తి లాభనిష్పత్తి అన్ని కూడా సంతృప్తికరంగా ఉన్నాయని 2023 డిసెంబర్ 31నాటి ఆర్థికనివేదిక బ్యాంకు ఆరోగ్యకమైన ఆర్థిక విధానంను వెల్లడిస్తున్నదని ఆమె తెలిపారు. డైరెక్టర్ శాంతిలాల్‌డాడే జాతీయ అర్బన్ బ్యాంకుకోఆపరేటివ్‌ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మార్చి 2న అర్బన్ బ్యాంకుల విస్తరణకు నవీకరణకు తీసుకొన్న చర్యలు మన బ్యాంకు భవిష్యత్‌కు లాభదాయంకంగా ఉంటుందని తెలిపారు.పురుషుల మహిళలు 25:75శాతం వాటా దరఖాస్తులు సమ్మతికి తీర్మాణం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు,.ఈ సమావేశంలో తుశార్‌సావాల, మహేందర్‌కుమార్ జైన్ గోలేచా డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.





## చరిత్రలో తొలిసారి

## 298.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** విద్యుత్ సరఫరాలో తెలంగాణ డిస్కంలు కొత్త రికార్డు సృష్టించాయి. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలో తొలిసారి రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం జరిగింది. ఈ నెల 6వ తేదీన తెలంగాణ వ్యాప్తంగా 298.19 మిలియన్ యూనిట్ల మేర తెలంగాణ డిస్కంలు విద్యుత్ సరఫరా చేశాయి. దీంతో అత్యధికంగా విద్యుత్ వినియోగంలో తొలిసారి తెలంగాణ రికార్డు సృష్టించింది.
ఇప్పటి వరకూ అత్యధిక విద్యుత్ వినియోగాన్ని పరిశీలిస్తే గత ఏడాది మార్చి 14వ తేదీన 297.89 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్ సరఫరా చేసి చరిత్ర కెక్కింది. బుధవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వినియోగదారులకు 298.19 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి కొత్త ప్రభుత్వం రికార్డులను అధిగమించింది.
ఫిబ్రవరి,మార్చి నెలల్లో అత్యధిక డిమాండ్ ఉన్నప్పటికీ విద్యుత్ సంస్థలు దానికి తగిన విధంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశాయి.

## మరో ప్రాణికి జన్మనిచ్చే స్త్రీ దేవుడి ప్రతిరూపం

### దురలవాట్లకు దూరంగా పిల్లల్ని పెంచే బాధ్యత తల్లులదే

### మహిళా దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ





**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** మరో ప్రాణికి జన్మనివ్వడం ద్వారా సృష్టించే శక్తిని కలిగి ఉన్న ప్రతీ స్త్రీ దేవుడి ప్రతిరూపమని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ సచివాలయం వుమెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం నిర్వహించిన వేడుకల్లో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ, మహిళ లేనిదే సృష్టి లేదు, కూతురుగా, తల్లిగా, చెల్లిగా, భార్యగా ఈ సమాజాన్ని మంచి మార్గంలో నడిపించే శక్తి మహిళలకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. ఆత్మీయానురాగాలతో మెలిగినప్పుడే మన పిల్లలు మనల్ని ప్రేమిస్తారనీ, వారిలో కాన్ఫిడెన్స్ లెవల్స్ పెంచితే జీవితంలో ఎలాంటి కష్టాన్నైనా ఎదుర్కొని గొప్పగా ఎదుగుతారనీ దురలవాట్లకు దూరంగా పిల్లల్ని పెంచాల్సిన బాధ్యత కుటుంబానిదేనని స్పష్టం చేశారు.
ప్రకృతికి మహిళ వరం వంటిదనీ, అందుకే మహిళను భూదేవితో పోలుస్తారని పేర్కొన్నారు. ఈ సమాజంలో మహిళలకు సరైన గౌరవం, గుర్తింపు లభించి ఉంటే ప్రపంచ గమనం మరోలా ఉండేదనీ, శతాబ్దాలుగా అవమానాలు, తిరస్కరణలు, అణచివేతకు గురైనప్పటికీ మహిళలు అన్ని రంగాల్లో ఉనికిని చాటుకుంటూ స్వయం సాధికారతను సాధిస్తున్న తీరు మహిళా శక్తిని చాటుతున్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి హోదాలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పేర్కొన్నారు.

## ఎస్ఎస్‌సి పరీక్షలకు 2,676 కేంద్రాలు ఏర్పాటు

### 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు

### 5,08,385 మంది హాజరు

### వెబ్‌సైట్‌లో విద్యార్థులకు అందుబాటులో హాల్‌టిక్కెట్లు

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 18 నుంచి 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 2 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 2676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఏ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు 5,08,385 మంది ఫీజు చెల్లించినట్టు తెలిపారు. వారిలో 2,57,952 మంది బాలురు ఉండగా.. 2,50,433 మంది బాలికలు ఉన్నారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్ కంపోజిట్ కోర్సు పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు నిర్వహించనున్నారు. అలాగే సైన్స్ పరీక్షను రెండు రోజులపాటు నిర్వహిస్తారు. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు ఫిజికల్‌సైన్స్ పరీక్షను ఒక రోజు.. మరో రోజు బయలాజికల్ సైన్స్ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇప్పటికే విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లను అధికారిక వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. విద్యార్థులకి సంబంధించిన మీడియం, సబ్జెక్టు కోడ్స్‌లో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. పరీక్షలను పర్యవేక్షించడానికి పాఠశాల విద్య కమిషనరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించి 040-23230942 ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండర్ ప్రకటన
నిట్ నం. 88/2023-24/ABD/DB/NIT/1199 తేది: 07.03.2024 కొరకు TSLA అసెంబ్లీ సెక్రటేరియట్ క్రింద మంజూరైన TSLA P/o లోని అనుబంధ అసెంబ్లీ బిల్డింగ్‌లో 1 & 2 మంత్రుల యొక్క గదులలో (6) పనుల కొరకు అర్హులైన నమోదిత కాంట్రాక్టరుల నుండి ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. మరియు ఇఫ్తార్, బాబు జగజీవన్‌రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి, శ్రీరామనవమి, మరియు హనుమాన్ జయంతి సందర్భంలో ECV రూ.46,91,897/- ధరతో బ్యారికేడింగ్, పైప్ పెండాల్ మరియు ఇతర భద్రతా ఏర్పాటు పనులు. ఇతర వివరాలు http://tender.telangana.gov.in పై 07.03.2024 మ.2.30గం. నుండి అందుబాటులో ఉంటాయి.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) అసెంబ్లీ బిల్డింగ్ డివిజన్, హైదరాబాద్.
DIPR.No.2950-DP/CL/Advt/1/2023-24 తేది: 07.03.2024

తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్యం మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం
నిట్‌లు/SE (PH)/DB/DPRs/ట్రీటెడ్ వాటర్/2023-24/రీకాల్ తేది: 07.03.2024
1 నం. పని : SE (PH) వడమర సర్కిల్ క్రింద ULB లలో ఎంపికైన ULB లు/గుర్తింపబడిన DMA లకు 24x7 నీటి సరఫరా అమలు కొరకు ప్రతిపాదన యొక్క తయారీ (నీటి సరఫరా/భూగర్భ మురికి కాలువ/వరద నీటి కాలువలు) సంపూర్తి సాధించే ప్రతిపాదన(లు), నీటి నిర్వహణ ప్రణాళిక, శుద్ధి చేయబడిన వ్యర్థనీటి పునర్వినియోగం యొక్క సమగ్రత మదింపు, నాన్ రెవిన్యూ నీటి తగ్గింపు కొరకు DPRలు/నవీకరణకు (అందుబాటులో వున్న DPRల కొరకు) కన్సల్టెన్సీ సర్వీస్ నిమిత్తం EOI కోరబడుతోంది. EOI దాఖలు ముగింపు తేది: 18.03.2024 సా.4.30గం. RFP యొక్క వివరాలకు, https://tender.telangana.gov.in దర్శించండి. సంప్రదించండి: 9154299724.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్ (PH) వెస్ట్ సర్కిల్, హైదరాబాద్.
DIPR.No.2932-DP/CL/Advt/1/2023-24 తేది: 07.03.2024

తెలంగాణ ప్రభుత్వం
పోలీస్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 06.03.2024
1. తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TSCSB) హైదరాబాద్ కొరకు చైన్ ఎనాలసిస్ రియాక్టర్ (క్రిప్టోకరన్సీ ఫోరెన్సిక్స్ మరియు ఇన్వెస్టిగేషన్ టూల్) యొక్క సరఫరాకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. 2) బిడ్డర్లు టెండర్ షెడ్యూల్స్‌ను ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://tender.telangana.gov.in నుండి 08.03.2024 ఉ.11.00గం. ఆపై డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 11.03.2024న లేదా ముందు ఉ.11.00గం. వరకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా http://tender/telanagana.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. డైరెక్టర్ తరపున, తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్.
DIPR.No.2937-DP/CL/Advt/1/2023-24 తేది: 07.03.2024

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు

## కీసరగుట్ట ఆలయానికి పెద్దఎత్తున భక్తులు



కీసరగుట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు అభిషేక్ ఆగస్త్య,విజయేందర్‌రెడ్డి, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 7, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పండుగ సందర్భంగ ప్రతి ఏటా జరుగుతున్న కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. తెలంగాణలోనే శైవ క్షేత్రాల్లో కీసరగుట్టకు ప్రత్యేకత ఉంది.
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 6నుంచి 11వ తేదీ వరకు కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. 8న (శుక్రవారం) మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని భారీ సంఖ్యలో లక్షలాదిగ భక్తజనం కీసరగుట్టకు రానుండటంతో సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు సిద్ధం చేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పర్యవేక్షణలో జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ ఆగస్త్య, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరగటానికి కృషి చేస్తున్నారు. కీసరగుట్ట ఆలయ చైర్మన్ నాగలింగశర్మ, పాలకవర్గం (ట్రస్ట్) వారు, ఆలయ ఇఓ నరేందర్, పలువురు జిల్లా, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, దేవాదాయ,ధర్మాదాయ శాఖ సంబంధిత అధికారులు, సిబ్బంది భక్తుల రాక కోసం ఏర్పాట్లు చేశారు. కీసరగుట్ట జాతరకు భక్తులు భారీ సంఖ్యలో విచ్చేయనున్నందున వివిధశాఖల అధికారులు విధి నిర్వాహణలో ఉంటూ ఏర్పాట్లలో ఉన్నారు. భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు ఐదు వరుసలలో క్యూలైన్లను ఏర్పాటు చేశారు.
80వేల లడ్డూ ప్రసాదంలను సిద్ధం చేశారు. జిల్లాలోని 1700మంది గ్రామపంచాయతీలు, మున్సిపాల్టీల నుంచి సిబ్బందిని జాతర పారిశుద్యం విధుల కోసం నియమించటంతో విధుల్లో ఉంటున్నారు.
రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో 1800మంది పోలీసులను జాతర విధి నిర్వాహణలో ఉంటున్నారు. జాతర కోసం శాంతిభద్రతల కోసం 56సిసి కెమెరాలతో పాటు మరో వంద వరకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నారు. ఆర్అండ్‌బి వారి ఆధ్వర్యంలో 14ప్రాంతాల్లో పార్కింగ్‌కు ఏర్పాట్లు చేశారు. కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగ ప్రారంభమయ్యాయి. మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి,ఆలయ పాలకవర్గం, పలువురు అధికార పార్టీ, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకుని పూజలు చేయటం జరిగింది.

## నెలకు రూ.2.5 కోట్లు ఇస్తేనే బిడ్డను కంటా!

### సౌదీ భర్తకు భార్య వింత షరతులు

**దుబాయి, మార్చి 7:** దుబాయిలో ఉండే ఒక మిలియనీర్‌భార్య సౌదీ బిడ్డను కనేందుకు వింత షరతులు విధించింది. తనకు నెలకు



2.5 కోట్లరూపాయలు ఇస్తేనే తనభర్తతో బిడ్డను కంటానని ఆమెప్రకటించారు. ఉచితంగా తాను పురిటినొప్పులు భరించాలని కోరుకోవడంలేదని నిర్మొహమాటంగా చెప్పింది. తాను గర్భం దాల్చకముందే తనకు తన భర్తకు దీనికి సంబంధించిన ఒప్పందం కుదిరిందని ఆమె చెప్పింది. డెలివరీ తర్వాత పుట్టిన బిడ్డను చూసేందుకు కనీసం వెయ్యినుంచి రెండువేలమంది సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున తనకు ప్రత్యేక విఐపి గదిని కూడా ఏర్పాటుచేయాలని సౌదీ మహిళ తన భర్తను కోరారు. పుట్టిన బిడ్డ అవసరాలకోసం నెలకు అదనంగా మరో 2.50 కోట్లు ఇవ్వాలనికోరింది. ఒకవేళ ఇద్దరు పిల్లలకు జన్మనివ్వాలంటే ఈ ధర రెట్టింపు అవుతుందని ఆమె తనభర్తకు షరతులు పెట్టింది. ఇంట్లో పనివాళ్ల సంఖ్యను రెట్టింపుచేయాలని, ప్రత్యేకంగా నైట్ నర్స్‌ను నియమించాలని వివరించింది. బిడ్డకారణంగా రాత్రివేళల్లోతనకు నిద్రభంగం కలగకుండా ఆ నర్సు పనిచేస్తుందని తెలిపింది. పైగా భర్త సంపాదనను ఖర్చు చేయడ మంటేనే తనకు ఇష్టమని చెప్పింది.

## గచ్చిబౌలి సర్వే నెంబరు 25లోని 400ఎకరాలు ప్రభుత్వానికే

### తీర్పు వెల్లడించిన హైకోర్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 7, ప్రభాతవార్త:** అత్యంత ఖరీదైన గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానికే చెందుతుందని గురువారం రాష్ట్ర హైకోర్టు తీర్పునిచ్చింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఆనుకొని ఉన్న ఈ భూమిని హైకోర్టు ప్రభుత్వానికి చెందుతుందని తీర్పు వెల్లడించడంతో రాష్ట్ర ప్రభుత్వ ల్యాండ్ బ్యాంకుకు విలువైన ప్రభుత్వ భూమి చేరింది. గత 18 సంవత్సరాలుగా కోర్టులో వివాదస్పదంగా ఉన్న ఈ భూమిపై తుది తీర్పు రావడంతో రెవెన్యూ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని కంచ గచ్చిబౌలి సర్వే నెంబరు 25లో ఉన్న 400ఎకరాల ప్రభుత్వ భూమిని 2006లో నాటి ప్రభుత్వం ఐఎంజి అకాడమిక్స్, భారత ప్రైవేట్ లిమిటెడ్‌లకు కేటాయించింది. అదే సంవత్సరం ఈ కేటాయింపులను నాటి రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో ఐఎంజీ అకాడమిక్స్, భారత ప్రైవేట్ లిమిటెడ్‌లు కోర్టుకు వెళ్లి పిటీషన్(24781/2006) ఫైల్ చేయడంతో సదరు భూమి వివాదస్పదంగా మారింది. ఈ వివాదంపై 2006 నవంబరు 29న నాటి ఉమ్మడి రాష్ట్రంలోని హైకోర్టు స్టేటస్ కో ఇవ్వడంతో పాటు తుది తీర్పు వెలువడే వరకు సదరు భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి ఈ వివాదంపై హైకోర్టులో కేసు నడుస్తుండగా, గచ్చిబౌలి స్టేడియంకు ఆనుకొని, గతంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఈ 400 ఎకరాల భూమి ఖాళీగా ఉంది. తాజాగా రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈ వివాదానికి ముగింపు పలికారు. గత 16 సంవత్సరాలుగా వివాదస్పదంగా మారిన కంచె గచ్చిబౌలిలోని సర్వే నెంబరు 25లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమి ప్రభుత్వానికే చెందుతుందని గురువారం తుది తీర్పు వచ్చింది. దీంతో పాటు సరూర్ నగర్ మండలం మామిడిపల్లి గ్రామ సర్వే నెంబరు 99/1లో ఇవే స ంస్థలకు కేటాయించిన 450 ఎకరాల భూములు సైతం ప్రభుత్వానికే చెందుతాయని తుది తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పుపై రెవెన్యూ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్‌సహా..

# 10 వ్యవసాయ కార్పొరేషన్లపై విచారణ

### విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌పై చర్యలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పలు వ్యవసాయ, దాని అనుబంధ కార్పొరేషన్లు ప్రైవేటు సంస్థలకు లబ్ది చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నాయని ప్రభుత్వం గుర్తించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టిఎస్‌కాబ్)తో సహా 10 కార్పొరేషన్లపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. వీటిపై 10 రోజుల్లో లోగా నివేదిక సమర్పించాలన్నారు. ఈ మేరకు గురువారం వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్, సహకార కార్పొరేషన్లపై జరిగిన సమీక్షలో మాట్లాడుతూ కొన్ని కార్పొరేషన్ల పనితీరు సక్రమంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గత పదేళ్లలో వివిధ కార్పొరేషన్ల పనితీరు, తీసుకున్న నిర్ణయాలు, ఫలితంగా సంస్థలకు కలిగిన ప్రయోజనాలు, నష్టాలు, వాటికి బాధ్యులు తదితర వాటిపై దృష్టిసారించినట్లు తెలిపారు. ఇవన్నీ రైతులకు మేలు చేకూర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను ప్రతిపాదించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు బంధు సమితి, విత్తన, సేంద్రీయ ధృవీకరణ అథారిటీ, ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఆగ్రోస్), వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాద్ అగ్రికల్చర్ కోపరేటివ్ అసోసియేషన్లపై విచారణకు వ్యవసాయ శాఖ డైరక్టరును విచారణ అధికారిగా నియమించడం జరిగిందన్నారు.
అలాగే రాష్ట్ర కోపరేషరేషన్ అండ్ మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్), రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, కోపరేటివ్ రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్, రాష్ట్ర కోపరేషన్ యూనియన్, కోపరేటివ్ హౌసింగ్ ఫెడరేషన్‌పై విచారణకు సహకార శాఖ డైరక్టర్‌ను విచారణ అధికారిగాను, రాష్ట్ర హార్టీకల్చర్ డెవలప్‌మ్మెంట్ కార్పొరేషన్‌కు హార్టీకల్చర్ డైరక్టర్‌ను విచారణాధికారి నియమించినట్లు తెలియచేవారు. అలాగే రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్‌పై విచారణను వ్యవసాయ శాఖ కార్యదర్శి స్వయంగా విచారణ చేస్తారని తెలిపారు. ఇక కాగా తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండి కే కేశవులు మీద వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వాటిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా ఎండిని బాధ్యతలను తప్పించినట్లు మంత్రి పేర్కొన్నారు.

పాండిచ్చేరి యూనివర్సిటీ
(కేంద్రీయ విశ్వవిద్యాలయం - NAAC చే "A" గ్రేడ్ గుర్తింపుతో)
డైరెక్టరేట్ ఆఫ్ డిస్టన్స్ ఎడ్యుకేషన్
(AICTE & DEB, UGC చే ఆమోదింపబడిన ప్రోగామ్‌లు)
R.V. నగర్, కాలాపేట్, పుదుచెర్రీ - 605014
DDE ప్రవేశాలు - 2024 (కేలండర్ సంవత్సరం)
UG ప్రోగ్రామ్‌లు: BCom, BBA, BA (హిస్టరీ), BA (ఇంగ్లీష్), BA (ఎకనామిక్స్), BA (సోషియాలజీ), BA (పొలిటికల్ సైన్స్), BA (జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్) — వార్షిక ఫీజు రూ.4,975/-*
MBA ప్రోగ్రామ్‌లు: MBA (ఫైనాన్స్), MBA (జనరల్), MBA (టూరిజం), MBA (మార్కెటింగ్), MBA (ఇంటర్నేషనల్ బిజినెస్), MBA (హ్యూమన్ రిసోర్స్ మేనేజిమెంట్), MBA (ఆపరేషన్స్ & సప్లై చైన్ మేనేజిమెంట్) — 1వ సెమిస్టర్ ఫీజు రూ.17,500/-*; MBA (హాస్పిటల్ మేనేజిమెంట్) — 1వ సెమిస్టర్ ఫీజు రూ. 26,750/-*
PG ప్రోగ్రామ్‌లు: MA ఇంగ్లీష్, MA సోషియాలజీ, MA హిందీ, MCom (ఫైనాన్స్) — వార్షిక ఫీజు రూ.7,425/-*
ప్రోగ్రామ్‌లు AICTE & DEB-UGC చే ఆమోదింపబడినవి
ప్రవేశాలు "ఫస్ట్‌కమ్, ఫస్ట్ సెర్వ్డు" బేసిస్‌పై ఇవ్వబడును
మరిన్ని వివరాలకు అప్లికేషన్ ఫీజుతో సహా వెబ్‌సైట్‌ను చూడండి
ఫీజు రాయితీలు :
→ దివ్యాంగ వ్యక్తులకు 100% ట్యూషన్ ఫీజు కన్సెషన్
→ 50% ట్యూషన్ ఫీజు కన్సెషన్ వీరికి :
• భారతీయ సేనా దళం మరియు పారామిలటరీ ఫోర్సెస్‌లో సేవలందించే రక్షణ శాఖా సిబ్బందికి
• ఖైదీలు • త్యజించబడిన మహిళలు • వితంతువులు • నపుంసకులు
• పాండిచ్చేరి యూనివర్సిటీ యొక్క ఉపాధ్యాయేతర ఉద్యోగులు మరియు వారి బిడ్డలు (గ్రూప్ B, C & D మాత్రమే)
ఉపకార వేతనం
→ DDE ప్రోగ్రాంలలో ప్రవేశం పొందిన SC/ST విద్యార్థులు వారి సంబంధిత రాష్ట్ర/UT ప్రభుత్వాల నుండి వివిధ ఉపకార వేతనాలు పొందవచ్చును.
డిస్టన్స్ నమూనా క్రింద ప్రత్యేక ముఖ్యాంశాలు
• ఒక కేంద్రీయ యూనివర్సిటీ నుండి డిగ్రీ
• క్వాలిటీ ప్రింటెడ్ కోర్స్ మెటీరియల్స్
• అతి తక్కువ సౌలభ్యంతో ట్యూషన్ ఫీజు
• విశిష్టమైన సాంకేతికపరమైన ప్లాట్ ఫాం/పరికరాలు
• ఎంపికైన కేంద్రాలలో PCP తరగతులు
ప్రవేశాలు ప్రారంభం
ఆన్‌లైన్ దరఖాస్తు
చివరి తేది : 31.03.2024
తదుపరి వివరాల కొరకు
వెబ్ సైట్ : https://dde.pondiuni.edu.in
ఇ మెయిల్ : ddehelpdesk@pondiuni.ac.in
ఫోన్ : 0413-2654439/441
డైరెక్టర్
CBC 21232/12/0003/2324

మన శక్తియుక్తుల్ని మానవ కళ్యాణానికి వినియోగించాలి. వినాశనానికి కాదు

-షేక్స్పియర్

# మాటల్లోనే మహిళా రక్షణ?

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సంస్కారం, సభ్యత మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధి చెంది, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచి ఏదో చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. అందుకు జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళల రక్షణకోసం పాలకులు ఎన్ని చట్టాలు చేసినా, మరెన్ని నిబంధనలు విధించినా చర్యలు తీసుకొని దోషులను న్యాయస్థానాలముందు నిలబెట్టి శిక్షలు విధించినా ఇవేమీ ఆగడం లేదు. యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇందుకు చట్టమన్నా,దాన్ని అమలు చేసే అధికారులన్నా భయభక్తులు లేకపోవడం ఒక కారణం కాగా, మద్యం, మాదకద్రవ్యాలు కూడా మరొక కారణం. ఆ మత్తులో ఉన్నప్పుడు వారుఏంచేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. ముక్కుపచ్చలారని మూడేళ్ల పసికందును కామంతో కళ్లుమూసుకుపోయిన ఒక కామాంధుడు అత్యాచారం చేసిన సంఘటన అప్పట్లో సంచలనం రేపింది. న్యాయస్థానం ఆ కిరాతకుడికి ఉరిశిక్ష విధించింది. మరొకచోట ఇంటిబయట ఆడుకుంటున్న చిన్నారిని చాక్లెట్లు ఇస్తానని నమ్మించి తీసుకువెళ్లి అత్యాచారం చేసి ఆ తర్వాత విషయం బయటపడుతుందని ఏకంగా ఆ పాపను హత్య చేసిన సంఘటన ఒకటి గతంలో వెలుగుచూసింది.దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు రానురాను పెరిగిపోతున్నాయి. మహిళలపై గంటకు దాదాపు యాభై నేరాలు నమోదవుతున్నట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. మొన్న మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగర వీధుల్లో జరిగిన దారుణం దేశవ్యాప్తంగా కలవరం సృష్టించింది. సమాజం ఎటు పోతున్నది?ఈ దారుణాలకు అంతం లేదా అన్నట్టుగా యావత్ భారత్ ఉలిక్కిపడింది. ఒంటినిండా నెత్తురు కారుతున్న గాయాలతో పన్నెండేళ్ల బాలిక అక్కడ అర్ధనగ్నంగా ఏడుస్తూ కాపాడమని అర్థిస్తుంటే అక్కడి స్థానికుల మనసులు కరగలేదు. కిరాతకుల లైంగిక దాడితో శరీరమంతా పుండైన దేహంతో తనను కాపాడే దేవుడి కోసం ఆ చిన్నారి దాదాపు ఎనిమిది కిలోమీటర్లు నడిచి వచ్చిఅర్థించినా ఆదుకునేవారే లేకుండాపోయారు.చేయూతనిచ్చేందుకు ఒక్కరు ముందుకు రాలేదు. చివరకు ఓ ఆశ్రమంలోని పూజారి ఆ పసిపిల్లను కాపాడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత పోలీసులు రంగప్రవేశం చేసి కిరాతకుడిని అదుపులోకి తీసుకున్నారు. కానీ సర్వం కోల్పోయిన ఆ బాలిక గంటల తరబడి వీధుల్లో నడుచుకుంటూ సహాయం కోసం అర్థిస్తుంటే చూస్తూ నిలబడ్డారే తప్ప కనీసం మంచినీళ్లు ఇవ్వడానికి కూడా ముందుకు రాలేదంటే ఏమనుకోవాలి. ఇలాంటి సంఘటనలు దేశంలో ఎన్నో జరుగుతున్నాయి. కొన్ని కేసుల్లో జైళ్లకు పంపుతున్నారు. తీవ్రమైన శిక్షలు వేస్తున్నారు. దేశవ్యాప్తంగా కూడా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కానీ ఇవేమీ ఆగడం లేదు. మొన్న ఆ మధ్య ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఏడోతరగతి చదువుతున్న పాప మృతదేహం ఇంటిదగ్గర పొదల్లోపడి ఉంది. ఆ కుటుంబానికి చెందిన సన్నిహితుల్లో ఒకరు ఆ చిన్నారిపై ఈ ఆకృత్యానికి ఒడిగట్టి చంపేసినట్లు చెబుతున్నారు. మహిళలపై హింసకు చరమగీతం పాడాలనే ఉద్దేశ్యంతో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు అనేకచట్టాలు చేస్తున్నాయి. మరెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి. అయినా సమాజంలో లక్షలాదిమంది మహిళలు,బాలికలు రకరకాల హింసలకు గురవుతున్నారు. ఇది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనే. ఉన్నత చదువులు చదివినవారు కూడాఇలాంటి నేరాలకుపాల్పడుతుండడం దురదృష్టకరం. కాలేజీలు,పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు వేధింపులుఅంతకంతకు పెరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో అవి భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.గత రెండు, మూడు నెలలుగా తెలుగు రాష్ట్రాల్లోనే ఎందరో అమాయక యువతులు ఈ వేధింపులకు బలైపోయారు. అసలు చాలా కేసులు పోలీసుల రికార్డుల్లోకి ఎక్కడంలేదు. ఏ యువతీ తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసుస్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడానికి సాహసించడం లేదు. పోలీసులు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పడం సాక్ష్యాలతో రుజువు చేయడం సాధ్యమయ్యేపనికాదని ఒకవేళ అన్నీ సమకూర్చినా వారు తీసుకునే చర్యలతో ఈ వేధింపులు ఆగిపోతాయని ఏఆడపిల్ల నమ్మేపరిస్థితుల్లో లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే పోలీసు స్టేషన్‌కు వెళుతున్నారు.అందుకే చాలా సంఘటనలు వెలుగు చూడడం లేదు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన విద్యావిధానంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి వేలసంఖ్యలో ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు కష్టపడి విదేశాల్లో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. వైద్య, ఆరోగ్య రంగంలో కానీ, ఇతర ఏ రంగాల్లోనైనా ఎవరికి తీసిపోనివిధంగా తెలుగు రాష్ట్రాల గౌరవ ప్రతిష్టలకు ప్రపంచపటంలో ప్రత్యేకస్థానం సంపాదించి పెడుతున్నారు.ఇంకొకపక్క పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలు, మంచి,చెడులను పట్టించుకో కుండా మద్యం,మాదకద్రవ్యాల మత్తులో తూగుతూ ఏంచేస్తున్నారో దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ సంఖ్య అంతకంతకు పెరగడం ఆందోళన కలిగించేఅంశం. దీనిని నివారించే బాధ్యత అటు పాలకులపైన,ఇటు సమాజంపైన కూడా ఉంది.చట్టాలు చేయడంతోనే సరిపోదు. రాజకీయాలకుఅతీతంగా త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూకలిసికట్టుగా కృషిచేయాల్సిన తరుణమిది.

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్ వైల్డ్

ప్రపంచాన్ని జయించిన వాడికంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## విలువలకు ప్రాధాన్యత ఇవ్వండి

ఎంపీలు డబ్బులు తీసుకొని పార్లమెంటు వ్యవహారాల్లో పాల్గొనడంచట్టవిరుద్ధం అని1994నాటి పివికేసును తిరగరాస్తూ సుప్రీం ఇచ్చిన తీర్పుసమర్థనీయం. ఇంతకుముందు వాళ్లకు రక్షణ కల్పించడం చట్టం ముందు అందరూ సమానులు అనే భావనకు కళంకంగా ఉండిన మొన్నటి తీర్పుతో ఆభావనకు సార్థకత ఏర్పాటు అయింది. ఎందుకంటే పార్లమెంట్ సభ్యులు కూడా భారత రాజ్యాంగానికి సమానత్వానికి కట్టుబడి ఉండాలి అని ఈతీర్పుతో చెప్పినట్టుఅయింది. మరిమునుపటి తీర్పును తిరగ రాయొచ్చు అంటే ఒక్కొక్క విషయానికి సుదీర్ఘ వివరణ ఇస్తూ రోజుకొక కొత్తపాటను నేర్చుకోవడానికి సుప్రీంకోర్టు ఏమి మినహాయింపు కాదు.మొత్తంగా ఈతీర్పును తప్పును ఒప్పు చేసేదిగా కాకుండా వ్యక్తుల, వ్యక్తి పదవి కన్నా భారత దేశ రాజ్యాంగ విలువలను, దానికి మూలం అయిన ప్రజల కోణంలో వచ్చిన తీర్పుగా దాన్ని గుర్తించాలి.

-భారత అవినాష్, జనగామ

## రైతన్న దశ మారేదెప్పుడు?

యావత్ దేశానికి పట్టెడు అన్నంపెట్టేవాడు రైతన్న. అయితే నిత్యం వ్యవసాయరంగంలో ఎన్నోఆటుపోట్లు ఎదుర్కొంటూ ఏటికిఎదురీతూనే ఉంటాడు.వ్యవసాయ కూలీల రోజు వేతనాలు రోజురోజుకు అంతకంతకు పెరిగిపో వడం, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం, తమ పొలంపై పెట్టుబడులు పెట్టలేకపోవడం, పంటలకు వేసే మందులు, విత్త నాలు విత్తే సమయంలో వాటిధరలు విపరీతంగా ఉండటం,ఎన్నో కారణాలతో ముఖ్యంగా చిన్న,సన్నకారు రైతులు వ్యవసాయ రంగంలో నిలువలేకపోతున్నారు.

-కె.రామారావు, నల్గొండ జిల్లా

## అతిథి గృహాలను నిర్మించాలి

పాత మండల కేంద్రాలలో అతిథి గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం చొరవ చూపాలి. అతిథి గృహాల నిర్మాణం అవశ్యకతను గుర్తించాలి. జిల్లాస్థాయి అధికారులు, మంత్రులు వచ్చినప్పుడు విశ్రాంతి తీసుకోవడానికి ఈ అతిథి గృహాలు ఉపయోగపడతాయి. ఇలా అమాత్యులు అతిథిగృహాల దగ్గర ఉన్న సమయంలో ప్రజలు తమ సమస్యలు సైతం విన్నవించుకోవచ్చు.

-కె. అరుణ్, జోగులాంబ, గద్వాల జిల్లా

## కనీస అవసరాల కొరత

ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీససౌకర్యాలు కరవవుతున్నాయి. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా,అన్ని వేళలా రోగులకు సేవలందించేందుకుతగిన వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయడం మంచిదే కానీ సామాన్యులను నిత్యం పట్టిపీడించే వివిధ రకాల వ్యాధులకు ఆరోగ్యశ్రీలో స్థానం లేకపోవడం ఎంతో దురదృష్టకరం. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ ఆస్పత్రులను అన్ని విధాల మెరుగుపర చడం తప్పమరోదారి లేదు.అప్పుడే రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య సేవలు సంపూర్ణంగా అందుతాయి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## రాక్షసక్రీడ జూదం

జూదాన్ని వదిలించుకోకపోతే మనవాళి కోరి కోరి పతనావస్థను కొని తెచ్చుకున్నట్లే. ఒక విధంగా చెప్పాలంటే జూదం అనేది మన జీవితాలకు ఓ మరణదండన వంటిది. పొరపాటున జూదం అనే ఉచ్చులో చిక్కున్నామంటే మన బతుకులు ఇక కుక్కలు చింపిన విస్తరే. అటు డబ్బు గుల్ల, ఇటు కీర్తి ప్రతిష్టలు మసకబారడం తథ్యం.జూదంమానవాళిపాలిట ఓ నరకరూపం. ఒక్కసారి జూదానికి బానిసలు అయ్యామో మన బతుకులు ఒక అరణ్యరోదనే. జూదం అనేది ఓ పైశాచిక వ్యసనం. జూదం మన కుటుంబాలలో నిప్పులు పోసే ఓ రాక్షస క్రీడ. జూదం అంటే కోడి పందాలు కావొచ్చు, క్రికెట్ బెట్టింగ్స్ కావొచ్చు. ప్లేయింగ్‌కార్డ్స్, రమ్మీ ఆడటం కావొచ్చు. ఏదైనా మనకు ఒక ఉరితాడు వంటిదే. జూదం జోలికి వెళ్లని వాడి జీవితం ధన్యం.

-బి. మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

## రైల్వేలైన్ల అనుసంధానం జరిగేనా?

సుమారు నాలుగు దశాబ్దాల కాలంగా కాకినాడ పోర్టు పిఠాపురం రైల్వేమెయిన్ లైన్ అనుసంధానంచేయాలని కోరిన ప్రయాణికుల కోరిక ఎండమావిగానే ఉన్నది. ప్రస్తుతం కాకినాడ ప్రాంతం స్మార్ట్‌సిటీగా ఎంతో అభివృద్ధి చెందుతున్నది. నిత్యం వేలాదిప్రయాణికులు తూర్పుప్రాంతాలకు అనగా విశాఖపట్నం, ఒడిశా, బెంగాల్ ప్రాంతాలకు ప్రయాణం చేస్తున్నారు. కానీ కాకినాడ పోర్టుకు ప్రయాణికులు చేరుటకు రైళ్లు లేవు. సామర్లకోట స్టేషన్‌లో రైళ్లు మారి దూర ప్రాంతాల నుంచి కాకినాడ చేరవలసి వస్తున్నది. కావున ఈ రైల్వేలైన్ల పునఃపరిశీలనకు హెచ్చు నిధులు కేటాయించాలి.

-జి. సుధాకర్, కాకినాడ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మహిళా ప్రపంచం అభివృద్ధికి ఉషోదయం

**128వ రాజ్యాంగ సవరణ ఆమోదం వలన రాబోవు కొద్ది సంవత్సరాల్లో భారతీయ మహిళలకు చట్టసభల్లో గౌరవనీయమైన స్థానం లభించనున్నది. తమకందివచ్చిన మహత్తర అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని మహిళా సాధికారతకు నిజమైన నిర్వచనం చేకూర్చేందుకు కృషి చేయాలి. వక్తిగత లబ్ధికోసం కాకుండా, దేశ ప్రయోజనాల కోసం మహిళలు తమ రాజకీయ అధికారాన్ని వినియోగించాలి. తోటి మహిళలను ప్రోత్సహించాలి. తమ రాజకీయ ఎదుగుదలను సమాజహితంతో ముడిపెట్టాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం లింగ వివక్షతకు తావులేని సమాజ నిర్మాణానికి దోహదం చేయాలి.**



సుంకవల్లి సత్తిరాజు

పంతొమ్మిదోవ శతాబ్దంలో జరిగిన అనేక ఉద్యమాలు 20వ శతాబ్దంలో అనేక మలుపులు సంతరించుకుని మహిళల హక్కుల కోసం, సమానత్వం కోసం నినదించడం జరిగింది.ఉత్తర అమెరికా,యూరప్ దేశాల్లో జరిగిన అనేక శ్రామిక ఉద్యమాలు మహిళా ఉద్యమాలకు పునాది వేశాయి. మహిళల ప్రాధాన్యతను చాటిచెప్పాయి.మొట్టమొదటి మహిళా దినోత్సవం అమెరికాలో జరిగింది. ఇతర దేశాలు దీనినిస్ఫూర్తిగా తీసుకుని, మహిళలను గౌరవించే ప్రక్రియలో భాగంగా మహిళా దినోత్సవాలను జరుపుకుంటున్నాయి. 1975వ సంవత్సరం నుండి ఐక్యరాజ్య సమితి ప్రతియేటా మార్చి 8వ తేదీన అంతర్జాతీయమహిళా దినోత్సవం జరపాలని ప్రపంచదేశాలకు సూచించింది.భౌతిక పరమైన లింగభేదం తప్ప, నిజంగా స్త్రీ పురుషులిరువురూ అన్ని విషయాల్లో సమానమే. పురుషులతో సమానంగా అవకాశాలు కల్పిస్తే, మహిళలు అన్నిరంగాల్లో రాణించగలరని చెప్పడానికి ఎన్నో ఉదంతాలున్నాయి. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అణగదొక్కడం వలన అనేక శతాబ్దాల పాటు పురుషుల నీడలో స్త్రీలు మనుగడ సాగించవలసి వచ్చింది. స్త్రీ హక్కులను అణచివేసి, వారిని మానసికంగా హింసించి, కేవలం ఇంటికే పరిమితం చేసిన పురుషాధిక్యప్రపంచంనేడు నెమ్మదిగా తన ఆలోచనలను మార్చుకుంటూ, మహిళల ఎదుగుదలకు ప్రోత్సాహమివ్వడం శుభపరిణామంగా భావించాలి. ప్రపంచ జనాభాలో మహిళల జనాభా 49.5 శాతంగా ఉంది. భారతదేశ జనాభాలో మహిళల శాతం 48.5 శాతంగా ఉంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే నివేదిక ప్రకారం భారతదేశంలో ప్రతి వెయ్యిమంది పురుషులకుగాను 1020 మంది స్త్రీలు ఉన్నట్టు అంచనా. స్త్రీ జనాభా అంతరించి పోతుందనుకున్న దశలో మన సమాజంలో స్త్రీలపట్ల పురుషుల ఆలోచనా సరళిలో నెమ్మదిగా మార్పురావడం ఆహ్వానించదగ్గ పరిణామం. మారుతున్న ప్రపంచ పరిణామాల నేపథ్యంలో గతంలో పోల్చిచూస్తే మహిళల జీవితాల్లో చాలావరకు మెరుగుదల కనిపించిందనే చెప్పాలి. అయినప్పటికీ మూర్ఖచాంధస భావజాలం కొన్నిదేశాల్లో మహిళలను పట్టిపీడించడం దురదృష్టకరం. మహిళలను అణగదొక్కడమే కాకుండా కనీసం మహిళలు మానవజాతిలో ఒక భాగమన్న స్పృహ కూడా లేకపోవడం అమానుషత్వం. అఫ్ఘనిస్థాన్, సిరియా, యెమన్, పాకిస్థాన్, సూడాన్ లాంటి దేశాలు మహిళలకు అత్యంత ప్రమాదకరమైన దేశాలుగా పరిగణింపబడుతున్నాయి. యూరోపియన్ దేశాలు మహిళలకు అత్యంత అనుకూలమైన దేశాలుగా కొన్ని నివేదికల వల్ల అవగతమవుతున్నది.నార్వే, ఫిన్లాండ్, స్విట్జర్లాండ్, స్వీడన్, డెన్మార్క్, నెదర్లాండ్, లక్సెంబర్గ్, ఆస్ట్రియా, యు.కె లాంటి దేశాలు మహిళల విషయంలో సమానత్వభావన,సానుకూల దృక్పథం కలిగి మహిళల ప్రగతికి అత్యంత అనుకూలమైన వాతావరణం గల దేశాలుగా పేరొందాయి. సౌదీ అరేబియాలో మహిళల పట్ల మహిళల హక్కుల పట్ల వివక్షత కొనసాగడం దురదృష్టకరం. మనదేశంలో ఆది నుంచి ఆడవారిని గౌరవించే సాంప్రదాయముంది. అయితే నాటి సమాజంలో వేళ్లానుకున్న కొన్ని సాంప్రదాయ,సామాజిక రుగ్మతల ఫలితంగా మహిళలు అనేక నిర్బంధాలను, హింసను అనుభవించిన మాట కాదనలేని కఠినసత్యం. అయితే నేటి ఆధునికయుగంలో మహిళలు, తమ మేధస్సుతో శక్తిసామర్థ్యాలతో ఎన్నో రంగాలను శాసించగలుగుతున్నారు.అయినప్పటికీ గతకాలం నాటి అవశేష జాడ్యాలు మహిళల పట్ల తమ దానవ ప్రవృత్తిని కొనసాగిస్తున్నాయి. నాటి సతీసహగమన దురాచారం ఎంతో ఒంది సంఘ సంస్కర్తల కృషితో అంతమైనా వేరే రూపంలో స్త్రీలపై అరాచకాలు విశృంఖలంగా కొనసాగుతున్నాయి. స్త్రీలపై సాగే దమనకాండ రూపాంతరం చెందింది. నిరక్షరాస్యత ప్రబలంగా ఉండి, మంచేదో, చెడేదో తెలియని నాటికాలంలో స్త్రీ విద్యను అపరాధంగా



నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

భావించే సాంప్రదాయంసమాజంలో బలంగాఉన్న కాలంలో కూడా ఇప్పుడు జరుగుతున్న పాశవిక సంఘటనలు జరిగి ఉండవేమో అనిపిస్తున్నది. స్త్రీ,పురుష లింగ వివక్షత నశించి అందరూ విద్యావంతులుగా మారుతూ, అన్ని రంగాల్లో, మహిళలు పురుషులతో సమానంగా,కొన్నిసందర్భాల్లో పురుషులకంటే మిన్నగా రాణిస్తున్నారు. విద్యావేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా, వ్యాపార, సినీ,రాజకీయ రంగాల్లో మహిళలు విశేషంగా రాణిస్తున్న నేపథ్యంలో ఇంకా స్త్రీలపై అరాచకాలు కొనసాగడం అనాగరికం.ఎందుకిలా జరుగుతున్నది? మహిళలపై సాగే ఆధునిక హింసాకాండకు ముగింపు లేదా? ప్రేమల పేరుతో వంచించడం, హింసించడం, వేధించి హత మార్చడం వంటి వేటాడే మృగాల సంస్కృతికిప్రేరణఏమిటి? లైంగిక వాంఛల పేరుతోసాగే రాక్షసత్వం ఎందుకు ప్రబలిపోతున్నది? ఉన్మాదులుగా మారి, ఉగ్రరూపం ప్రదర్శిస్తూ, స్త్రీలను బలవంతంగా లొంగదీసుకోవడం,వీలుగాకపోతే పాశవికంగా అత్యాచారాలకు ఒడిగట్టడం,నిజం తెలుస్తుందన్న నెపంతో కిరాతకంగా చంపడం, చంపడంలో కూడా పైశాచిక ఆనందం పొందడం వంటి కానరాని,వినరాని భయానక సంఘటనలు నేటిఆధునిక వ్యవస్థలో కొనసాగడం తిరోగమనమా? పురోగమనమా? విద్యాలయాల్లో చోటు చేసుకుంటున్న సంఘటనలు అత్యంత ఆందోళనకరంగా ఉంటున్నాయి. నిజానిజాలు పూర్తిస్థాయిలో వెలుగులోకి రావడం లేదు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నంత మాత్రాన అన్యాయం సమసిపోదు. అవమానాలు, వేధింపులు భరించలేక తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారి ఆత్మలకు శాంతి కలగాలంటే ఆత్మహత్యలకు, హత్యలకు కారణమవుతున్న కఠిన కర్కశ పాషాణ సదృశమైన కిరాతకులకు కఠిన దండన అవసరం.ప్రభుత్వాలు ఎన్నిచట్టాలు చేసినా, రాజ్యాంగంలో ఎన్ని సవరణలొచ్చినా,ప్రజల్లో ఐక్యత కొరవడిన కారణంగా చట్టాలను సైతం నిర్వీర్యం చేసే చీకటి వ్యవస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.స్త్రీలపట్ల చులకన భావనతో వారిని ఆర్థికంగా ఎదగనీయకుండా అన్నిరంగాల్లో అణగదొక్కేపురుషాధిక్య ప్రపంచాన్ని ధిక్కరిస్తూ ఎంతో మంది మహిళామణులు సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ,విద్య, వ్యాపార, విజ్ఞాన సాంకేతిక రంగాల్లో ప్రవేశించి తమ నైపుణ్యంతో ప్రపంచాన్నేశాసిస్తూ వివిధరంగాల్లో సాధికారత దిశగా పయనించడం నడుస్తున్న చరిత్రలో చోటు చేసుకుంటున్న మహిళల ప్రతిభాపాటవాల ప్రగతికి సంబంధించిన పరివర్తనా క్రమం. ప్రపంచంలో పురుషాధిక్యత ప్రబలంగా ఉన్న రోజుల్లోనే సిరిమావో బండారు నాయకే శ్రీలంక ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, ప్రపంచంలోనే మొదటి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించడం జరిగింది. ఆచారాలు, సాంప్రదాయాలు స్త్రీ వివక్షత కొనసాగుతున్నకాలంలోనే ఇందిరాగాంధీ తొలి భారత మహిళా ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, నెహ్రూ తర్వాత అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసి, అలీనోద్యమంలో కీలకభూమిక నిర్వహించి,ప్రపంచంలో అతిశక్తివంతమైన మహిళగా చరిత్రలో సుస్థిరమైన స్థానం సంపాదించారు. భారతదేశంలో భారత రత్న అవార్డు పొందిన తొలి మహిళ ఇందిరాగాంధీ. కరుడు గట్టిన చాంధసవాద దేశాల్లో సైతం మహిళలు రాజకీయరంగంలో విజయకేతనం ఎగురవేశారు. పాకిస్థాన్‌లో బెనజీర్ భుట్టో, బంగ్లాదేశ్‌లో బేగం ఖలీదా జియా, షేక్ హసీనాలు మహిళా ప్రధానులుగా తమ సత్తా నిరూపించారు. శ్రీలంకలో దివంగత చంద్రికా కుమారతుంగ తనదైన శైలిలో పాలన సాగించి మహిళల సత్తా నిరూపించారు. స్వాతంత్ర్యం సిద్ధించినా సైనిక పాలనలో మగ్గిపోతున్న మయన్మార్‌లో ప్రజాపాలన కోసం విశేష కృషి చేసి, సుదీర్ఘకాలం రాజకీయఖైదీగా ఉండి, తిరిగి గృహనిర్బంధానికి గురైన ఆంగ్‌సాన్ సూకీ పోరాటం రాబోవు తరాలమహిళలకు స్ఫూర్తి. భారతదేశంలో మహిళల జీవితంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి.మహిళలకు కేంద్ర, రాష్ట్ర చట్టసభల్లో ప్రాతినిధ్యానికి ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇందుకు చక్కని ఉదాహరణ. 128వ రాజ్యాంగ సవరణ ఆమోదం వలన రాబోవు కొద్ది సంవత్సరాల్లో భారతీయ మహిళలకు చట్టసభల్లో గౌరవనీయమైన స్థానం లభించనున్నది. తమకందివచ్చిన మహత్తర అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని మహిళా సాధికారతకు నిజమైన నిర్వచనం చేకూర్చేందుకు కృషి చేయాలి. వక్తిగత లబ్ధికోసం కాకుండా, దేశ ప్రయోజనాల కోసం మహిళలు తమ రాజకీయ అధికారాన్ని వినియోగించాలి.తోటి మహిళలనుప్రోత్సహించాలి. తమ రాజకీయ ఎదుగుదలను సమాజహితంతో ముడిపెట్టాలి.అంతర్జాతీయ మహిళా దినోత్సవం లింగ వివక్షతకు తావులేని సమాజ నిర్మాణానికి దోహదం చేయాలి. ●

# ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

సింగంపల్లి శేషసాయి కుమార్

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలబడిందంటే ఆ ఘనత కేవలం ఒకే ఒక్కరికి మాత్రమే దక్కుతుంది. వారే ఓటరు. ఓటరు ప్రజాస్వామ్యానికి వెన్నెముక, ఓటరు లేని ప్రజాస్వామ్యం అసలు ఊహించలేం.కాదు అది ప్రజాస్వామ్యం అని అనిపించుకోదు. ఎన్నికలు జరిగి ఒక మంచి నాయకుడిని ఎన్నుకొని స్థానిక సమస్యలు పరిష్కరించుకోవడం మొదలు పెట్టి, వారి ద్వారా శాసనాలు చేయించి మంచి పరిపాలనతో వాటిని ఆచరణలో పెట్టించి, సమాజాన్ని అభివృద్ధి చేయడమే మన ప్రధాన ఎజెండా. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికలు మొదలు, స్థానిక సంస్థలు మొదలైన అన్ని ఎన్నికలలో కూడా ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. భారత దేశంలో 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ లింగ, జాతి, ప్రాంత, వివక్ష లేకుండా ఓటరుగా నమోదు కావచ్చు. ఓటరుగా నమోదు కావడం ప్రజాస్వామ్య నిర్మాణానికి పునాది వంటిది. ఓ రెండు, మూడు దశాబ్దాల క్రితం వరకు ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంతాలలో ఒక పండుగ వాతావరణంలో ప్రజలు స్వచ్ఛందంగా సహకరించేవారు. ఓటు వేయడానికి పల్లెలోని ఎవరిదో ఒక వాహనాన్ని సిద్ధం చేసి ఉంచేవారు. వయో వృద్ధులను, వికలాంగులను చేతులతో మోసుకెళ్లి మరీ ఓటు హక్కు వినియోగించేలా చేసేవారు. కానీ కాలక్రమంగా భారత ఎన్నికల సంఘం వారు ఓటు హక్కు వినియోగంపై అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో ఓటు ప్రాముఖ్యతను అనునిత్యం క్షేత్రస్థాయిలో తెలియచేసి ఓటర్లలలో చైతన్యం కలుగ చేసింది. ప్రతి కళాశాలలో కూడా ఓటు హక్కు నమోదు, ఓటు వినియోగంపై కార్యక్రమాలు నిర్వహించి తద్వారా యువ ఓటర్లలో చైతన్యం కలిగిస్తోంది. అనేక సామాజిక మాధ్యమాల ద్వారా, ప్రజా ప్రసార సాధనాల ద్వారా ఓటు హక్కు వినియోగంపై వివిధ ప్రక్రియలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటింగ్ శాతం పెరుగుదలకు చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తోంది. భారత ఎన్నికల సంఘం ఓటరుకు సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తోంది. ఓటరు ఓటువేయడానికి కావలసిన కనీసమౌలిక సదుపాయాలు కల్పించి ఓటు హక్కు వినియోగానికి చక్కని చర్యలు చేపట్టింది. దీని వలన ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం శ్రద్ధవహిస్తాడు. వయో వృద్ధులకు, పూర్తిస్థాయి అంగవైకల్యం గలవారికి ప్రత్యేకశ్రద్ధ వహించి వారి కోసం పోలింగ్ కేంద్రాలలో శాశ్వత ర్యాంపులు నిర్మించడమే కాకుండా ఈసారి నుంచి వారిని గుర్తించి వారి నుండి వచ్చే అభ్యర్థనలను పరిశీలనలోకి తీసుకొని ఇంటి వద్దకే ఓటు హక్కు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. భారత ఎన్నికల సంఘం వారు చేపట్టే ప్రతి కార్యక్రమం ఎంతో పారదర్శకంగా నిజాయితీగా ఉంటుంది అనటంలో ఎటువంటి సందేహం లేదు. ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రంలో కూడా నిర్దిష్ట సంఖ్యలో ఓటర్లు ఉండేలా చూసి వారికి ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రానికి బూత్ లెవల్ అధికారిని నియమించి వారి ద్వారా ప్రతి ఒక్క ఓటరుకు గల సందేహాలు నివృత్తి చేయడం, సలహాలు ఇవ్వడం, సహాయం చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతోంది. ప్రతి ఎన్నికలకు ఒక మంచి ఆయువుపట్టు వంటి ఓటర్ల జాబితను అందరికీ అందుబాటులో ఉండేటట్లు చేసి అందులోని లోటుపాట్లను నిరంతరం సునిశిత దృష్టితో పరిశీలించి వాటిని మార్పులు చేర్పులు చేపట్టడం ఒక మంచి కార్యక్రమంగా భావించవచ్చు. సాంకేతికత బాగా పెరిగిన నేపథ్యంలో ఓటర్లకు మరింత చేరువగా ఎన్నికల ప్రక్రియను చేరవేయడానికి ఎన్నికల సంఘం వారు అనేక ప్రత్యేక మొబైల్ అప్లికేషన్లు తీసుకొని వచ్చారు. ఓటర్స్ హెల్ప్‌లైన్ యాప్, సక్షం యాప్ వికలాంగుల, పివిడబ్ల్యు ఓటర్ల సహాయం కోసం, ఎన్నికల సమయంలో జరిగే అక్రమాలు, అవకతవకలను నిరంతరం నిశితంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడానికి మరికొన్ని యాప్‌లు ఉన్నాయి. ఎన్నికల సంఘం వారు ఎన్నికల కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఓటర్లుగా మనలో కూడా స్వచ్ఛందంగా మార్పు రావాలి. సరైన పోలింగ్ ప్రక్రియ జరిగినప్పుడే ప్రజాస్వామ్యం గట్టిపడి మంచి జరగడానికి అవకాశం ఉంటుంది. ●

# చట్టం ముందు అందరు సమానులే

డి.జె.మోహన్‌రావు

లంచం తీసుకొని చట్టసభలలో ఓటు వేయడం నేరం అవుతుందని ఇటువంటి సందర్భంలో ఒక పార్లమెంటు సభ్యుడు లేదా రాష్ట్ర శాసన సభ్యుడు ప్రాసిక్యూషన్ నుండి మినహాయింపు పొందలేరని సీతాసోరెన్ వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు ఎఎస్‌బోపన్న, ఎంఎం సుందరేష్, పిఎస్ నరసింహ, జెబి పార్థివాలా, సంజయ్ కుమార్, మనోజ్ మిశ్రాలతో కూడిన ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది. వీరికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 105(2), 194(2) వర్తించవని తెలిపింది. పివి నరసింహారావు కేసులో 1998 నాటి సుప్రీంకోర్టు తీర్పును ధర్మాసనం కొట్టేసింది. చట్టసభల్లో సభ్యులు డబ్బులు తీసుకున్నా, విచారణకు మినహాయింపు ఉంటుందని అప్పట్లో సుప్రీంకోర్టు తన తీర్పులో తెలిపింది. నేడు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యంలో చట్టం ముందు అందరూ సమానమే అనడానికి ఒక ఉదాహరణగా నిలిచిపోనుంది. గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకాభిప్రాయంతో నిర్ణయాన్ని వెలువరించడం గమనార్హం. ఎంపీలు, ఎమ్మెల్యేల అవినీతి, లంచగొండితనం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. ఓటు వేయడానికి లేదా సభలో ఒక నిర్దిష్ట పద్ధతిలో మాట్లాడేందుకు లంచం తీసుకునే పార్లమెంటు సభ్యులు రాష్ట్ర శాసనసభ్యులు ప్రాసిక్యూషన్ నుండి తప్పించుకోలేరని సుప్రీంకోర్టు తన 1998 (జెఎంఎం లంచం కేసు) తీర్పును తోసిపుచ్చింది. లంచం పార్లమెంటరీ ప్రత్యేకాధికారం ద్వారా రక్షించబడదని భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ తీర్పులో పేర్కొంది. ఒక ప్రజాప్రతినిధి చట్టసభలో ఓటేసేందుకు లంచం స్వీకరించినా, స్వీకరించేందుకు అంగీకరించిన క్షణంలోనే నేరానికి పాల్పడ్డట్టు లెక్క. సభలో ఒక నిర్దిష్ట పద్ధతిలో ప్రసంగం చేయడానికి లేదా ఓటు వేయడానికి లంచం తీసుకున్నారనే ఆరోపణలపై శాసనసభ్యుడికి మినహాయింపునిచ్చే పివి నరసింహ కేసు తీర్పుతో మేము విభేదిస్తున్నామని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ అన్నారు. ఓటు కోసం లేదా శాసనసభలో ప్రసంగం కోసం లంచం తీసుకున్న పార్లమెంటు,శాసనసభ్యులకు రాజ్యాంగం మినహాయింపును తొలగిస్తూ 1998 నాటి కీలక తీర్పును



సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. 1993లో అప్పటి ప్రధాన మంత్రి పి.వి నరసింహారావు ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం 265-251 తేడాతో వీగిపోయిన సందర్భంలో అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేయడానికి కొంత మంది జెయంయం, జనతాదళ్ (అజిత్ సింగ్)కి చెందిన యంపిల బృందం లక్షల రూపాయల లంచం తీసుకున్నారని నేరపూరిత కుట్రఆరోపిస్తూ సిబిఐ ముందు ఫిర్యాదు దాఖలైంది. అజిత్ సింగ్ ఓటింగుకు దూరంగా ఉన్నారు. ఆరోపించిన లంచం ఇచ్చినవారు, లంచం తీసుకునే వారిపై ఢిల్లీలోని ప్రత్యేక న్యాయమూర్తి విచారణతో ప్రాసిక్యూషన్ ప్రారంభించగా తమ అభియోగాలను కొట్టివేయాలని నిందితులు ఢిల్లీ హైకోర్టులో వేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. కాని నిందితులకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు ప్రజాప్రతినిధులకు లంచం కేసుల విచారణ నుంచి మినహాయింపు ఇస్తున్నట్టు పేర్కొంది. వీరు ఆర్టికల్ 105(2) ప్రకారం ప్రాసిక్యూషన్ నుండి మినహాయింపు పొందారు. 2012 రాజ్యసభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థికి ఓటు వేయడానికి సీతాసోరెన్ లంచం తీసుకున్నారని ఆరోపించబడింది. అయితే చివరికి ఆమె సొంత పార్టీ అభ్యర్థికి ఓటు వేసింది.దీని తర్వాత సిబిఐ ఆమెపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 194(2) ప్రకారం రక్షణ కల్పించాలని 1998 నాటి తీర్పును ఉటంకిస్తూ చార్జిషీట్, క్రిమినల్ ప్రొసీడింగ్‌లను రద్దు చేయాలని సోరెన్ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఆరోపించిన లంచం ఇచ్చిన వ్యక్తికి అనుకూలంగా సోరెన్ ఓటు వేయలేదని, అందువల్ల ఆర్టికల్ 194(2) ప్రకారం రక్షణ పొందే అర్హత లేదని పేర్కొంటూ క్రిమినల్ ప్రొసీడింగ్‌లను రద్దు చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. సుప్రీంకోర్టును ఆశ్రయించగా నేటి తీర్పువెల్లడైంది.ఆర్టికల్ 105(2) ప్రకారం పార్లమెంటు సభ్యుడు పార్లమెంటులో గాని, పార్లమెంటరీ కమిటీలలో గాని ఏమి మాట్లాడినా, ఏ విధంగా ఓటు వేసినా ఆ సభ్యునిపై న్యాయస్థానంలో ఏ విధమైన చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు వీలులేదు. అదేవిధంగా పార్లమెంటరీ ఆథారిటీ అనుమతితో సభా కార్యక్రమాలను రిపోర్టులను ఓటింగ్ వివరాలను ఇతర పత్రాలను ఎవరు ప్రచురించినా ఆ వ్యక్తిపై న్యాయస్థానంలో ఏ విధంగానైనా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వీలు లేదు. ఆర్టికల్ 194(2) శాసన సభ్యుడు శాసనసభలో గానీ శాసనసభ కమిటీలలో గాని ఏమి మాట్లాడినా ఈ విధంగా ఓటు చేసిన ఆ సభ్యునిపై న్యాయస్థానంలో ఏవిధమైన చట్టపరమైన చర్యలను తీసుకొనుటకు వీలు లేదు. ●

# 370 అధికరణం రద్దుతోనే కాశ్మీర్‌ప్రజలకు స్వేచ్ఛ



## జమ్ముకాశ్మీర్‌లో ప్రధానిమోడీ

**శ్రీనగర్, మార్చి 7:** కాశ్మీరీ ప్రజలు ఇపుడు స్వేఛ్ఛావాయువులు పీలుస్తున్నారని, వారి మనసులు గెలుచుకునేందుకు వారి సంక్షేమానికి మరింతగా కృషిచేస్తామనిప్రధానిమోడీ అన్నారు. 370వ అధికరణం రద్దు తర్వాత తొలిసారి కాశ్మీర్‌పర్యటనకు వచ్చిన మోడీ గురువారం అక్కడి మాట్లాడుతూ ప్రజలకు ముందుగా రంజాన్; మహాశివరాత్రిశుభాకాంక్షలు తెలిపారు. కొత్తకాశ్మీర్‌లో ప్రజలు ఇపుడు స్వేచ్ఛగా జీవించ గలుగుతున్నారని, 370వ అధికరణం రద్దువల్లనే ఇది సాధ్యం అయిందన్నారు. శ్రీనగరంలోని బక్షి స్టేడియంలో జరిగినసభలో మోడీ మాట్లాడుతూ కాంగ్రెస్, అనుబంధ పార్టీలపైనే ఎక్కువ విమర్శలుచేసారు. స్థానికంగా ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీపేర్లను ఎత్తకుండా 370వ అధికరణం రద్దును సమర్ధిస్తూ ప్రసంగించారు.

అధికరణం రద్దు తర్వాత కాశ్మీర్ అభివృద్ధి, ప్రగతిలో కొత్తశిఖరాలకు చేరుతోందన్నారు. స్థానికులు స్వేచ్ఛగా జీవిస్తున్నారని, ఈ స్వాతంత్ర్యం కేవలం 370వ అధికరణం రద్దు వల్లనే సాధ్యం అయిందని మోడీ అన్నారు. దశాబ్దాల కాలంలో కాంగ్రెస్, మిత్రపక్షాలు జమ్ము కాశ్మీర్‌ప్రజలను తప్పుదోవ పట్టించారని, 370వ అధికరణంపై తప్పుడుప్రచారంచేసారని మోడీ విమర్శలుచేసారు. నేటి కార్యక్రమంలో సుమారు లక్షమందికిపైగా పాల్గొన్నారని, దశాబ్దాలుగా తామంతా ఎదురుచూస్తున్న కొత్త కాశ్మీర్ ఇదేనని ప్రధాని అన్నారు. ఈ కొత్తకాశ్మీర్‌కోసమే ఆనాడు శ్యామప్రసాద్ ముఖర్జీ తన ప్రాణాలను త్యాగం చేసారన్నారు. మీచిరునవ్వు వ్యక్తిత్వాలను ఇపుడు దేశం మొత్తంచూస్తోందని, ఇదే దేశప్రజలందరూ కోరుకున్నదని అన్నారు. కాశ్మీర్ మాకుటుంబం అని భావించామని, ఈ కుటుంబం ఎల్లవేళలా మాహృదయాల్లో నిలుస్తుందన్నారు. వారుసైతం మనమంతా కుటుంబంఅని భావించాలని సూచించారు. 370వ అధికరణం కొందరు రాజకీయ నాయకులు, కొన్ని కుటుంబాలకు మాత్రమేమేలు చేసిందని, కాశ్మీర్‌కు వారసత్వ రాజకీయాలు శాపంగా మారాయని, స్వాతంత్ర్యం సిద్ధించిన ప్పటినుంచి ఈ దుష్టపాలన కొనసాగిందన్నారు. ప్రజలు ఇపుడే వాస్తవాలు తెలుసుకుంటున్నారని, ఇకపై నమ్మబోరని మోడీ పేర్కొన్నారు. సమాన అవకాశాలతో కాశ్మీర్ ఇపుడు ప్రగతిపథంలోకి వెళుతోందన్నారు. కాశ్మీర్‌ప్రజలకు దేశంలోని ఇతరప్రాంతాల తరహాలోనే సమానహోదా సమాన హక్కులు ఉంటాయన్నారు. స్థానికులు అన్ని చట్టాలనుంచి ప్రయోజనం పొందుతారని, నిరుపేదల సంక్షేమ పథకాలు ఏకకాలంలో ఇక్కడ కూడా అమలవుతాయని మోడీ హామీ ఇచ్చారు. కాశ్మీర్‌లోనే పెళ్లిచేసుకోండి ప్రచారంలో విస్తృతంగా పాల్గొనాలని, భారతీయులు కాశ్మీర్ లోకూడా వివాహాలు స్వేచ్ఛగాచేసుకోవచ్చన్నారు. జి20 సమావేశాన్ని కూడా శ్రీనగర్‌లో గత ఏడాది విజయవంతంగా నిర్వహించామన్నారు. గత ఏడాదే రెండుకోట్లమంది పర్యాటకులు శ్రీనగర్‌కు వచ్చారన్నారు. విదేశీయుల రాకకూడా పెరిగిందని, సందర్శకులు వీడియోలు, రీల్స్‌ను కూడాచేసుకుంటున్నారని, వైరల్‌చేస్తున్నారని, ఇదెంతో శుభపరిణామమన్నారు. వ్యవసాయ రంగానికి ఐదు వేల కోట్ల పథకాలనుప్రకటించిన మోడీ కాశ్మీర్‌లో శీతలగిడ్డంగి వ్యవస్థను పెంచుతామన్నారు. ఇప్పటికే రెండు ఎయిమ్స్, ఏడు వైద్యకళాశాలలు, రెండు కేన్సర్ ఆసుపత్రులు ఏర్పాటుచేసారన్నారు. కాశ్మీర్‌కు రెండు వందే భారత్ రైళ్లకూడా ఏర్పాటుచేసామన్నారు. కొత్త ప్రాజెక్టులతో జమ్ము, శ్రీనగర్ నగరాలు స్మార్ట్ సిటీలుగా మారుతున్నాయన్నారు. కమలానికి కాశ్మీర్‌కు ఎంతో అనుబంధం ఉందని, జమ్ముకాశ్మీర్‌కు కమలంతోను, బిజెపితోను విస్తృత అనుబంధం ఉందన్నారు. కాశ్మీర్ శీతాకాలక్రీడల కేంద్రంగా మారుతోందని వెయ్యిమందికిపైగా క్రీడాకారులు దేశవ్యాప్తంగా ఖేలో ఇండియా శీతల క్రీడల్లో పాల్గొంటున్నారని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో 17 జిల్లా క్రీడా స్టేడియాలు ఉన్నాయన్నారు. అధికరణం రద్దు తర్వాత కాశ్మీర్‌లోయలో చేపట్టిన అభివృద్ధిని లెఫ్టినెంట్ గవర్నర్ వివరించారు.

## రేషన్ కార్డు అడ్రస్ ప్రూఫ్ కాదు
## ప్రజా పంపిణీ కోసమే: హైకోర్టు

**న్యూఢిల్లీ, మార్చి7:** రేషన్ కార్డు అడ్రస్ ప్రూఫ్ కాదని, ప్రజా పంపిణీ కోసం మాత్రమేనని ఢిల్లీ హైకోర్టు తెలిపింది. ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నిత్యావసర వస్తువులను పొందేందుకు ప్రత్యేకంగా రేషన్ కార్డు జారీ చేస్తారని పేర్కొంది. ఈ నేపథ్యంలో రేషన్ కార్డును చిరునామా లేదా నివాసానికి సంబంధించినరుజువుగా పరిగణించలేమని హైకోర్టు స్పష్టంచేసింది. ఢిల్లీలోని కాత్పుత్లీ కాలనీని అభివృద్ధి చేసిన తర్వాత పునరావాస పథకం కింద ప్రత్యేమ్నాయ వసతి కల్పించాలని కోరుతూ పూర్వపు నివాసితులు దాఖలు చేసిన పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి చంద్రధారిసింగ్ విచారణ జరిపారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందేందుకు తప్పనిసరి ధృవీకరణ పత్రంగా కార్డు ఉండాని అధికార నోటీలో పేర్కొనడాన్ని తప్పు పట్టారు. ఈ నిర్ణయం ఏకపక్షం, చట్టవిరుద్ధం కాగా, అన్నారు. కాగా, రేషన్ కార్డు నిర్వచనం ప్రకారం దానిని జారీ చేయడంలో ప్రభుత్వ ఉద్దేశాన్ని న్యాయమూర్తి వివరించారు. ప్రజలకు అవసరమైన ఆహార పదార్ధాలను సరసమైన ధరలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందించడమే రేషన్ కార్డు లక్ష్యమని తెలిపారు. ఈ నేపథ్యంలో రేషన్ కార్డును అడ్రస్ ప్రూఫ్ లేదా నివాస గుర్తింపుగా రుజువుగా పరిగణించలేమని కోర్టుఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## లష్కరే తోయిబా మిలిటెంట్ గుజ్జర్‌పై హోంశాఖ వేటు
### నిషేధిత ఉగ్రవాదిగా వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి 7:** లష్కరేతాయిబాకు చెందిన ఉగ్రవాది మహ్మద్ ఖాసిమ్ గుజ్జర్‌ను కేంద్ర హోంశాఖ నిషేధిత ఉగ్రవాదిగాప్రకటించింది. అనేక ఉగ్రకుట్రలకు సంబంధించినకేసుల్లో గుజ్జర్‌ప్రమేయం ఉందని అందువల్లనే ఎల్ఇటి కమాండర్‌ను నిషేధిత ఉగ్రవాదిగా ప్రకటించినట్లు వెల్లడించారు. దేశ సమగ్రత, ఐక్యతకు భంగం వాటిల్లే విధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాల్లోకి పాల్పడే ఎవరినైనాసరే ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు ఉంటాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. గుజ్జర్ అలియాస్ సల్మాన్ ఆలియాస్ సులేమాన్ దేశంపైయుద్ధాన్ని ప్రకటించేవిధంగా యువతను రెచ్చగొట్టాడు. అలాగే లెక్కకుమించిన ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొనడంతోపాటు కొన్నింటికి పథకరచన కూడా చేసాడు. అధునాతన మారణాయుధాలు, నగదు వంటి వాటిని సరిహద్దులను దాటించి ఉగ్రకార్యకలాపాలకు వినియోగించినట్లు హోం మంత్రి వివరించారు.

## 'నజీమ్.. ఇతనే నా ఫ్రెండ్'
### జమ్మూకాశ్మీర్ పర్యటనలో సెల్ఫీ దిగిన ప్రధాని మోడీ

**శ్రీనగర్, మార్చి 7:** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత తొలిసారి జమ్మూ కశ్మీర్‌లో ప్రధాని పర్యటించడం విశేషం.ఈ క్రమం లోనే జమ్మూకశ్మీర్‌లో వికసిత్ భారత్ కార్యక్ర మంలో భాగంగా శ్రీనగర్‌లోని బక్షి స్టేడియంలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ప్రధాని మోడీ ముచ్చటించారు. ఈ సందర్భంగానే నజీమ్ అనే స్థానికుడితో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లా డారు. ఆ సమయంలోనే ఒక సెల్ఫీ కావాలని నజీమ్ ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేయగా అందుకు అంగీకరించిన మోడీ సెల్ఫీ తీసుకున్నారు. ఆ సెల్ఫీని ట్విటర్‌లో పోస్ట్ చేసిన ప్రధాని మోడీ 'నా స్నేహితుడు నజీమ్‌తో ఇది ఒక మరపురాని సెల్ఫీ. అతను చేస్తున్న మంచిపనికి నేను ముగ్ధుడిని అయ్యాను. శ్రీనగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో నజీమ్ నన్ను సెల్ఫీ అడి గాడు. అతడిని కలవడం చాలా ఆనందంగా ఉంది. అతని భవిష్యత్ ప్రయత్నాలకు నా తరఫున శుభాకాంక్షలు' అని ట్వీట్ చేశారు.

# జెలెన్‌స్కీ, గ్రీక్ పిఎంకు తప్పిన ముప్పు



### రష్యా క్షిపణి దాడిలో ఐదుగురు మృత్యువాత

**ఒడెస్సా (ఉక్రెయిన్), మార్చి 7:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, గ్రీక్ ప్రధానమంత్రి కిరియాకోస్ మిత్సటాకోస్ ప్రాణాంతక దాడి నుంచి తప్పించుకొన్నట్లు తెలుస్తోంది. రష్యా ప్రయోగించిన ఓ క్షిపణి వారి కాన్వాయ్‌కు కేవలం 500 మీటర్ల దూరంలో పడింది. ఈ ఘటన నల్ల సముద్ర తీరంలోని ఒడెస్సా నగరంలో చోటుచేసుకుంది. ఉక్రెయిన్ పర్యటనకు వచ్చిన కిరియాకోస్‌తో కలిసి జెలెన్‌స్కీ నగర సందర్శనకు బయల్దేరిన సమయంలో ఈ ఘటన జరిగింది. పేలుడు జరిగిన ప్రదేశం నుంచి పుట్టగొడుగు ఆకారంలో భారీగా పొగ పైకి ఎగసిపడటాన్ని ప్రత్యక్ష సాక్షులు వీక్షించారు. ఈ దాడిలో ఐదుగురు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారని ఉక్రెయిన్ నౌకాదళ ప్రతినిధి వెల్లడించారు.

రెండేళ్లుగా జెలెన్‌స్కీ యుద్ధ క్షేత్రాల్లోని సైనికులను ఉత్సాహపరిచేందుకు పర్యటనలు చేస్తున్నారు. ఆయనతోపాటు పలువురు ప్రపంచ నాయకులను కూడా తీసుకెళుతున్నారు. కానీ, బుధవారం నాటో సభ్యదేశమైన గ్రీక్ ప్రధాని ఉండగానే ఈ దాడి జరగడం గమనార్హం. ఇది ఏమాత్రం విజయవంతమైనా యుద్ధం ఊహకందనంత తీవ్రమయ్యేది.

ఈ దాడి ఘటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. 'నేను ఈరోజు దాడిని చూశారు. మనం ఎలాంటి వారిని ఎదుర్కొంటున్నామో మీరు తెలుసుకోవచ్చు. ఆ దాడిలో కొందరు మరణించారని తెలిసింది. మరింత సమాచారం రావాల్సి ఉంది. మేము ఆత్మరక్షణ చర్యలు చేపట్టడం అన్నింటికంటే అత్యంత కీలకం. అందుకు గగనతల రక్షణ వ్యవస్థ అవసరం' అని పేర్కొన్నారు. యుద్ధం కారణంగా జరిగిన నష్టాన్ని గ్రీకు ప్రధానికి చూపించారు. మరోవైపు ఈ దాడిని రష్యా రక్షణ శాఖ ధ్రువీకరించింది. తాము ఒడెస్సాలోని ఓ హ్యాంగర్‌ను అత్యంత కచ్చితత్వంతో లక్ష్యంగా చేసుకొన్నట్లు వెల్లడించింది. అక్కడ ఉక్రెయిన్ దళాలు సముద్ర డ్రోన్లను సిద్ధం చేస్తున్నాయని తెలిపింది. ఈ దాడి విజయవంతమైందని పేర్కొంది. కానీ, ఈ ప్రకటనలో జెలెన్‌స్కీ పేరును ఎక్కడా ప్రస్తావించలేదు.

# రష్యా ఉగ్రవాదుల జాబితాలో చెస్ దిగ్గజం



### గ్యారీ కాస్పారోవ్ పేరును చేర్చిన మాస్కో

**మాస్కో:** రష్యాలో అధ్యక్షుడు పుతిన్ విమర్శకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సిందే. వారిపై ఆంక్షలు ప్రాణాంతక దాడులు కోకొల్లలుగా జరుగుతాయి. తాజాగా చెస్ దిగ్గజం గ్యారీ కాస్పరోవ్‌పై ఆదేశం కఠిన ఆంక్షలుప్రకటించింది. ఆయనను ఉగ్రవాదులు, అతివాదులు జాబితాలో చేర్చింది. 60 ఏళ్ల కాస్పరోవ్ చదరంగంలో అనేకమార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచారు. ఆయన రాజకీయంగా తన అభిప్రాయాలను బలంగా వినిపిస్తుంటారు. పుతిన్ విధానాలను ఎండగడుతుంటారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను పలుమార్లు ఖండించారు. ఈ క్రమంలో రోస్‌ఫిన్‌మానిటరింగ్ అంటే రష్యా ఆర్థిక పర్యవేక్షణా సంస్థ కొత్తగా ఉగ్రవాదుల జాబితాను విడుదలచేసింది. దానిలో గ్యారీ కాస్పరోవ్‌పేరును చేర్చింది. అందుకు దారితీసిన కారణాలు మాత్రం వివరించలేదు. ఈ జాబితాలోని వ్యక్తుల బ్యాంకు లావాదేవీలపై ఆంక్షలు ఉంటాయి. వారి ఖాతాలను ఉపయోగించాలనుకున్న ప్రతిసారి అధికారుల అనుమతి తీసుకోవాలి. అణిచివేతకు భయపడి 2014లోనే ఆయన దేశం విడిచి వెళ్లిపోయారు. దశాబ్ద కాలంగా అమెరికాలో ఉంటున్నారు.

2022లో రష్యా న్యాయశాఖ ఆయనపై విదేశీ ఏజెంట్ అనే ముద్రవేసింది. కాస్పరోవ్ పట్ల అనుసరించిన వైఖరిని మానవహక్కుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రత్యర్థుల అణిచివేతకు ఈ ఆంక్షలను ఆయుధంగా ఉపయోగిస్తోందని ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఇదిలా ఉంటే ఇటీవలే ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీ మరణం పలు అనుమానాలను పెంచిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ పార్టీని వెంటాడుతున్న ఓటమి భయం
## అందుకే అమేథి అభ్యర్థిని ప్రకటించలేదు: కేంద్ర మంత్రి స్మృతి ఇరాని

**అమేథి, మార్చి 7:** ఓటమి భయం వెంటాడుతున్నందువల్లనే కాంగ్రెస్ పార్టీకి అమేథీలో పోటీచేసే అభ్యర్థిని ప్రకటించలేకపోతున్నదని కేంద్రమంత్రి స్మృతి ఇరాని అన్నారు. ఇప్పటికీ తనపై కాంగ్రెస్‌నుంచి ఎవరు పోటీచేస్తున్నారన్నది తెలియదని, దీన్నిబట్టి ఓటమి భయం ఆ పార్టీని వెంటాడుతోందని అర్థం అవుతోందని పేర్కొన్నారు. ఇదే అమేథి ప్రజల శక్తి అని ఆమె పేర్కొన్నారు. అమేథినుంచి తనపై ఎంతో నమ్మకంతో గెలిపించారని, తనపై నమ్మకంతోనే బిజెపి తనకు మళ్లీ టికెట్ ఇచ్చిందని, అందుకు అనుగుణంగానే అమేథిప్రజలకు కట్టుబడి అభివృద్ధి, నిత్యసేవలు అందిస్తానన్నారు. నియోజకవర్గంలో సుమారు 281 ప్రాజెక్టులకు ఆమె ప్రారంభోత్సవాలు, భూమిపూజలు నిర్వహించారు.



ఈసందర్భంగా మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీకి అమేథిలో అభ్యర్థినిప్రకటించే ధైర్యం లేదన్నారు. అయితే అంతకుముందు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రదీప్ సింఘాల్ మాట్లాడుతూ తమ పార్టీ నేత రాహుల్ గాంధీ ఈసారి అమేథినుంచి పోటీ చేస్తారని, త్వరలోనే ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ ప్రకటిస్తుందని అన్నారు. అమేథినుంచి రాహుల్‌గాంధీ 2002 నుంచి 2019వరకూ ప్రాతినిధ్యం వహించారు. 2019 ఎన్నికల్లో కేంద్ర మంత్రి స్మృతి ఇరాని చేతిలో ఓటమి పాలయ్యారు.

2014లో అమేథి రాజకీయాల్లోకి వచ్చానని, పెట్టుబడిదారుల పెత్తనంవల్లనే కుటుంబ పాలకుల చేతుల్లో ఓటమి చవిచూసాన న్నారు. అయినా కూడా నియోజకవర్గప్రజలకు సేవలందించానని, బిజెపి మళ్లీ తనకు 2019లో అవకాశం ఇచ్చిందని, అమేథి ప్రజలు తనను విశ్వసించి గెలిపించారన్నారు.గత ఏడాది నిర్వహించిన ఎంపి యూత్ క్రీడాపోటీల్లో సుమారు 1.11 లక్షలమంది పాల్గొన్నారన్నారు. ఈసారి కూడా మహిళలు, బాలికలకు నిర్వహించా మని, 1.30 లక్షల మందికిపైగా పాల్గొన్నారన్నారు.

## ఇంటి పని చేయాలని భార్యను కోరడం క్రూరత్వం కాదు: ఢిల్లీ హైకోర్టు



**న్యూఢిల్లీ, మార్చి 7:** భార్యను ఇంటి పనులు చేయమని భర్త కోరడం క్రూరత్వం కాదని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. బాధ్యతలను పంచుకోవడమే వైవాహిక బంధమని పేర్కొంది. తల్లిదండ్రులను విడిచి భార్యతో ఉండలేనని ఓ వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఆ దంపతులకు విడాకులు మంజూరుచేసింది. వివరాల్లోకి వెళితే, ఇంటి పని చేయమని అడగడంతో తన భార్య క్రూరంగా ప్రవర్తిస్తోందని ఓ వ్యక్తి ఆరోపిస్తూ, ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. వృద్ధాప్యంలో ఉన్న తన తల్లిదండ్రులను విడిచి వేరు కాపురం పెట్టాలని వేధిస్తున్నట్లు పేర్కొన్నాడు.

ఈ కారణాలతో విడాకులు మంజూరు చేయాల్సిందిగా కోరాడు. కేసును పరిశీలించిన న్యాయస్థానం విడాకులు మంజూరుకు నిరాకరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సదరు వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. దానిపై విచారించిన న్యాయస్థానం వివాహితకు ఇంటి పనులు చేయమని భర్త కోరడం తప్పుకాదంటూ సమర్థించింది. దంపతులు బాధ్యతలను పంచుకోవడమే వివాహబంధమని గుర్తుచేసింది. స్త్రీ తన కుటుంబానికి చేసే సేవను ఆప్యాయతగా పరిగణించింది. అది సాయంతో సమానం కాదని పేర్కొంది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వదలి రమ్మని భర్తను కోరడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. నిస్సహాయ స్థితిలో ఉన్న వారి బాగోగులను చూసుకోవాల్సిన నైతిక విలువలను కుమారుడు పాటించాల్సిందేనని జస్టిస్ సురేశ్ కుమార్ కైత్ ధర్మాసనం పేర్కొంది.



# బెంగళూరులో తీవ్రమైన నీటి ఎద్దడి

**బెంగళూరు,మార్చి7:** కర్ణాటక రాజధాని బెంగళూరులో తాగునీటి సంక్షోభం తీవ్రస్థాయికి చేరుకుంది. కనీసం అవసరమైన నీటికోసం స్థానికులు వాటర్ ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు. దీంతో ఇదే అదనుగా కొందరు సొమ్ము చేసుకుంటూ నిలువుదోపిడీకి పాల్పడుతున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో తాగునీటి సంక్షోభం తీవ్రస్థాయికి చేరుకుంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో బోర్‌వెల్స్ ఎండిపోవడంతో తీవ్రమైన నీటి సంక్షోభం నెలకొంది. మార్చిలోనే నీటి కష్టాలు మొదలవడంతో నగరవాసులు అల్లాడిపోతున్నారు. దీంతో ఇదే అదనుగా కొందరు సొమ్ము చేసుకుంటూ నిలువుదోపిడీకి పాల్పడుతున్నారు.అనేక ప్రైవేటు వాటర్ ట్యాంకర్లు నీటి పంపిణీ కోసం నివాసితుల నుంచి విపరీతంగా ఛార్జ్ చేస్తున్నారు. గతంలో రూ. 600 ఉన్న నీటి ట్యాంకర్ ధరను అమాంతం రూ. 2వేలకు పెంచేశారు. కొన్నిప్రాంతాల్లో అయితే రూ.3వేలు కూడా వసూలు చేస్తున్నారు. ప్రైవేటు వాటర్ ట్యాంకర్స్ దోపిడీతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు.ఈ నేపథ్యంలోను ట్యాంకర్ల దోపిడీకి చెక్‌పెట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ట్యాంకర్లకు కచ్చితమైన ధరను నిర్ణయించింది. బెంగళూరు నగరానికి నీటిని సరఫరా చేసేందుకు దాదాపు 200 ప్రైవేటు ట్యాంకర్లను కాంట్రాక్ట్ ప్రాతిపదికను నియమించింది. బీఎండబ్ల్యూఎస్ఎస్‌బీ విజ్ఞప్తి మేరకు బెంగళూరు నగర జిల్లా కలెక్టర్ ట్యాంకర్ల రేట్లను ప్రామాణికం చేశారు. ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ ఆపరేటర్లు రవాణా చేసే నీటి పరిణామం, ప్రయాణించిన దూరం ఆధారంగా ధరలను నిర్ణయించారు. కొత్త నిబంధనల ప్రకారం .. 5కిలోమీటర్ల పరిధి దూరానికి 6వేల లీటర్ల నీటి ట్యాంకర్ ధర రూ.600గా నిర్ణయించారు. అదే విధంగా 8వేల లీటర్ల ట్యాంకర్‌కు రూ.700, 12వేల లీటర్ల ట్యాంకర్లకు రూ.1,000గా నిర్ణయించారు. 5 కిలీమీటర్ల మించి ప్రయాణిస్తే దూరానికి అనుగుణంగా రేట్లు పెరుగుతూ వస్తాయి.

# ఎనిమిది శాతానికి భారత్ జిడిపి వృద్ధి:ఆర్బీఐ గవర్నర్



**న్యూఢిల్లీ, మార్చి 7:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ జిడిపి ఎనిమిది శాతానికి చేరుకోవచ్చని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ పేర్కొన్నారు. ప్రభుత్వం రెండోసారి వేసిన ముందస్తు అంచనాలపరంగా చూపించిన7.6శాతంకంటే వేగంగా వృద్ధిచెందుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధిరేటు 7.6 శాతంకంటే ఎనిమిది శాతానికిచేరుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థికవ్యవస్థ ఏడుశాతం చొప్పున వృద్ధిచెందుతుందని ఆర్బీఐ గవర్నర్ చెప్పారు. 2024లో జనవరిలో ద్రవ్యోల్బణ రేటు 5.1శాతానికి తగ్గినప్పటికీ ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయని ఆర్బీఐ గవర్నర్ చెప్పారు. ప్రపంచ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు కొనసాగుతున్నాయని, సరఫరా గొలుసు వ్యవస్థకూడా సవాలుగా మారిందని ఆహారపదార్థాల ధరలుకూడా ఆందోళన కలిగి స్తున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం రేటు 5.1శాతానికి తగ్గిందని, అయితే ఇది ఆర్బీఐ లక్ష్యం నాలుగుశాతానికి ఇంకా 110 బేసిస్ పాయింట్ల దూరంలో ఉందన్నారు. ద్రవ్యోల్బణ రేటును నాలుగుశాతానికి తీసుకురావడమే ఆర్బీఐ లక్ష్యమని తెలిపారు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై తీసుకున్న చర్యపై వచ్చిన విమర్శలపై ఆర్బీఐ గవర్నర్ స్పందించారు. ఆర్బీఐ చర్యనియంత్రిత సంస్థకు వ్యతిరేకంగా ఉందని ఏ ఫిన్‌టెక్ కంపెనీకి వ్యతిరేకంగా లేదని అన్నారు. కేవలం 15శాతం మంది మాత్రమే తమతమ ఖాతాలను పేటిమ్ యాప్‌తో లింక్ చేసుకున్నారని, వారికి ఈనెల 15వ తేదీవరకూ ఇచ్చిన గడువు సరిపోతుందన్నారు. 85శాతం మంది కస్టమర్లు తమ ఇతర బ్యాంకు ఖాతాలు కూడా లింక్‌చేసుకున్నందున వారిఖాతల్లో సొమ్ముకు ఎలాంటి భయం లేదన్నారు. వారి చెల్లింపులు కూడా ఎలాంటి ప్రభావం లేకుండా జరుగుతాయన్నారు. కేవలం 15నుంచి 20 శాతం కేవలం పేటిఎం బ్యాంకుతో మాత్రమే లింక్‌చేసుకున్నారని, అలాంటి వారికి మాత్రమే ఈ గడువు ఇచ్చామన్నారు. కక్షసాధింపు చర్యకాదని, నియంత్రిత చర్యమాత్రమేనన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఐదు హామీలు
## యువత, స్టార్టప్, సామాజిక భద్రత పథకాలపై రాహుల్ ప్రకటన

**న్యూఢిల్లీ, మార్చి 7:** దేశంలోయువతను పట్టిపీడిస్తున్న సమస్యలను పరిష్కరించేందుకుగాను ఎఐసిసి నాయకుడు ఎంపి రాహుల్ గాంధీ ఐదు హామీలు ప్రకటించారు. ఉపాధి కల్పన, శిక్షణ, స్టైఫండ్, స్టార్టప్‌నిధులు వంటివి రాహుల్ ప్రకటించిన ఐదు హామీల్లో ఉన్నాయి. ప్రతి పట్టభద్రుడు, డిప్లొమా హోల్డర్ 25 ఏళ్లలోపు వారికి ఉద్యోగం గ్యారంటీ అని ప్రకటించారు. అంతేకాకుండా ఉద్యోగార్థులైన యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కాలంలో లక్ష రూపాయలు ఏడాది కాలానికిగాను ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోని అందరు యువతకు అప్రెంటిస్‌షిఫ్ అవకాశాలు కల్పిస్తుందని రాజస్థాన్‌లోని బన్సావరా జోడోయాత్రలో ప్రకటించారు. గ్రాడ్యుయేట్లు, డిప్లొమా హోల్డర్లకు ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు ఈ శిక్షణ ఉపకరిస్తుందన్నారు. పనిచేస్తున్న ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులకు కూడా ఈ శిక్షణ అందుతుందన్నారు. ఈ అప్రంటిస్ షిప్‌లో ఏడాదికాలం కొనసాగుతారని, లక్షరూపాయలు కూడా ఈ శిక్షణ కాలంలో ఇస్తారన్నారు. ప్రభుత్వశాఖల్లో దేశవ్యాప్తంగా 30 లక్షల ఖాళీలున్నాయని, అధికారంలోనికి రాగానే ప్రాధాన్యతాక్రమంలో 30 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎలాంటి పేపర్ లీకేజిలు ఉండవని కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. స్టార్టప్‌లకు నిధులు, అసంఘటిత రంగ కార్మికులకు సామాజికభద్రత సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఇందుకోసం ఐదువేల కోట్లతో స్టార్టప్ నిధిని ఏర్పాటుచేస్తామన్నారు. చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించాలనుకుంటున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎంతోఅనువుగా ఉంటుం దన్నారు. అంతేకాకుండా ప్రతిజిల్లాలోను కూడా ఇలాంటి స్టార్టప్‌లనుప్రోత్సహిస్తామని చెప్పారు.

# పాత మిత్రుల వైపు బిజెపి చూపు
### 15 యేళ్ల తర్వాత ఎన్డీఎలోకి బిజెడి?

**భువనేశ్వర్, మార్చి 7:** సార్వత్రిక ఎన్నికలకు ముందు పాత మిత్రులు మళ్లీ చేతులు కలుపుతారా? బిజెపితో బిజెడి కలిసి పనిచేస్తుందా? అన్న ప్రశ్నకు అవుననే సమాధానం వస్తోంది. ఢిల్లీ, ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లలో ఇరు పార్టీల అగ్రనేతలు వేర్వేరుగా నిర్వహించిన చర్చలు ఈ అనుమానాలకు బలం చేకూర్చాయి. పదిహేనేళ్ల కిందట ఎన్డీఎ నుంచి బిజెడి బయటకొచ్చింది. దాదాపు 11 యేళ్లు ఎన్డీయేలో కొనసాగిన నవీన్ పట్నాయక్ 2009లో గుడ్‌బై చెప్పారు. అయితే మళ్లీ ఆయన ఎన్డీయేలో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలిచ్చారు. రెండు రోజుల కిందట ప్రధాని మోడీ ఒడిశా పర్యటనకొచ్చారు. ఈ సమయంలో సిఎం నవీన్ పట్నాయక్‌తో వేదికపై ఆహ్లాదంగా ముచ్చటించారు. అనంతరం ఆయన ఢిల్లీకి ప్రయాణమైన కొద్ది గంటల తర్వాత నవీన్ నివాస్ నుంచి సీనియర్ నేతలకు పిలుపు అందింది. 21 మంది నాయకులతో సిఎం రెండున్నర గంటల పాటు ఏకాంతంగా చర్చలునిర్వహించారు. మరోవైపు రాష్ట్ర బిజెపి అగ్రనేతలంతా ఢిల్లీకి రావలని జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఆదేశించారు. అక్కడ కేంద్ర కార్యాలంలో ఒడిశాలో ఎన్నికలను ఎదుర్కొనే విషయమై చర్చించారు. హోంమంత్రి అమిత్‌షా, ఒడిశాకు చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్ సామల్ తదితర నాయకులు ఇందులో పాల్గొన్నారు. బిజెపి సీనియర్ నేత, సుందరగఢ్ ఎంపి జోయల్ ఓరం విలేకరులతో మాట్లాడుతూ ఒడిశా రాయకీయాలపై కూలంకశంగా చర్చజరిగిందని, సీట్ల సర్దుబాటుపై మాట్లాడుకున్నా మని వెల్లడించారు. మరోవైపు, బిజెడి ఉపాధ్యాక్షుడు దేవీ ప్రసాద్ మిశ్రా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. రాష్ట్రహితం, ప్రయోజనాలు ధ్యేయంగా పార్టీ అధినేత, నేతలతో మాట్లాడారన్నారు. మరో పన్నెండేళ్లలో స్వతంత్ర ఒడిశా వందేళ్ల వేడుకలు జరుపుకోనుందని అప్పటికి రాష్ట్రానికి చేయాల్సిందెంతో ఉన్నందున పొత్తులు, సీట్ల సర్దుబాటుపై చర్చలు జరిగాయని చెప్పారు. వివరాలు త్వరలో అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ అధికారికంగా ప్రకటిస్తారన్నారు.

ఒడిశాలో మొత్తం 147అసెంబ్లీ, 21 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికలతో పాటే ఒడిశా అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. గత ఎన్ని కల్లో బిజెడి 12, బిజెపి 8 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించాయి. ఒకవేళ, పొత్తు పొడిస్తే ఎక్కువ పార్లమెంట్ స్థానాల్లో బిజెపి, అసెంబ్లీ స్థానాల్లో బిజెడి పోటీ చేస్తుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# సామాజిక న్యాయం కోసం దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

### భారత్ జోడో న్యాయయాత్ర మారథాన్

### పోస్టర్ ఆవిష్కరించిన సిఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 7,ప్రభాత వార్త:** దేశంలో సామాజిక న్యాయం జరగాలంటే ప్రజలంతా సుఖ సంతోషాలతో నిర్భయంగా ఉండాలంటే కాంగ్రెస్ పాలన ఢిల్లీరావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో గురువారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే భారత్ జోడో న్యాయ్‌యాత్ర మారథాన్ పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మార్చి10 ఆదివారం ఉదయం 6:00గంటలకు కృష్ణకాంత్ పార్క్‌క నుంచి యూసుఫ్‌గూడ వరకు మారథన్ జరుగుతుందని తెలిపారు. ప్రజలు అందరు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని సామాజికన్యాయం కోసం ప్రతి ఒక్క అడుగుతో మద్దతు పలుకాలని ఆయన కోరారు.ఇండియా కూటమి దేశంలో అధికారంలోకిరావడం ఖాయమని రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. యూత్‌కాంగ్రెస్ స్పోర్ట్స్ చైర్మన్ మహ్మద్ అసదుద్దీన్ నాయకత్వంలో ఈ ర్యాలీ జరగుతుంది. శివసేనారెడ్డి ముఖ్యమంత్రిని కూడా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు.

# త్వరలోనే ఆర్టీసిలో ఉద్యోగ నియామకాలు

### ఉద్యోగుల సలహాలు, సూచనలు స్వీకరిస్తాం

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 7, ప్రభాతవార్త:** త్వరలోనే ఆర్టీసిలో ఉద్యోగ నియామకాలు చేపడుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీసి ఉద్యోగుల పిఆర్‌సిపై త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, 2017, 2021 పిఆర్‌సి పెండింగ్ బిల్స్‌పై చర్చిస్తున్నామని, త్వరలోనే సానుకూలంగా నిర్ణయం తీసుకుం టామన్నారు. గురువారం నగరంలోని బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో 'గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్'తో పాటు మేడారం జాతరలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఉద్యోగులకు, దసరా లక్కీడ్రా విజేతలకు అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. మహాలక్ష్మి పథకం అమలుకు ముందు ప్రథమ, ద్వితీయ, తృతీయ రీజియన్‌లుగా కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్ ఎంపిక కాగా, పథకం అమలు తర్వాత ప్రథమ, ద్వితీయ, తృతీయ రీజియన్‌లుగా హైదరాబాద్, సికిందరాబాద్, వరంగల్ ఎంపిక చేశారు. ఆర్టీసి ఎండి విసి సజ్జన్నార్‌తో కలిసి 157 మంది ఉత్తమ ఉద్యోగులకు అవార్డులను అందించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్రానికి పునాది ఆర్టీసి అని, ఈ సంస్థ ఉద్యోగులు మేడారం జాతర కోసం చాలా కష్టపడ్డారని ప్రశంసించారు. ఆర్టీసిలో సీసీఎస్, పిఎఫ్, ఇతర పెండింగ్ విషయాలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసి ఎండి వీసీ.సజ్జన్నార్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని, మేడారం జాతరలో తమ సంస్థ అధికారులు, సిబ్బంది అత్యుత్తమ సేవలను అందించారని,భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలనే ఉద్దేశ్యంతో కొందరు డ్రైవర్లు భోజనం కూడా చేయకుండా విధులు నిర్వహించారని ప్రశంసించారు.



'గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్'లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆర్టీసి ఉద్యోగులకు అవార్డులను ప్రదానం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో ఆర్టీసి ఎండి విసి సజ్జనార్ తదితరులు

# తెలంగాణ ఆత్మగౌరవానికి బ్రాండ్ అంబాసిడర్ రేవంత్‌రెడ్డి

### మా మధ్య పుల్లలు పెడుతున్న బిఆర్ఎస్ నేతలు : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్,మార్చి7,ప్రభాతవార్త:** తెలంగాణ ఆత్మగౌరవంకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్రాండ్ అంబసిడర్ అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కొనియాడారు. గాంధీభవన్‌లో గురువారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఎవరెవరు సిద్దాంతాలు రాద్ధాంతాలు పక్కనపెట్టి ఒక్కటైనా సిఎం రేవంత్‌రెడ్డిని కదిలించలేదరని ఏమీ చేయరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రేవంత్‌రెడ్డి మొగోడు, సీతక్క ఆడ బిడ్డలకు ప్రతీక సీతక్క అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పోర్టుపోలియో నిర్వహిస్తున్నారని ఆయన గుర్తుచేశారు.బిఆర్ఎస్ నేతలు మా మధ్య పుల్లలు పెడుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదన చెందారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కమీషన్‌లో కేంద్రానికి వాటా ఉందని ఆయన ఆరోపించారు. కేసిఆర్ అవినీతిని ప్రోత్సహించింది బిజెపి అని జీవన్‌రెడ్డి ఆపాదించారు. కెసిఆర్ అవినీతి కప్పిపుచ్చుకొనేందుకు మోడీతో సఖ్యతగా ఉండేవాడని టిజెఆర్ విమర్శించారు. ఉత్తర తెలంగాణ చిరకాల కాంక్షను సాకారం చేసే దీక్షలో రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆయన చెప్పారు. వైట్ రేషన్‌కార్డు ఉంటే 200 యూనిట్లు మించినా ఉచిత కరెంటు ఇస్తామని తెలిపారు.

# కారు, కాంగ్రెస్ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి

### మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** కారు, కాంగ్రెస్ కుట్రలను ప్రజలు తిప్పకొట్టాలని మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు. వచ్చే పార్లమెంటు ఎఇన్నకల్లో చేవెళ్ల పార్లమెంటు నుంచి గత 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న పట్నం, పటోళ్ల కుటుంబాలను ఈ ప్రాంతం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇరు కుటుంబాలు వేరువేరు పార్టీలో ఉంటూ వాళ్ల స్వలాభం కోసం ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారన్నారు. మోడి కలలు కంటున్న 2047 వికసిత్ భారత్ కోసం ప్రతి ఒక్కడు కూడా కమలం గుర్తు మీద ఓటు వేసి చేవెళ్ల పార్లమెంటు సీటను ప్రధాని మోడికి కానుకగా ఇద్దామన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు, కొలన్ శంకర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వినర్ దేవేందర్‌రెడ్డి, సుదర్శన్‌తో పాటు పలువురు పలువురు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పెరిగిన ధరల ప్రకారం మెస్‌చార్జీలు పెంచాలి

### వంటావార్పు నిర్వహించిన విద్యార్థులు

### సంక్షేమభవన్ ముట్టడి కార్యక్రమంలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (మెహిదీపట్నం), మార్చి 7, ప్రభాతవార్త :** పెరిగిన ధరాల ప్రకారం విద్యార్థుల మెష్‌చార్జీలు, స్కాలర్ షిప్‌లు పెంచాలని బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల జీతాలు పెంచుతారు కానీ విద్యార్థుల మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచరా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోని 8 లక్షల మంది కాలేజీ- గురుకుల హాస్టల్, పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలనీ కోరుతూ గురువారం మాసబ్ ట్యాంక్‌లోని సంక్షేమభవన్ ముందు ధర్నా నిర్వహించి, వంటావార్పు చేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ..ఆరు సం వత్సరాల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లు నేటి వరకు కొనసాగు తుండడం సిగ్గు చేటన్నారు. ఇటీవల కాలంలో నిత్యవసర ధరలు రెండు, మూడు రెట్లు పెరిగినా హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు మాత్రం పెంచడం లేదన్నారు. చాలీచాలని మెస్‌చార్జీలతో నాసిరకం ఆహారం విద్యార్థులకు పెట్టడంతో పాటు గుడ్లు, పండ్లు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల జీతాలు రెండు,మూడుసార్లు పెంచడంతో పాటు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీ జీతాలు పెంచుతారు కానీ విద్యార్థుల మెస్‌చార్జీలు ఎందుకు పెంచడం లేదన్నారు. రెండు సంవత్సరాలుగా ఫీజు బకాయిలు 3,500 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే వాటిని విడుదల చేయడంతో పాటు ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.20 వేలు పెంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ ధార్నలో బి.సి సంక్షేమ సంఘం జాతీయ నాకులు గుజ్జ కృష్ణ, రాష్ట్ర నేతలు సుధాకర్, బర్క కృష్ణ, నీల వెంకటేష్, అనంతయ్య, రఘుపతి, సందగోపాల్, జయంతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమభవన్ ముందు వంటావార్పు, ధర్నాలో పాల్గొన్న ఎంపి ఆర్.కృష్ణయ్య

# ఉద్యానవనం సద్వినియోగం చేసుకోవాలి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 7, ప్రభాతవార్త:** కంటోన్మెంట్ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో రూ.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఉద్యానవనంను కంటోన్మెంట్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి తెలిపారు.

గురువారం కంటోన్మెంట్ 5వ వార్డు మహేంద్రహిల్స్‌లోని త్రిమూర్తి కాలనీ, ధనలక్ష్మి సొసైటీ కాలనీల్లో 2 ఎకరాల విస్తీర్ణంలో రూ.5 కోట్ల వ యయంతో ఏర్పాటు చేసిన ఉద్యానవనంను ఆయన ప్రారంభించారు. ఈ ఉద్యానవనంలో బుద్ధ విగ్రహం, చిన్న పిల్లల పార్కు, ఓపెన్ జిమ్, స్కేటింగ్ గ్రౌండ్, వాటర్ పౌంటేన్లను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమ శంకర్, బోర్డు సిఈఓ డి.మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ, బిజెపి నాయకులు ఎన్.శ్రీగణేష్, శ్యామ్ సుందర్ గౌడ్, బి.ఎన్.శ్రీనివాస్, పరశరామ్, మల్కా కొమురయ్య, బానుక మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు వేయిస్తంబాల గుడి భక్తులకు అంకితం**

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** కాకతీయుల కళావైభవానికి ప్రతీక అయిన వేయి స్తంబాల గుడి పునరుద్దరణ పూర్తయిన నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం ఉదయం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గుడిని భక్తులకు అంకితం చేయనున్నారు. రాష్ట్రంలో సాంస్కృతిక, పర్యాటక కేంద్రాలకు ప్రాధాన్యత కల్పిస్తూనే వేయి స్తంబాల గుడి పునరుద్ధరణకు కృషి చేశారు. తమిళనాడు నుంచి ఆలయ నిర్మాణంతో అనుభవం ఉన్న కళాకారులను తీసుకుని వచ్చి అవసరమైన నిధులను విడుదల చేసి నిరంతరం పర్యవేక్షించిన కారణంగా రేండేళ్లుగా పనులు వేగవంతమై పునరుద్ధరణ పూర్తయింది.

**సమ్మక్క-సారలమ్మ గిరిజన వర్సిటీ తాత్కాలిక క్యాంపస్ నేడు ప్రారంభించనున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

ప్రధానమంత్రి నరేంద్రమోడి చేతుల మీదుగా శంకుస్థాపన జరుపుకున్న ములుగులో ఏర్పాటు చేస్తున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి క్లాసులు ప్రారంభించే దిశగా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది. కొత్త క్యాంపస్ నిర్మాణ పనులు, తాత్కాలిక భవనంలో యూనివర్సిటీ కార్యకలపాలను పర్యవేక్షించడానికి ఓఎస్‌డిని కూడా నియమించారు. ఈ నేపథ్యంలో తాత్కాలిక భవనాన్ని మార్చి 8న ములుగు సమీపంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించనున్నారు.



మహేంద్రహిల్స్‌లో రూ.5 కోట్లతో ఏర్పాటు చేసిన ఉద్యానవనాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు



# మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఒబెదుల్లా బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 7,ప్రభాతవార్త:** రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఒబెదుల్లా కొత్వాల్ హజ్‌హజ్‌లో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఒబెదుల్లాకు ఎక్సైజ్ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కూడా ఒబెదుల్లాకు శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి వర్కింగ్‌ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టసభల్లో అవకాశం దక్కని పార్టీ కార్యకర్తలను వివిధ మార్గాల్లో ప్రజాసేవలో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు.

**లీగల్‌సెల్ కోఆర్డినేటర్‌గా దామోదర్‌రెడ్డి**

టిఎస్, ఎపి లీగల్ సెల్ కోఆర్డినేటర్‌గా దామోదర్‌రెడ్డిని నియమించారు. జాతీయ కాంగ్రెస్ లీగల్‌సెల్ కార్యదర్శి విపుల్ మహేశ్వరి ఎఐసిసి లీగల్ సెల్ కోఆర్డినేటర్‌గా దామోదర్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఆయన ఆధ్వర్యంలోనే లీగల్ సెల్ వ్యవహారాలు నిర్వహించబడుతాయని తెలిపారు.

# కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం

### ఇప్పటికే పలు గ్యారంటీల అమలు

### 11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం

### అందోలులో రూ.138 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన: మంత్రి దామోదర రాజనర్సింహ



జోగిపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**జోగిపేట, మార్చి 7, ప్రభాతవార్త:** ఇచ్చినమాట నిలబెట్టుకునే దిశగా తమ ప్రభుత్వం పనితీరు ఉంటుందని, అందులో భాగంగానే వందరోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వైద్య ఆరోగ్య శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం అందోలు మండలంలో రూ.138 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జోగిపేటలోని మల్లన్నగండిలో ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో పాల్గొన్న మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొట్టమొదటగా మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సుప్రయాణ సౌకర్యం కల్పించటంతోపాటు ఆరోగ్యశ్రీ కింద పదిలక్షల రూపాయల వరకూ వైద్య అందేలా చేశామన్నారు. తమ ప్రభుత్వం ఇలా ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ పోతుంటే బిఆర్ఎస్‌కు మింగుడుపడటం లేదని విమర్శించారు.

**గత ప్రభుత్వం హయాంలో అంతా అవినీతే..**

ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకుంటే మన బతుకులు మారుతాయని భావించినప్పటికీ అందుకు విరు ద్ధంగా గత తొమ్మిదిన్నర సంవత్సరాల పాలన కొనసాగిందని, నిర్బంధ ప్రజాస్వామ్య పాలన కొనసాగిందని మంత్రి దామోదర్ తీవ్రంగా విమర్శించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మాణం చేసిన ప్రతీ ప్రాజెక్టులో అవినీతి చోటుచేసుకోవటంతోపాటు నాణ్యతలేక ఇప్పుడు పగుళ్ళు ఏర్పడుతున్నాయని విమర్శించారు. అందోలు నియోజకవర్గంలో చదువుకున్న యువత భారీసంఖ్యలో ఉన్నారని, వారికి ఉపాధి కల్పించేదిశగా తన ప్రయత్నం ఉంటుందని మంత్రి రాజ నర్సింహ అన్నారు. అందులో భాగంగానే తమ నియోజకవర్గంలో కొన్ని పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.

**రూ.80కోట్లతో అజ్జమర్రికి వంతెన**

జోగిపేట మీదుగా 161 జాతీయ రహదారి వెళ్లటంతో సుమారు యాభైశాతం వ్యాపారం జోగిపేటలో దెబ్బతిన్నదని మంత్రి దామోదర రాజనర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో జోగిపేటకు వ్యాపారంలో పూర్వవైభవం తీసుకురావాలనే సదుద్దేశంతో అజ్జమర్రికి జోగిపేటకు మధ్య లింకు రోడ్డు ఏర్పాటుచేస్తే ఇరవై గ్రామాల ప్రజలు జోగిపేటకు ప్రతినిత్యం వచ్చే అవకాశం ఉందన్నారు. దీని నిర్మాణానికి రూ.80కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. దీనిద్వారా జోగిపేటలో వ్యాపారం పెరగనుందని అన్నారు.

# ఇంటర్ పరీక్షల్లో 13 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇంటర్ పరీక్షల్లో సోమవారం నుంచి సబ్జెక్టుల పరీక్షలు ప్రారంభం కావడంతో మాల్ ప్రాక్టీస్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. గురువారం జరిగిన పరీక్షల్లో 13 కేసులు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం గణితం పేపర్-2బి, జువాలజీ పేపర్-2, హిస్టరీ పేపర్-2 పరీక్షలు జరిగాయి. రాష్ట్రంలో గురువారం జరిగిన పరీక్షల్లో 13 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా.. వికారాబాద్‌లో 9, కరీంనగర్, ములుగు జిల్లాల్లో రెండేసి కేసులు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా తెలిపారు. 8వ రోజైన గురువారం జరిగిన పరీక్షలకు 97.70 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో జరిగిన పరీక్షలకు 3,75,157 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా వారిలో 3,66,389 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 97.70 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా .. 8768 మంది గైర్హాజరు అయ్యారు. ఇంటర్ పరీక్షల పరిశీలనకు ఇంటర్ బోర్డు నుంచి ఆసిఫాబాద్, వరంగల్, హన్మకొండ, సిరిసిల్ల, యాదాద్రి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు కార్యదర్శి తెలిపారు.

# 17 సీట్లు గెలిస్తే లక్షల కోట్లు నిధులు తీసుకొస్తాం

### లక్ష్మీదేవి అనుగ్రహం కావాలంటే కమలానికి ఓటేయాలి

### మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** తెలంగాణలో 17 ఎంపి సీట్లకు 17 ఎంపి సీట్లు గెలిపిస్తే లక్షల కోట్లు నిధులను తీసుకుని వస్తామని మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. లక్ష్మిదేవి అనుగ్రహం కావాలంటే కమలం పువ్వుగుర్తుకు ఓటేయాలని, దరిద్రాన్ని తెచ్చుకోవాలంటే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేయాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత కొద్ది రోజులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తమ చేతగానితనాన్ని ఆక్రోశంతో పరుషపదజాలంతో కెసిఆర్ కంటే మేం తక్కువ అన్నట్లుగా మాట్లాడుతున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పలు చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీల కుప్పలు చేసిందన్నారు. హామీల కుప్పలు నెరవేర్చలేక ఆక్రోషంతో ఉచిత జిఓలు ఇచ్చుకుంటూ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడొస్తదా అంటూ ఎదురుచూస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దినదిన గండంగా నడుస్తుందని, ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గర్తించాలన్నారు. కెసిఆర్ ప్రవర్తన నచ్చలేక ప్రజలు అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెద్దగా ఉన్నాయి. మొదటగా ఆరు గ్యారెంటీలు, తరువాత 60, ఆ తరువాత 360 చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల కార్డు అభయహస్త అని ఉంది, అది అభయహస్తం కాదు, తెలంగాణ ప్రజల పాలిట బస్మారుర హస్త అన్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిలలకు రూ.2500 అని చెప్పారు. అతీలేదు, గతీ లేదన్నారు. రూ.500లకే సిలిండర్ వట్టిగ్యాస్ మాత్రమే ఉందన్నారు. వ్యవసాయ కూలీలకు రూ.12వేలు కాదు, రూ.12లు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు జిఓలకే పరిమితం అయిందన్నారు. బిజెపి అంటే ఖాళీ కుండ, బిఆర్ఎస్ అంటే చిల్లులు పడిన కుండ అన్నారు. బిజెపి అంటే లంకబిందె, తెలంగాణలో 17 స్థానాల్లో బిజెపిని గెలిపించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల తరువాత కాంగ్రెస్ పరిస్థితి దిగజారిపోతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడే కరెంట్ కట్ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌వైపు చూడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాయదుర్గంలో రూ.50లక్షల హవాలా నగదు స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 7, ప్రభాతవార్త:** ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న 50 లక్షల రూపాయల హవాలా నగదును రాయదుర్గం పోలీసులు సీజ్ చేశారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ ఎత్తున నగదు ట్రాన్స్‌పోర్టు చేస్తున్నట్లు సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు, రాయదుర్గం పోలీసులు ఖాజాగూడ రహదారిపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో బుధవారం అర్థరాత్రి ఖాజాగూడ రహదారి మీద ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఇన్నోవా క్రిస్టా వాహనంలో విక్రమ్ నగేష్ అనే వ్యక్తిని గుర్తించిన పోలీసులు అనుమానంతో అతని వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. వాహనంలో రెండు బ్యాగులు లభించగా, బ్యాగుల్లో నగదును పోలీసులు గుర్తించారు. విచారణలో విక్రమ్ నాగేష్ తాను హెచ్‌పి గ్యాస్ డీలర్‌నని, సికింద్రాబాద్ నుంచి గుల్బర్గా వెళ్తున్నట్లు తెలిపాడు. నగదుకు సంబంధించిన ఆధారాలు, బిల్లులు లేకపోవడంతో పోలీసులు నగదును స్వాధీనం చేసుకొని విక్రమ్ నగేష్‌ను, ఇన్నోవా వాహనాన్ని రాయదుర్గం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో నగదును లెక్కించగా, మొత్తం 50లక్షల రూపాయలుగా తేలింది. సదరు నగదుకు సంబంధించి విక్రమ్ నగేష్ వద్ద ఎటువంటి ఆధారాలు, బిల్లులు లేకపోవడంతో పోలీసులు నగదును సీజ్ చేశారు. ఈమేరకు విక్రమ్ నగేష్ మీద కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీజ్ చేసిన నగదును ఐటి శాఖకు అప్పగిస్తామని పోలీసులు తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

# బిఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి డా.ప్రకాష్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి డా.ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత మూడు నెలలుగా తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ కింద పనిచేస్తున్న 17వేల మంది ఉద్యోగులకు జీతాలివ్వడం లేదన్నారు. నేషనల్ హెల్త్ స్కీం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఒప్పందంతో నడుస్తోందన్నారు. నిధుల్లో 60శాతం కేంద్రం, 40శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. 2022-23, 2023-24 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సాంక్షన్ చేసిందన్నారు. 2023-24 సంవత్సరాలో రూ.1480కోట్ల బడ్జెట్‌లో ఉంటే కేంద్రం రూ.888 కోట్లు, రాష్ట్రం రూ.592 కోట్లు ఇవ్వాలని, కేంద్రం రూ.540 కోట్లు విడుదల చేసిందని, రూ.347కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కమ్యూనిస్టు నాయకులకు ప్రశ్నించడమే తెలుసు కానీ పరిష్కారం చూపరన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు అధిక సీట్లు

### 100 రోజుల పాలనలో ఏముందని కాంగ్రెస్‌కు ఓటేయాలి: హరీశ్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

**నారాయణఖేడ్, మార్చి 7, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ పార్టీ ముఖ్యకార్యకర్తల, ప్రజాప్రతినిధుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ అధిక సీట్లు వస్తాయన్నారు. నారాయణఖేడ్ నియోజవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటింటికి మిషన్‌భగీరథ ద్వారా మంచినీళ్లు అం దించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. 56 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుచేసి ప్రతి తండాకు సీసీ రోడ్లు రూ.113 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా ఉందన్నారు. ఆడవారి పెళ్లి ళ్లకు తులం బంగారం, పెన్షనర్లకు రూ.4వేలు, నిరుద్యోగుల కొరకు నిరు ద్యోగభృతి ఇస్తామని మోసం చేసిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే అన్నారు. రైతులకు ఒకే సారి రూ.2 లక్షలు వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి కాలం వెళ్లదీస్తున్నారే తప్ప అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓట్లతో బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కరోనా కాలంలో ఎమ్మెల్యేలు, మంత్రులకు జీతాలు ఇవ్వకుండా రైతుల కొరకు రైతుబంధు డబ్బులు ఇచ్చి ఆదుకున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. రాబోయే పార్ల్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచేప్పాలని అన్నారు.

# తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించిన స్పీకర్



**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యోగుల సంఘం సెంట్రల్ అసోసియేషన్ రూపొందించిన డైరీని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యోగుల సంఘం రూపొందించిన 2024 డైరీని స్పీకర్ గురువారం తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ ఏ పద్మాచారి, ప్రెసిడెంట్ ఎం రవీంద్ర కుమార్, జనరల్ సెక్రెటరీ సి హరీష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. డైరీ ఆవిష్కరణలో స్పీకర్ ప్రసాద్ కుమార్‌తోపాటు తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డి సుధాకర్ హాజరయ్యారు. తెలంగాణ ఉద్యమానికి దశ, దిశ నిర్దేశం చేసిన తెలంగాణ డైరీ అని సంఘం చైర్మన్ పద్మాచారి గుర్తు చేశారు. ఈ డైరీ రాజకీయ, ఉద్యోగ, నిరుద్యోగుల డైరీ అని కొనియాడారు. ఈ డైరీ కోసం ఉద్యోగులు, ఉద్యమకారులు ప్రతి జనవరిలో ఎప్పుడొస్తుందా అని ఎదురు చూసేవారని గుర్తు చేశారు. డైరీలోని సమాచారం ప్రజలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, వ్యవసాయ దారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అక్రమ నిర్మాణాల కూల్చివేత

## అధికారులపైకి దూసుకువచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

## భారీబందోబస్తు మధ్య కూల్చివేతలను

## కొనసాగించిన ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు

**హైదరాబాద్ (దుండిగల్), మార్చి 7, ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి చెందిన ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాలలోని అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉక్కుపాదం మోపారు. చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ స్థలాలను ఆక్రమించి కళాశాలలో అక్రమంగా చేపట్టిన బహుళ అంతస్తుల నిర్మాణాల కూల్చివేతలను పోలీసు బందోబస్తు మధ్య ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు గురువారం ఉదయం మొదలుపెట్టారు. కూల్చివేతలను అడ్డుకునేందుకు కళాశాల యాజమాన్యం విఫలయత్నం చేసిన అధికారులు ఏమాత్రం తగ్గకుండా కూల్చివేతలను సాయంత్రం వరకు కొనసాగించారు.

**చిన్నదామెర చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ ఆక్రమణ**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పరిధిలోని చిన్నదామెర చెరువు పక్కన బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి చెందిన ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాల(ఎంఎల్ఆర్), మర్రిలక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాల(ఎమ్మెల్లార్‌ఐటిఎం)లు ఉన్నాయి. ఏరోనాటికల్ కళాశాలను విస్తరించడంలో భాగంగా చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ల ఆక్రమించి శాశ్వత నిర్మాణాలతో పాటు పార్కింగ్, షెడ్లు, ప్లేగ్రౌండ్స్ ఏర్పాటు చేసినట్లు పలువురు అధికారులకు ఫిర్యాదు చేయడంతోపాటు కోర్టును ఆశ్రయించారు.

**పోలీస్ బందోబస్తు మధ్యన కూల్చివేతలు**

దామెర చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను ఆక్రమించి కళాశాలలో శాశ్వత భవనాలు, షెడ్లు, పార్కింగ్, ప్లేగ్రౌండ్స్ నిర్మాణాలు జరిగినట్లు ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల నివేదిక అందుకున్న కలెక్టర్ ఆక్రమణలను తొలగించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశానుసారం తహసీల్దార్ సయ్యద్ మతీన్, ఇరిగేషన్ ఏఈఈ సారా, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావుల ఆధ్వర్యంలో గురువారం ఉదయం పోలీసు బందోబస్తు మధ్యన కూల్చివేతలు మొదలుపెట్టారు. ఆక్రమణల కూల్చివేతలు అడ్డుకునేందుకు కళాశాల యాజమాన్యం విఫలయత్నం చేశారు. ఎవరి ఆదేశానుసారమో తెలియదుగాని ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికారులపైకి దూసుకువచ్చారు. జెసిబిలు నడవకుండా పైకి ఎక్కి నానా హంగామా చేశారు. పరిస్థితి చేయిదాటిపోతుందని తెలుసుకున్న ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి మరిన్ని బలగాలను మోహరించి కూల్చివేతలు కొనసాగించేలా చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సహ ఎమ్మెల్యేలు వివేకానంద్, మాధవరం క్రిష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజులతో కలిసి కళాశాలకు చేరుకున్నారు. కూల్చివేతలు



ఆపాలంటూ అధికారులతో వాగ్వివాదానికి దిగడంతో కలెక్టర్ ఆదేశానుసారం ఆక్రమణలను తొలగిస్తున్నామని అడ్డుకుని ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తహసీల్దార్ సయ్యద్ మతీన్ స్పష్టం చేయడంతో వారు వెనుదిరిగారు.

**కక్షతోనే కూల్చివేతలు: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి**

ప్రభుత్వం తనపై రాజకీయ కక్ష కొనసాగిస్తుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టా స్థలాలను కొనుగోలు చేసి కళాశాల ఏర్పాటు చేశానని నిర్మాణాలకు పంచాయతీ అనుమతులు సైతం ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాపై రాజకీయ వేధింపులకు గురి చేయడం ప్రారంభించారని తెలిపారు.

# 6 రోజుల్లో 76 వేల దరఖాస్తుల పరిష్కారం

## స్పెషల్ డ్రైవ్‌తో కొలిక్కివస్తున్న ధరణి భూసమస్యలు

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** ధరణి పోర్టల్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన 2,46,536 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా వీటి పరిష్కారానికి ఈనెల 1వ తేదీ నుండి ఎమ్మార్వో స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ స్థాయిలో 76382 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని గురువారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. రోజుకు 15 వేలకు పైగా దరఖాస్తులను పరిష్కరిస్తున్నామనీ, ప్రధానంగా పెండింగ్ మ్యుటేషన్‌కు సంబంధించి 15070 దరఖాస్తులకు గాను 5471 పరిష్కరించడం జరిగిందన్నారు. గ్రీవెన్స్ ఆఫ్ ల్యాండ్ మ్యాటర్ 40605 దరఖాస్తులకు గాను 17372, పాస్ బుక్ డేటా కలెక్షన్‌కు సంబంధించి 1,01,132 దరఖాస్తులకు గాను 27047 పరిష్కరించడం జరిగిందనీ, అలాగే, కోర్టు కేసులకు సంబంధించి 27672 దరఖాస్తులకు గాను ఇప్పటి వరకు 9883 దరఖాస్తులను పరిష్కరించామని వివరించారు.

# ఆహార కల్తీని అరికట్టడంలో మహిళలు ముందుకు రావాలి

## ఆరోగ్య తెలంగాణకు ప్రభుత్వం కృషి

## మిద్దెతోట అవార్డులను బహూకరించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** సమాజానికి నష్టం, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఆహార పదార్థాల కల్తీని అరికట్టడంలో మహిళలు ముందుకు రావాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పిలుపునిచ్చారు. ఇందుకు మహిళలంతా మిద్దె తోటల మీద దృష్టిసారించి ఇంటిల్లిపాదికి అవసరమైన కూరగాయలు, పండ్లు పండించాలని సూచించారు. రైతు నేస్తం తుమ్మేటి రఘోత్తమరెడ్డి మిద్దె తోట పురస్కారాల ప్రదానోత్సవం-2023 కార్యక్రమం గురువారం హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ఆడిటోరియంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పసుపు, ఉప్పు, కారంతో పాటు, అన్ని రకాల ఆహార పదార్థాలు కల్తీ అవుతున్న నేపథ్యంలో దీనికి అడ్డుకట్ట వేసేందుకు మిద్దె తోటల నిర్వహణకు మహిళలు చొరవ చూపాలన్నారు. మిద్దె తోటలకు ప్రభుత్వం రాయితీలు, ప్రోత్సాహకాలను అమలు చేసే ప్రయత్నం చేస్తామని చెప్పారు. అంతేకాకుండా వారికి నిరంతరం సలహాలు, శిక్షణ ఇచ్చే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా రైతు నేస్తం కార్యక్రమంలో మిద్దె తోటల అంశాన్ని కూడా చేర్చి ఆరోగ్య తెలంగాణకు కృషి చేస్తామన్నారు. అంతకుముందు తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 24 మందికి మిద్దె తోటల పురస్కారాలను మంత్రి అంద చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రూ.800 కోట్లతో ఆలయాలు పర్యాటక కేంద్రాల అభివృద్ధి

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 7,ప్రభాతవార్త:** 'ప్రసాదం' పథకంలో భాగంగా నగరంలోని ప్రతిష్టాత్మకమైన దేవాలయం బల్కంపేట ఎల్లమ్మదేవాలయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.4.40కోట్ల నిధులనుమంజూరు చేసింది. ఈ నిధులను ఆలయంలో భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పించేందుకు వినియోగించనున్నారు. దేశవ్యాప్తంగా వేలకోట్ల విలువైన వివిధ అభివృద్ధి పథకాలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌గా గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్యరాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రం విడుదల చేసే రూ.4.40కోట్ల నిధులతో దేవాలయంలో వివిధ సౌకర్యాల కల్పన, ఎల్లమ్మ తల్లి దేవాలయం ప్రాంగణ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 'ప్రసాదం', 'స్వదేశ్ దర్శన్' పథకం కింద రూ.800కోట్లతో ఆలయాలను, పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయబోతున్నట్లు వివరించారు. 'స్వదేశ్ దర్శన్' కింద ములుగు- లక్నవరం-మేడారం-తాడ్వాయి- దామరవాయి-మల్లూరు-బొగత జలపాతం'లను కలుపుతూ 'గిరిజన సర్క్యూట్' పేరుతో ఆయా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు.

**బిజెపిని దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ కుట్ర**

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపిని దెబ్బతీయడానికి కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న స్థానాలలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు, ఎన్నికల వ్యూహాలు, ప్రచార సభలు, మ్యానిఫెస్టో, ఈనెల 12న కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల కోసం పార్టీ యంత్రాంగం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బిజెపిపై కాంగ్రెస్, బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, ఆ ప్రచారాన్ని సమర్ధవంతంగా తిప్పకొట్టాలని సూచించారు.

# సిఎం రేవంత్‌రెడ్డి అన్న తిరుపతిరెడ్డికి గుండెపోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్న తిరుపతి రెడ్డి గుండెపోటు గురయ్యారు. మార్చి 7న ఉదయం ఆయనకు గుండెపోటు రావడంతో హుటాహుటిన ఆయన్ను చికిత్స నిమిత్తం మాదాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్లు ఆయనకు స్టెంట్ వేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని వైద్యులు వెల్లడించారు. రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ బాధ్యతలను తిరుపతిరెడ్డి చూసుకుంటున్నారు.

# సాహితీ ఇన్‌ఫ్రాకు షాక్.. రూ.200 కోట్ల ఆస్తులు సీజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** సాహితీ ఇన్‌ఫ్రాకు సీసీఎస్ పోలీసులు షాక్ ఇచ్చారు. రూ.200 కోట్ల ఆస్తులను సీజ్ చేశారు. సాహితీ పార్టనర్స్‌తో సంస్థ ఉద్యోగులను పోలీసులు విచారిస్తున్నారు. ఈ స్కామ్‌తో సంబంధం ఉన్న రాజకీయ నాయకులు బడా వ్యాపారులకు ఉచ్చు బిగిస్తోంది. రెండు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న కొందరి నాయకులపై కేసులు నమోదు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. కేసు విచారణ ముమ్మరం చేయడంతో లక్ష్మీనారాయణ కుటుంబం అజ్ఞాతవాసంలోకి వెళ్లింది. పరారీలో ఉన్న లక్ష్మీనారాయణ కోసం సీసీఎస్ పోలీసులు గాలిస్తున్నారు. ప్రీలాంచ్ పేరుతో సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రజల నుంచి వందల కోట్లు వసూలు చేయడంపై హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా సుమారు 2728 మంది బాధితుల నుంచి రూ.1,110 కోట్లు వసూలు చేసినట్లు తెలిసింది. టిఎస్-రెరా నిబంధనల ప్రకారం ఒక ప్రాజెక్టులో కస్టమర్ల నుంచి వసూలు చేసిన సొమ్మును ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతా తెరిచి అందులో డిపాజిట్ చేయాలి. ఆ ప్రాజెక్టు నిర్మాణ పనులకు మాత్రమే వాటిని వినియోగించాలి. కానీ లక్ష్మీనారాయణ శార్వాణి ప్రాజెక్టులో ప్రీలాంచ్ విక్రయాల కింద జనాల నుంచి వసూలు చేసిన రూ.504 కోట్ల సొమ్మును ఇతర ప్రాజెక్టులకు మళ్లించారు.

# 'కోవాలెంట్' ప్రమాదంలో రెండుకు చేరిన మృతులు

## నిద్రావస్థలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు

**సంగారెడ్డి బ్యూరో మార్చి 7, ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లా హత్నూర మండలం గుండ్లమాచునూర్ పరిధిలోని కోవాలెంట్ పరిశ్రమ కార్మికుల పాలిటిశాపంగా మారిందని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. పరిశ్రమలో పనిచేసే కార్మికుల విధినిర్వహణపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయంలో యాజమాన్యం ఆజాగ్రత్తలతో, కార్మికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు. యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నప్పటికి, ఇన్స్‌పెక్టర్‌ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు,ప్రమాదాలు జరిగినప్పుడే మినహా,ఇతర సమయాలలో కనిపించరని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. మంగళవారం గుండ్లమాచునూర్ గ్రామం పరిధిలోని కోవాలెంట్ పరిశ్రమలోని డి బ్లాక్‌లో జరిగిన ప్రమాదంలో మంటలు వ్యాపించడంతో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురు కార్మికులు 90శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతుండగా, జార్ఖండ్ రాష్ట్రం,గ్రామ్‌శిర్ గ్రామం, రాణిగ్రామ్ సాహెబ్‌గంజ్ జిల్లాకు చెందిన,కార్మికుడు లాల్ బాబు తూరీ(37) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈప్రమాదంలో మృతిచెందిన వారిసంఖ్య రెండుకు చేరింది. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని,కోవాలెంట్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతు మృతుని కుటుంబీకులు,గ్రామస్థులు, వివిధ సంఘాల నాయకులు సంగారెడ్డి, నర్సాపూర్ ప్రధానరహదారిపై రాస్తారోకో చేశారు. గుండ్లమాచునూర్ గ్రామం పరిధిలోని కోవాలెంట్ పరిశ్రమలో జరిగిన ప్రమాద స్థలాన్ని బుధవారం జిన్నారం సి.ఐ.సుధీర్ కుమార్,తహసిల్దార్ ఫర్వీన్ షేక్,డిప్యూటి ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ ప్రవీన్‌కుమార్‌లు సందర్శించారు.



ప్రమాద స్థలాన్ని సందర్శించిన తహసీల్దార్ ఫర్వీన్ షేక్

# తాడిచర్ల కోల్ బ్లాక్-2 ప్రేయర్ అప్రూవల్‌కు కేంద్రం సానుకూలం

## కేంద్ర మంత్రులు ప్రహ్లాద్‌జోషి, ఆర్‌కె సింగ్‌తో భట్టి విక్రమార్క భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** తాడిచర్లకోల్‌బ్లాక్-2లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ బొగ్గు ఉత్పత్తి చేయడానికి త్వరలోనే కేంద్ర ప్రభుత్వం ప్రేయర్ అప్రూవల్ ఇవ్వడానికి అనుకూలంగా స్పందించిందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణికి కావాల్సిన కోల్ బ్లాక్స్,సింగరేణి సమస్యలు, సింగరేణి అవసరాలపై గురువారం సాయంత్రం ఢిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిశారు. పేదల ఇండ్లకు సౌరవిద్యుత్‌ను అందించే విషయమై కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్‌కె సింగ్‌ను వర్చువల్ విధానంలో సమావేశమయ్యారు. సూర్యగర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం అమలు గురించి చర్చించినట్లు ఆయన తెలిపారు. నైని బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి అడ్డంకులను తొలగించాలని కేంద్రాన్ని కోరారు

# ఢిల్లీ లిక్కర్ కేసులో నేను బాధితురాలినే: ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** ఢిల్లీ లిక్కర్ కేసును టీవీ సిరియల్ మాదిరిగా సాగదీస్తున్నారని బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆ కేసులో తాను బాధితురాలిని మాత్రమేనని చెప్పారు. గురువారంనాడు ఆమె మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడితే ఎదుర్కొంటానన్నారు. రాజకీయాల్లో సిద్ధాంతాలకు చోటు లేకుండా పోయిందని, ఆదర్శ్ స్కామ్‌లో ప్రమేయం ఉన్న అశోక్ చవాన్‌కు రాజ్యసభ సీటు ఇచ్చారని బిజెపిని ఉద్దేశించి విమర్శించారు. ఆయన్ను సిఎం అభ్యర్థిగానూ ప్రకటిస్తారేమోనని కవిత వ్యాఖ్యానించారు. ఉద్యోగ నియామకాల్లో మహిళలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. మహిళలకు 33శాతం ఉద్యోగాలు రాకుండా జీవో 3ను తెచ్చారని విమర్శించారు. మహిళలకు జరిగిన అన్యాయాన్ని నిరసనగా శుక్రవారంనాడు ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తున్నట్లు కవిత తెలిపారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరని మోడీని పొగిడిన రేవంత్‌రెడ్డి దాన్ని కప్పిపుచ్చుకునేలా మహబూబ్‌నగర్ సభలో మాట్లాడారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఒక్క రూపాయి ఇవ్వకపోయినా సిఎం రేవంత్‌రెడ్డి ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శించారు.

# ముంబయి స్పిన్‌కు విలవిల్లాడిన యుపి



## 42 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ గెలుపు

**న్యూఢిల్లీ, మార్చి 7:** గడచిన మ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్ చేతిలో ఓడిన డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబయి ఇండియన్స్ తిరిగి విజయాల బాటపట్టింది. ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియం వేదికగా యూపీ వారియర్స్‌తో గురువారం ముగిసిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్‌కౌర్ సారథ్యంలోని ముంబయి 42 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్‌చేసిన ముంబయి నిర్దేశించిన 161 పరుగుల ఛేదనలో యుపి 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 118 పరుగులకే పరిమితం అయింది. ముంబయి ఏకంగా ఎనిమిదిమంది బౌలర్లను ఉపయోగించగా అందులో ఆరుగురు వికెట్లు తీసారు. ఇందులో స్పిన్నర్ సైకా ఇషాక్ మూడు, మాథ్యూస్ ఒకటి, సజన ఒకటి వికెట్లు తీసియూపీని కట్టడిచేసారు. యూపీని ఓడించిన ముంబయి ఈ సీజన్‌లో నాలుగో విజయంతోపాటు పాయింట్లపట్టికలోసెకండ్‌ప్లేస్‌కు దూసుకువెళ్లింది. 161 పరుగుల ఛేదనలో భాగంగాయూపి వారియర్స్ రెండో ఓవర్‌నుంచే వికెట్లు నష్టపోయిందిఆజట్టుక్రమం తప్పకుండా వికెట్లు చేజార్చుకుంటూ వచ్చింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన కిరణ్‌నవ్‌గిరే ఏడుపరుగులకే సైకా ఇషాక్ రెండో ఓవర్‌లోనే బౌల్డ్‌చేసింది.

వన్‌డౌన్‌లో వచ్చిన చమరి ఆటపట్టు మూడుపరుగులవద్ద హేలీమాథ్యూస్ ఔట్‌చేయగా కెప్టెన్ ఆలిస్సా హీలి మూడు పరుగులవద్దనే షబ్నిమ్ ఇస్మాయిల్ బౌల్డ్‌చేసింది. దీనితో యూపీ 15 పరుగులకే మూడు టాప్ వికెట్లు నష్టపోయింది. 14 బంతులకు ఖాతా తెరిచిన గ్రేస్ హ్యారిస్ 23 బంతుల్లో 15పరుగులుచేసి సైకా ఇషాక్ బౌలింగ్‌లోక్రీజును వీడింది. తర్వాత వచ్చిన శ్వేతా సెహ్రావత్ 17, పూనమ్‌ఖమ్నర్ ఏడు, సోఫీ ఎకిల్‌స్టోన్‌లు పరుగులు లేకుండానే విఫలం అయ్యారు. ఆల్‌రౌండర్ దీప్తిశర్మ 36 బంతుల్లో 53 నాటౌట్‌గా నిలిచింది. యూపి వందపరుగులు స్కోరు అయినా దీప్తిశర్మవల్లనే చేరుకోగలిగింది. ఈ విజయంతో ముంబయి పాయింట్ల పట్టికలో ఆర్సీబీని వెనక్కినెట్టి రెండోస్థానానికి వెళ్లింది. ఆర్సీబీ థర్డ్‌ప్లేస్‌లో ఉండగాయూపీ ఫోర్త్‌ప్లేస్‌లో ఉంది. ఈసీజన్‌లో యూపి ఆరు మ్యాచ్‌లు ఆడి నాలుగు ఓడిపోవడంతో ఆజట్టు ప్లే ఆఫ్స్ చేరుకోడం కూడా కష్టంగానే మారుతున్నది.

# ఆర్టీసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి7, ప్రభాతవార్త:** టిఎస్‌ఆర్‌టిసి దీర్ఘకాలికంగా ఆర్టీసి కార్మికులకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను 12లోగా పరిష్కరించకపోతే ఆందోళనలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్(టిఎంయు) ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం కాచిగూడలో ఆర్టీసి టిఎంయు రాష్ట్ర కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎఆర్.రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్‌గౌడ్, చీఫ్ వైస్‌ప్రెసిడెంట్ జిపిఆర్.రెడ్డి,జిడి.రావు, ఎంహెచ్.ఆలీ, రమాదేవిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో కార్యాచరణ ప్రకటించారు. ఎండి సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని, లేని పక్షంలో కార్మికుల ఒత్తిడి మేరకు 13న ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద ఒక రోజు నిరాహారదీక్ష చేయడానికి నిర్ణయించామని తెలిపారు.

# రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డును ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) చైర్‌పర్సన్‌గా, పీసీబీ సభ్య కార్యదర్శి కన్వీనర్‌గా 15 మంది సభ్యులతో బోర్డును ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల నుంచి మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి,నాగర్‌కర్నూల్ జెడ్పీ వైఎస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్,నిజామాబాద్ కార్పొరేటర్ మొహమ్మద్ పరూన్ ఖాన్‌లను సభ్యులుగా నియమించారు. రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్య ఛాంబర్ల సమాఖ్య అధ్యక్షుడు మీలా జయదేవ్,జెఎన్టీయు ప్రొఫెసర్ విజయలక్ష్మీ, భారత రైతు సంఘాల కన్సార్టియం రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి సభ్యులుగా నియమితులయ్యారు.

# సిఎం సలహాదారు నరేందర్‌రెడ్డిని కలిసిన మాజీ మంత్రి మల్లారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిశారు. తన అల్లుడు,ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి సిఎం సిఎం సలహాదారు వద్దకు వెళ్లారు. ఆయన దాదాపు రెండు గంటల పాటు సమావేశమయ్యారని సమాచారం.దుండిగల్‌లోని దామరచెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లోని మర్రి రాజశేఖర్‌రెడ్డి కాలేజీకి చెందిన రెండు శాశ్వత భవనాలను, ఆరు తాత్కాలికషెడ్లను అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే.

# రంజాన్ కోసం ముస్లిం ఉద్యోగులకు గంట ముందే పర్మిషన్

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ శుభవార్త చెప్పింది. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గంట ముందే ఇంటికి వెళ్లేలా వెసులుబాటు కల్పిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

# సీడ్ కార్పొరేషన్ ఎండి కేశవులు తొలగింపు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ మేరకు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గురువారం విత్తనాభివృద్ధి సంస్థ ఎండి కే కేశవులను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.. తక్షణమే సీడ్ కార్పొరేషన్ ఎండిని ఆ పదవి నుండి తొలగించాలని, దీనికి సంబంధించి ఉత్తర్వులు విడుదల చేయాలని వ్యవసాయ శాఖ కార్యదర్శిని ఆదేశించారు. ఆయన స్థానంలో వేరొకరికి బాధ్యతలు అప్పగించాలని సూచించారు.

# కృష్ణా జలాలు తీసుకోకుండా ఎపిని నియంత్రించండి

## తాగునీటి పేరుతో 51 టిఎంసిల నీటిని ఇప్పటికే తరలించింది

## తెలంగాణ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త :** శ్రీశైలం, నాగార్జునసాగర్ ఆనకట్టల నుంచి కృష్ణాజలాలు ఆంధ్రప్రదేశ్ తరలించకుండా నియంత్రించాలని తెలంగాణ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ మరోమారు కృష్ణా నది యాజమాన్య బోర్డుకు లేఖను రాశారు. తాగునీటిపేరుతో ఇప్పటికే అవసరానికి మించి 51టిఎంసిల నీటిని తరలించుకుపోయిందని ఆయన ఆరోపించారు. 2023 అక్టోబర్ 6 జరిగిన ముగ్గురు సభ్యులతో కూడిన కృష్ణానది యాజమాన్య బోర్డు కేవలం తాగునీటి అవసరాలు మాత్రమే తీర్చుకోవాలని ఈ యేడు సాగునీటి అవసరాలకు నీటిని వాడకూడదని తీర్మాణం చేసిందని రాహుల్ బొజ్జ తెలిపారు. కానీ ఆంధ్రప్రదేశ్ నికరజలాల నుంచి శ్రీశైలం ద్వారా నది పరివాహక ప్రాంతం బయటి ప్రాంతాలకు నీటిని యథేచ్ఛగా తరలించుతోందని ఆరోపించారు. 75శాతం నికరజలాల ప్రవాహం ఉన్నప్పుడు ఇతర బేసినల్‌లకునీరు ఏమాత్రం ఇవ్వకూడదని కృష్ణాజలవివాదాల ట్రిబ్యునల్ నిబంధనలు కూడా ఉల్లంఘించిందని ఆయన పేర్కొన్నారు. కృష్ణానది బేసిన్‌లో తెలంగాణలో రెండు కోట్ల మంది ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లో 78లక్షల మంది జనం ఉన్నారని వారికి తలసరి రోజు నీటివాడకం 150లీటర్లుగా గణన చేస్తే తెలంగాణకు 46.4టిఎంసిలు, ఆంధ్రకు 18టిఎంసిలు నీటివాటా వస్తుందని ఆయన తెలిపారు. కృష్ణా జల వివాదట్రిబ్యునల్ -2 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు తాగునీరు 8.85టిఎంసిలు, తెలంగాణకు 24టిఎంసిలు మిషన్‌భగీరథ, హైదరాబాద్ మెట్రోవాటర్ కు 16.5టిఎంసిలు సరఫరాకు నీటిని కేటాయించారని కానీ చెన్నై 15టింఎసి నీటి వాటా కాకుండా 51 టిఎంసిలు ఇప్పటికే వాడినారని ఇక నీరు ఇవ్వకూడదని కోరారు తెలంగాణకు 11.769టిఎంసిలు నీరు కేటాయించాలని అంతే కాకుండా గతంలో వాడని నీటికి తదుపరి సంవత్సరం డ్రా చేసుకొనే వెసులుబాటు ఇవ్వాలని ఆయన కోరుతూ లేఖ రాశారు.

తెలంగాణ ప్రభుత్వం
సాగు నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
టెండర్ ప్రకటన
టెండర్ నోటీసు నంబర్ 18/2023-24 తేది: 27.02.2024 పనులకుగాను రూ.28.62 లక్షలు ఆపరేషన్ అండ్ మెంటేనేన్స్-ఎస్టిమేట్ ఫర్ రిపేర్స్ అండ్ రిస్టోరేషన్ టు ప్రొటెక్షన్ వర్క్స్ ఆన్ D/s సైడ్ ఆఫ్ ఆటోమెటిక్/ఫ్లడ్ గేట్స్ అండ్ పికప్ వీర్ ఆఫ్ మాసానీ ట్యాంక్, న్యాల్కల్ గ్రామం, మొగ్పాల్ మండలం, నిజామాబాద్ జిల్లా తేది: 07.03.2024 నుండి 14.03.2024 వరకు టెండర్ ఆహ్వానించడమైనది. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in లో చూడగలరు.
సం/-. పర్యవేక్షక అభియంత, సాగు నీటి పారుదల వలయము, నిజామాబాద్ జిల్లా.
DIPR.No.11427-PP/CL/Advt/1/2023-24 తేదీ: 07.03.2024

# 'భీమా' అందరినీ అలరించేలా ఉంటుంది

**మాచో హీరో గోపీచంద్ తాజా చిత్రం భీమా... ఎ.హర్ష దర్శకత్వం వహిస్తునాననరు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ నిర్మించారు.. ప్రియాభవానీశంకర్, మాళవిక శర్మ, హీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రం మార్చి 8న, మహాశివరాత్రి సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు ఎ.హర్ష మీడియాతో మాట్లాడారు..**

**'భీమా' ప్రాజెక్టుతో తెలుగులోదర్శకుడిగా పరిచయం కావటం ఎలా అన్పిస్తోంది? ఈ ప్రాజెక్టు ఎలా మొదలైంది?**

నేను బెంగళూరులో పుట్టిపెరిగాను.. ఇప్పటి వరకు అన్నీ కన్నడ సినిమాలే చేశాను. రాధామోహన్ గారి నిర్మాణంలో వచ్చిన బెంగాల్ టైగర్ సినిమాలో రెండు పాటలకు కొరియోగ్రఫీచేశాను.. ఇపుడు వారి బ్యానర్‌లనే భీమా తెలుగులోదర్శకుడిగా పరిచయంకావటం ఆనందంగా ఉంది.. కోవిడ్ సమయంలో ఈచిత్ర సహనిర్మాత శ్రీధర్ గారు కాల్ చేశారు.. ఆయనే గోపీచంద్ గారితో పరిచయం చేయించారు.. గోపీ చంద్‌గారికి ఓ కథ చెప్పాను. ఆయన కొన్ని మార్పులు చెప్పారు. ఆయన ఎలాం టి కథను కోరుకుంటున్నారో అర్థమైంది.. ఓ ఎనిమిది నెలల గ్యాప్ తీసుకుని భీమా కథను చెప్పాను.. దాదాను స్క్రీన్‌ప్లేతో సహా నేరేట్ చేశాను. కథ, నాన్ లీనియర్ స్క్రీన్‌ప్లే , ఎమోషన్స్ అన్నీ ఆయనకు నచ్చాయి. అలా భీమా మొదలైంది.

**ఈ కథను గోపీచంద్‌కే చెప్పాలని అన్పించటానికి కారణం?**

గోపీచంద్‌గారు వండర్‌ఫుల్ ఆర్టిస్టు.. చాలా మంచి పెర్ఫార్మర్.. ఆయన సినిమాలన్నీ చూశా.. తనకి యూనిక్ బాడీ లాంగ్వేజ్ ఉంది. భీమా పాత్ర ఆయనకే అద్భుతంగా ఉంటుంది.. ఆయన చాలా మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి.. చాలా పాజిటివ్‌గా ఎపుడూ నవ్వు తూనే ఉంటారు. భీమా పాత్రను ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు.. అవుట్‌పుట్‌పై సినిమా యూనిట్ అంతా చాలా ఆనందంగా ఉంది.



**ట్రైలర్ చూశాక అఖండతో పోలిక తెచ్చారు? దీని గురించి?**

లేదండీ.. అఖండకు భీమాకు సంబంధం లేదు. అఘోరాలను యాంబియన్స్ కోసం చూపించాం తప్పితే వారు సినిమాలో కీలకం కాదు.

**ప్రియాభవానీ శంకర్, మాళవిక శర్మ గురించి?**

ప్రియాభవానీ శంకర్ చాలా చక్కని పాత్ర పోషించింది. నా ఫేవరేట్ క్యారెక్టర్. మాళవిక శర్మ పాత్ర కూడ ఆకట్టుకునేలా ఉంటుంది.

**నిర్మాత రాధామోహన్ గురించి?**

రాధామోహన్‌గారు చాలా పాషన్‌ఉన్న నిర్మాత... సినిమాను అండర్‌స్టాండ్ చేసుకునే నిర్మాత. సినిమాకు కావాల్సి న ప్రతిది సమకూర్చారు. అద్భుతమైన క్వాలిటీతో సినిమాను నిర్మించారు.

**భీమా శివరాత్రికి రావటం ముందే ప్లాన్ చేశారా?**

నిజంగా ఇది మిరాకిల్.. మహాశివరాత్రికి రావాలని ప్రత్యేకంగా ప్లాన్ చేసుకోలేదు.. ఈసినిమా ఆరంభం, ముగింపుశివునితో ఉంటుంది.. హీరోఎద్దుపై వస్తారు.. ఇది కూడ ప్లాన్ చేయలేదు.. హీరో మొదటి డైలాగ్ కూడ శివుని మీద ఉంటుంది.. ఇదంతా శివుని ఆజ్ఞ అని భావిస్తున్నాను.

## 'వెయ్ దరువెయ్' టీజర్ లాంచ్




సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బాపటేల్ హీరో, హీరోయిన్లుగా సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దేవరాజు పొత్తూరు నిర్మించిన చిత్రం 'వెయ్ దరువెయ్'. లక్ష్మీ నారాయణ పొత్తూరు సమర్పణలో వస్తున్న ఈ మూవీకి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధనయతలను నవీన్‌రెడ్డి నిర్వహిస్తున్నారు.. ఈచిత్రం ట్రైలర్ లాంచ్‌ను తాజాగా నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు హరీష్‌శంకర్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. తక్కువ టైంలో దేవరాజ్ గారు, దర్శకుడు నవీన్‌రెడ్డి గారు ఈచిత్రాన్ని గొప్పగా తీశారన్నారు.. సాయిరామ్ శంర్ నాకుబ్రదల్ లాంటి వారన్నారు. అతని ఫుల్ ఎనర్జిని ఈచిత్రంలో చూడబోతు న్నారని తెలిపారు. పాటలు, లిరిక్స్ బాగున్నాయని తెలిపారు.. ఈసినిమాలో కామారెడ్డి నుంచి హీరో వస్తాడని కానీ కామారెడ్డి నుంచి హీరోలే వస్తారని కేవీఆర్‌గారు నిరూపించారని అన్నారు. మార్చి 15న ఈచిత్రంరాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కేవీ రమణారెడ్డి, నిర్మాత దేవరాజ్, డైరెక్టర్ నవీన్‌రెడ్డి, సాయి రామ్‌శంకర్, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్, సత్యం రాజేష్, ప్రభాస్ శీను ప్రసంగించారు.




## 'రోటి కపడా రొమాన్స్' రిలీజ్ డేట్

ప్రముఖ నిర్మాత, లక్కీమీడియా అధినేత బెక్కం వేణుగోపాల్, సృజన్‌కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్... హర్షనర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటించారు.. ఈ చిత్రానికి విక్రమ్‌రెడ్డి దర్శకుడు.. ఈచిత్రానికి సంబంధించిన ఇటీవల విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచిస్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించారు.. నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, కథను నమ్మి, ఎమోషనల్‌గా ఫీల్ అయి చేసిన సినిమా అన్నారు. నేను మొద ట్నుంచి కంటెంట్‌ను నమ్మి సినిమాలు చేస్తూ వచ్చానని తెలిపారు.. ప్రేక్షకులు కూడా నాకు అన్ని విధాలా సపోర్ట్ చేశారని తెలిపారు. ఈ కథను కూడ కష్టపడి ఇష్టపడి , నమ్మి చేస్తున్న సినిమా అన్నారు. ఏప్రిల్ 12న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని ఆయనతెలిపారు. తప్పకుండా జనాధరణ పొందుతుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, దర్శకుడిని కావాలన్న నా 15 ఏళ్ల కల నాకు ఈసినిమాతో తీరిందన్నారు. ఈసినిమా తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. టీం అంతా సహకరించినట్టు తెలిపారు. అన్ని రకాల ఎమో షన్స్ ఇందులో ఉంటాయన్నారు.అన్నివర్గాల వారికి నచ్చు తుందని హీరోల్లో ఒకరైన హర్ష తెలిపారు. తమ మీద నమ్మకం ఉంచి చిత్రంలో నటించే అవకాశం ఇచ్చినందుకు దర్శక,నిర్మాతలకు థాంక్స్ అని తరుణ్, సుప్రజ్‌లు తెలిపారు.



## 'ప్రసన్న వదనం' బ్లాక్ బస్టర్ అయ్యే సినిమా: సుహాస



యంగ్ టాలెంటెడ్ సుహాస్ హీరోగా రూపొందుతున్న సస్పెన్స్‌థ్రిల్లర్ ప్రసన్న వదనం.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్దఅసోసియేట్‌గా పనిచేసిన అర్జున్ వైకె దర్శకత్వం వహించారు. జెఎస్‌మణికంఠ టిఆర్ ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాదాకృష్ణ, రాశిసింగ్ హీరోయిన్లు మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు.. దర్శకుడు సాయి రాజేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.టీజర్ అద్భుతంగా ఉందన్నారు. కథలోని పాయింట్ అదిరిపోయేలా ఉందన్నారు. టీజర్ చాలా నచ్చిందన్నారు.ఈసినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు. సుహాస్ మాట్లాడుతూ, సినిమాచాలా బాగా వచ్చిందన్నారు. దర్శకుడు అర్జున్‌కు ధన్యవాదాలు అని చెప్పారు. దర్శకుడు అర్జున్, హీరోయిన్ రాశిసింగ్, నిర్మాతలు మాట్లాడారు.

## 'విశాలాక్షి' ప్రారంభం



కేతిక హన్మయశ్రీ సమర్పణలో యుకె ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్ శంకర్, మహేష్ యడ్లపల్లి, ఆయూషి పటేల్, అనుశ్రీ లీడ్‌రోల్స్ లో పవన్‌శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు.. పల్లపు ఉదయ్ కుమార్ నిర్మిస్తున్న చిత్రం విశాలాక్షి... తాజాగా ప్రసాద్ ల్యాబ్‌లో సినీ ప్రముఖుల సమక్షంలో ఈచిత్రం ప్రారంభమైంది.. దర్శకుల సంఘం అధ్య క్షుడు వీరశంకర్ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు.. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి క్లాప్ ఇచ్చారు. దర్శక, నిర్మాత ప్రతాని రామకృష్ణగౌడ్ కెమెరా స్విచ్చా న్ చేశారు. అనంతరం కాన్సెప్ట్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. దర్శకుడు పవన్ శంకర్ మాట్లా డుతూ, మంచి సస్పెన్స్‌తో ఈచిత్రంఉంటుం దన్నారు.. నిర్మాత పల్లపు ఉదయ్‌కుమార్,డిఓపి ఉరుకుందరెడ్డి, విజయ్ శంకర్, మహేష్ యడ్లపల్లి, అయూషి పటేల్, అనుశ్రీ తదితరులు మాట్లాడారు.

## 'గామి'ని థియేటర్లలో ఎంజాయ్ చేయాలి : అడివిశేష్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక చిత్రం 'గామి',. విద్యాధర్ కాగిత దర్శకత్వం వహిస్తున్నారు.. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్ శబరీష్ నిర్మించిన ఈచిత్రంలో చాందినీ చౌదరి హీరోయిన్... ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి.సెల్యులాయిడ్ సమర్పిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కుమంచిస్పందన వచ్చింది. ఈచిత్రం మార్చి 8న విడుదలకానుంది.. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు.. హీరో అడివిశేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఈవేడుకలో భాగంగా కావటం ఆనందంగా ఉందని అన్నారు. విశ్వక్‌సేన్ అద్భుతమైన టాలెంటెడ్ నటుడని అన్నారు.. తన నిజాయితీ గల మనసు కోసమే ఇక్కడకు వచ్చానని



అన్నారు. గామి ట్రైలర్ చూసిన తర్వాత సినిమా హిట్ అవ్వాలని అన్పించిందన్నారు. అందరం థియేటర్లలో కలుద్దామని, ఈసినిమాను ఎంజాయ్ చేద్దామన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, దర్శకుడి మాటల్లోని నిజాయితీని నమ్మానని అన్నారు. దాని ఫలితమే నా జీవితంలో గామి లాంటి సినిమా ఉందన్నారు జీవితంలో నేను కలిసిన అత్యంత నిజాయితీగల వ్యక్తి విద్యాధర్ అని అన్నారు.విక్కీఅన్న ప్రాజెక్టులోకి రావటం మా నమ్మకం నిజమైందని, ఆయన రావటంతో సినిమా స్కిల్ పెరిగిందని తెలిపారు.. నరేష్ అద్భుతమైన సంగీతం ఇచ్చారన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విద్యాధర్ కాగిత, హీరోయిన్ చాందినీ చౌదరి, దర్శకుడు వశిష్ట, ఎస్కేయన్, దర్శకుడు అజయ్‌భూపతి, నవదీప్ తదితరులు మాట్లాడారు.

## ఇటలీలో సాంగ్ షూటింగ్

యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్, నాగ్ అశ్విన్ క్రేజీకాంబినేషన్‌లోరూపొందుతున్న భారీ చిత్రం కల్కి 2898 ఏడి.. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికాపడుకొనే, దిశాపటానీ వంటి ప్రముఖ నటీనటులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించబోతోంది.. తాజాగా యూనిట్ సాంగ్ షూటింగ్ కోసం ఇటలీ వెళ్లింది. ప్రభాస్, నాగ్ అశ్విన్, దిశాపటానీతోపాటు యూనిట్ కలిసి దిగిన ఫొటోను ఈసందర్భంగా మేకర్స్ షేర్‌చేశారు. ఇటలీలోని అద్భుతమైన లొకేషన్స్‌లో పాటను చాలా గ్రాండియర్‌గా చిత్రీకరించనున్నారు.. ఈచిత్రం



గత ఏడాది శాన్ డియాగోకామిక్ -కాన్‌లోసంచలనం సృష్టించింది.. టీజర్ గ్లింప్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.. వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈచిత్రం సైన్స్‌ఫిక్షన్ చిత్రంగా ప్రేక్షకులకు దృశ్యకావ్యాన్ని అందించబోతోంది... ప్రేక్షకులు ఎంతోఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈచిత్రం మే 9నప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## ఐకాన్స్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డులు-2024

ఎంతో మంచి గొప్ప నటీనటులు, సాంకేతిక నిపుణులు, దర్శక, నిరానమతలు తెలుగు సినిమా ఘనతను ప్రపంచానికి చాటారు. అలాంటి వారిని గౌరవించుకునే ప్రయత్నం చేస్తోంది ఐకాన్స్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డుల కార్యక్ర మం. తెలుగు ఫిల్మ్ అండ్ టెలి విజన్ వెల్ఫేర్ ఫోరమ్ నుంచి నాగబాల సురేష్ ఆధ్వర్యంలో ఈ అవార్డుల కార్యక్రమాన్ని



నిర్వహి స్తున్నారు. విజన్ వివికె హౌసింగ్ ప్రై.లి. సంస్థ అధినేత విజయ్ కుమార్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నారు. జ్యూరీ చైర్మన్‌గా తమ్మారెడ్డి భరద్వాజ బాధ్యతలు తీసుకున్నారు.. ఈనెల 16న హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఐకాన్స్‌అవార్డుల కార్యక్రమం జరగనుంది.. కాగా గురువారం ఫిలించాంబర్‌లో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహారావు, నిర్మాత ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. నటి దివ్యవాణి, జ్యూరీ సభ్యుడు జర్నలిస్టు ప్రభు తదితరులు ప్రసంగించారు.







# ఓం నమశ్శివాయ..

**మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండగ. ఇది శివపార్వతుల వివాహం జరిగిన రోజు. ఈ రోజు రాత్రి శివుడు తాండవం చేసే రోజు.** హిందువుల క్యాలెండరులో ప్రతి నెలలో వచ్చే శివరాత్రిని మాస శివరాత్రి అంటారు. కానీ శీతాకాలం చివర్లో వేసవి కాలం ముందు వచ్చే మాఘమాసంలో వచ్చే 13 లేదా 14వ రోజుని మహాశివరాత్రి అంటారు.

ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వారికి మహాశివరాత్రి ఎంతో ప్రముఖమైనది. కుటుంబ పరిస్థితులలో ఉన్న వారికి, ప్రపంచంలో గాఢమైన ఆకాంక్ష ఉన్న వారికి కూడా మహాశివరాత్రి ఎంతో ఆవశ్యకం కుటుంబ పరిస్థితులలో నివసించేవారు. మహాశివరాత్రిని శివుని పెళ్లిరోజుగా చూస్తారు. ప్రాపంచిక లక్ష్యాలతో ఉన్నవారు, ఈ రోజు శివుడు తన శత్రువులందరినీ జయించిన రోజుగా చూస్తారు.




శివుని ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి. ఈ పర్వదినాన ఉపవాసం, జాగరణ చేయడం వల్ల పరమేశ్వరుడు ప్రసన్నం అవుతాడని నమ్ముతారు. అందుకే శివరాత్రి నాడు నిష్టతో ముక్కంటిని ఆరాధిస్తారు. ఓం నమఃశివాయ అని స్మరించుకుంటూ పగలంతా ఉపవాస దీక్షలో.. సాయంత్రం దైవ చింతలో మునిగిపోతారు. అయితే శివానుగ్రహం కోసం చేసే ఈ దీక్ష సమయంలో చాలా నిష్టగా ఉండటంతో పాటు కొన్ని నియమాలను పాటించాలి. అప్పుడే కోరిక కోర్కెలు నెరవేరతాయి. తెలిసీ తెలియక చేసే కొన్ని తప్పుల కారణంగా ఉపవాసం ఉన్న ఫలం కూడా దక్కదు. అందుకే శివపూజ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

**అభిషేకం సమయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి...** శివుడు అభిషేకప్రియుడు. అందుకే శివరాత్రి నాడు చాలామంది లింగాభిషేకం చేస్తుంటారు. కొంతమంది నేరుగా పాల ప్యాకెట్లతోనే శివలింగాన్ని అభిషేకిస్తుంటారు. కానీ అలా చేయవద్దని పండితులు చెబుతున్నారు. అలాగే రాగి కలశాన్ని కూడా ఉపయోగించకూడదు. స్టీల్ గిన్నె లేదా మట్టి పాత్రలలో పాలను తీసుకుని అభిషేకం చేస్తే పుణ్యఫలం దక్కుతుందని అంటారు. అలాగే పూజా సమయంలో శివలింగంపై పాలు, పెరుగు తేనె, నెయ్యి, చక్కెర వంటి పంచామృతాలతో అభిషేకం చేసిన తర్వాత నీళ్లతో అభిషేకం తప్పనిసరిగా చేయాలి. అప్పుడే సంపూర్ణ అభిషేక ఫలితం దక్కుతుంది. అయితే అభిషేకాలకు శంఖాన్ని మాత్రం వినియోగించకూడదు. తులసీ దళాలు, కుంకుమ వాడొద్దు.. మహాశివరాత్రి నాడు పరమేశ్వరుడిని బల్వపత్రాలతో పూజించాలి. తులసీదళాలతో అస్సలు పూజించకూడదు. బిల్వ పత్రాలు, శమీ పత్రాలను ఉపయోగించవచ్చు. అయితే ఆ ఆకుల తొడిమె మొదటి భాగాన్ని తీసేసి శివలింగానికి సమర్పించాలి. గోగుపూలతో సేవ చేయడం కూడా శుభప్రదం. అభిషేకం తర్వాత పరమేశ్వరుడికి విభూది సమర్పించాలి. శివరాత్రి రోజే కాదు ఏ రోజైన సరే శివునికి కుంకుమ సమరినపంచడం నిషిద్ధం.

**ఉపవాసంలో ఈ జాగ్రత్తలు అవసరం..** శివరాత్రి రోజు ఉపవాసం ఉండే భక్తులు చాలా నిష్టతో ఉండాలి. రాత్రి నక్షత్ర దర్శనం తర్వాతే ఉపవాసం వదలాలి. ఉపవాసం అంటే పచ్చి మంచి నీళ్లు కూడా ముట్టకుండా ఉండాలనే నియమమేమీ లేదు. ఉపవాసం మధ్యలో పాలు, పండ్లు తీసుకొనవచ్చు. ఉపవాసం విడిచిన తర్వాత కూడా సాత్విక ఆహారమే తీసుకోవాలి. మాంసం, మద్యం జోలికి పోకూడదు. ఉపవాసం సమయంలో ప్రశాంతంగా ఉండాలి. ఎవరితోనూ గొడవలకు దిగకూడదు. వాదనలు పెట్టుకోవద్దు. దుర్భాషలాడకూడదు. ఓం నమఃశివాయ అనే మంత్రాన్ని మనసులో జపిస్తూ ఉండాలి. దానధర్మాలు చేయడం వల్ల కూడా మంచి ఫలితాలు దక్కుతాయి. భక్తులు ఈ రోజున పరమేశ్వరుని ఆరాధించడమే కాకుండా ఏ తప్పులూ చేయకూడదని, అబద్ధాలు చెప్ప కూడదని విశ్వసిస్తారు. ఏడాది పొడుగునా ఏ పూజలూ చేయనివారు కూడా మహాశివరాత్రి నాడు ఈశ్వరుని ప్రార్థించి శివ సన్నిధి పొందినట్లు పురాణాలలో ఎన్నో కథలు ఉన్నాయి. ఆఖరికి పాపత్ములు కూడా శివరాత్రి రోజున అనుకోకుండా నియమాలు పాటించినా సరే ముక్తి లభిస్తుంది అంటారు. గుణనిధి కథ ఇందుకు సాక్ష్యం. శివుని ప్రసన్నం చేసుకోవడం చాలా తేలిక. అందుకే భక్తవశంకర అన్నారు. మహాశివరాత్రి రోజున శాస్త్రోక్తంగా శివుని పూజించినా, ఏ మంత్రాలు రాకపోయినా కేవలం నిశ్చలభక్తితో శివలింగంపై కాసిన్ని నీళ్లు పోసినా రెండు తనకు సమానమే అంటారు ఆ ముక్కంటి. అందుకు భక్త కన్నప్ప ఉదంతమే ఉదాహరణ. రోజూ శివుడ్ని ఆరాధించడం నిత్య శివరాత్రిగా పేర్కొనవచ్చు. సాధకుడు తన యోగ మహత్యంతో యోగనిద్రకు ఉపక్రమించడాన్ని యోగా శివరాత్రి అంటారు. సనాతన ధర్మంలో బ్రహ్మ విష్ణు మహేశ్వరులు అందరికీ ఒకే రూపం అయినప్పటికీ శివరూపమే సనాతనమని, ఇదే సకల రూపాలకు మూలమని, విష్ణువు శివుని వామ భాగం నుంచి బ్రహ్మ దక్షిణ భాగం నుంచి ఉద్భవించినట్లు శాస్త్రాలు పేర్కొంటున్నాయి. శివనామస్మరణ చేస్తూ బిల్వ పత్రాలతో పంచామృతాలతో గానీ పూజిస్తారో అభిషేకిస్తారో వారికి శివానుగ్రహం ప్రాప్తిస్తుంది. అని పురాణాలు చెబుతున్నాయి. క్షీరసాగర మథన సమయంలో వెలువడిన గరళాన్ని గళంలో నిలిపి ముల్లోకాలను కాపాడటం, ఆ కాపాడిన కాళరాత్రినే శివరాత్రి అనిపురాణాల్లో చెప్పబడింది.

పంచాక్షరి మంత్రం శివ స్తోత్రాలలో అత్యున్నతమైనది. పంచ అనగా ఐదు అక్షరాలు. న..మ..శి..వా..య నిరంతరం ఈ నామం జపిస్తే శివ సాయుజ్యం ప్రాప్తిస్తుంది అని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. భారతదేశంలోని అన్ని ద్వాదశ జ్యోతిర్లింగాలు ఉన్న శైవ క్షేత్రాల్లో ఈ మహాశివరాత్రి పండుగను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. మన రాష్ట్రంలో కూడా శివరాత్రి రోజున పంచారామాలలోని శివలింగాలను ఎవరి వీలును బట్టి వారు దర్శించడం శివుని సేవించి తరించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం.

- రేపాక రఘునందన్

## బీట్‌రూట్ ఖర్జూరం హల్వా



**కావాలసినవి :** బీట్‌రూట్ రసం-కప్పు, ఖర్జూరం-10 (వేడి నీళ్లల్లో కడిగి..కాసేపు నానబెట్టి, గుజ్జులా చేసుకోవాలి) పంచదార- పావు కప్పుపైనే, నెయ్యి-పావు కప్పు, ఏలకులు 2 . జీడిపప్పు-15 పైనే ఫుడ్‌కలర్-కొద్దిగా,

**తయారీ:** ముందుగా స్టవ్ ఆన్ చేసుకుని.. మంట చిన్నగా పెట్టుకోవాలి. కళాయి వేడికాగానే.. 1 టేబుల్ స్పూన్ నెయ్యి వేసుకుని.. అందులో జీడిపప్పు దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అనంతరం కళాయిలో ఇంకాస్త నెయ్యి వేసి.. ఖర్జూరం గుజ్జు వేసుకుని తిప్పుతూ ఉండాలి. మధ్యమధ్యలో నెయ్యి వేసుకుంటూ బాగా కలపాలి. తర్వాత సరిపడా పంచదార, బీట్‌రూట్ రసం, ఫుడ్ కలర్ వేసుకుని చిన్నగా గరిటెతో తిప్పుతూ ఉడికించుకోవాలి. మళ్లీ కొద్దిగా నెయ్యి వేసుకుని తిప్పాలి. ఏలకులు, జీడిపప్పు వేసుకుని కలపాలి. మిగిలిన నెయ్యి మొత్తం వేసుకుని. తప్పుతూ దగ్గర పడగానే స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఇప్పుడు ఒక బౌల్ లోపలంతా నెయ్యిరాసి..ఆ మొత్తం మిశ్రమాన్ని.. దానిలోకి తీసుకోవాలి. కాస్త చల్లారాక నచ్చిన షేప్‌లో కట్ చేసుకుంటే సరిపోతుంది.

# 'ఓ మహిళా నీకు వందనం'

**నేటి సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో ఉన్నతమైంది. అందుకే సృష్టికి మూలం స్త్రీ అన్నారు. ఒకప్పటి గృహిణి పాత్ర మాత్రమే కాదు, దేశాన్ని పాలించే ప్రభుత్వ అధికారులు, కార్పొరేటర్ రంగంలో దూసుకు వెళుతున్న ధీరవనితలు, వాణిజ్య రంగంలో వెలుగొందుతున్న అతివలు, క్రీడా రంగంలో కాంతులీనుతున్న క్రీడామణులుఇంకా ఆకాశంలో సగం అన్న మాటని నిజం చేస్తూ అంతరిక్షరంగంలో కూడా మహిళా శాస్త్రవేత్తలు, సామాన్య కుటుంబాన్ని నడిపించే అమ్మ వదిన అక్క ఇలా అన్ని పాత్రలని సమతూకం చేసుకుంటూ ఇంటా బయట బాధ్యతలు ఒత్తిడులు అన్నింటిని అధిగమిస్తున్నారు.**

అన్నింటతానై అన్నితానై ఎంతో ఆదర్శవంతంగా బాధ్యతల్ని నెరవేరుస్తున్నారు. ఇలా అన్ని రంగాలలో దూసుకు వెడుతూ ఒక్కో మెట్టు ఎదుగుతూ విశ్వ విజేతలుగా నిలుస్తున్న వీరందరినీ చూస్తే గర్వంగా ఉంటుంది. అతివల విజయాలకు హద్దులు లేవనిపిస్తుంది. ఇలాంటివారు పట్టణాల్లోనే కాదు నగరాల్లో, పల్లెల్లో కూడా వున్నారు. ఒక ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమదేవి, పివి సింధు, కల్పనాచావ్లా, సావిత్రిబాయి పూలే, పి.టి.ఉష, కోనేరు హంపి లాంటి ధీర వనితలు ఎంతోమంది పట్టణాల్లో కూడా ఉన్నారు. వీరందరిని చూసి మనమంతా ఎంతో గర్వపడాలి. వాళ్లకి కూడా చక్కని గుర్తింపునివ్వాలి. ఇలాంటి ప్రతిభా మూర్తులందరికి చక్కని గుర్తింపునిచ్చే సాధనం 'దృశ్య మాధ్యమం'. ఈ మహిళా దినోత్సవం రోజున వీరందరిని గుర్తుచేసుకుంటూ వీరిని స్ఫూర్తిగా తీసుకోవడం ఎంతయినా అభినందనీయం.




ఈ దృశ్య మాధ్యమాలలో సినిమాలు, టివిలు వస్తాయి ముందు అందరికీ అందుబాటులో ఉండే సాధనం టివి. ఇంట్లో నుంచే సమాచారమంతా మనకు తెలుస్తుంది. అంటే అరచేతిలో వైకుంఠమన్నమాట. అలాగే కొన్ని సినిమాల్లో మహిళల సానుకూల చిత్రీకరణ, వారి సాహసాలని, పురాణ స్త్రీల గురించి, ఇతిహాస స్త్రీల గురించి కళ్లకు కట్టినట్లు చూపిస్తారు. మనకి చక్కని ప్రేరణగా దృశ్యమాధ్యమం ఒకటే సహకరిస్తుంది. దీనిద్వారా చక్కని అవగాహనతో ఎంతోమంది చైతన్యవంతులవుతున్నారు. అలాగే దృశ్యమాధ్యమాల్లో వచ్చే చక్కని సమాచారాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి. టీవీల్లో కాని, రేడియోల్లో కాని, వార్తా పత్రికల్లోకాని ఎప్పుడు చెడుని దూషించకుండా పక్కన పెట్టి మనం మంచి విషయాలను మాత్రమే అవగతం చేసుకోవాలి. అలాగే పిల్లల్ని ఎప్పుడూ చదువుకే అంకితం చేయకుండా వాళ్లకి కూడా ఈ మాధ్యమాల ద్వారా చక్కని సానుకూలమైన స్ఫూర్తి దాయకమైన కార్యక్రమాలను చూపించాలి. అలాగే దానిలోని మంచిని వాళ్ళకి విపులీకరిస్తూ చెప్పి చక్కని రంగాన్ని ఎంచుకొని ఆ రంగంలో వాళ్లకి తర్ఫీదునిస్తూ వాళ్లని కూడా సమాజానికి ఆదర్శవంతంగా తయారు చెయ్యాలి. అలాగే 'సావిత్రిబాయి పూలే' ఈమె ఆడపిల్లల చదువుకోసం ఎంతో తపించింది. అవమానాలను సైతం భరించింది. అట్టడుగు వర్గాల మహిళల కోసం అలుపెరగని పోరాటం చేసిన ధీర వనిత, ఉత్తమ ఉపాధ్యాయురాలు, ఆదర్శ మహిళ. ఈమె అణిచివేతకు గురవుతున్న సామాజిక వర్గాల ఆడపిల్లల కోసం పాఠశాలలు కూడా స్థాపించి తానే స్వయంగా వారికి చదువు చెప్పించారు. ఇంకా మహిళల హక్కులే మానవ హక్కులని నినదించారు. సామాజిక కార్యకర్తగా, భర్తకు జీవిత సహచరిగా నిత్య చైతన్యంతో పనిచేసి అందరికీ, ఆదర్శంగా నిలిచారు. ఇంకా వితంతువులను అనాథలను చేరదీసి వారికి వివాహాలు జరిపించి ఆ కాలంలోనే సంచలనం సృష్టించారు.

అలాగే ప్రపంచ బ్యాడ్మింటన్‌లో పతకం సాధించిన తొలి భారత క్రీడాకారిణి పి.వి.సింధు క్రీడారంగంలో అడుగుపెట్టి చిన్న వయసులోనే పథకాలు సాధించిన ఈమె 'పద్మశ్రీఅవార్డు'ని కూడా సొంతం చేసుకుంది. అనేక ర్యాంకులు, రికార్డులు సృష్టించిన విశిష్ట మహిళ. ఈమె చిన్న వయసులోనే రాజీవ్ ఖేల్‌రత్న అవార్డుని సొంతం చేసుకున్న అద్భుత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి. సంచలనాలకు మారుపేరు, ఘనవిజయాలకు చిరునామా నేటి యువతకు ఆదర్శం పివి సింధు. అలాగే వీరవనిత రాణి రుద్రమదేవి,



కాకతీయ వంశానికి గొప్ప పేరు తెచ్చిన వీరవనిత. మహిళలు రాజ్యాధికారానికి అనర్హులు అన్న అప్పటి కాల పరిస్థితులకు వ్యతిరేకంగా ఉన్నా కూడా తండ్రి రుద్రమ దేవిని కుమారుడు లాగా పెంచారు. 14 సంవత్సరాల వయసుకే రాజ ప్రతినిధిగా ఉంది. 27 సంవత్సరాల పాటు విజయ వంతంగా రాజ్యాన్ని పరిపాలించింది. అనేక తిరుగుబాట్లను ఎదుర్కొంది. తన అపార శక్తి సామర్థ్యాలతో విజృంభించి కాకతీయ సామ్రాజ్యన్ని దశదిశల వ్యాపింపజేసిన ధీర వనిత. ఇంట్లో కుటుంబం అంతా కలిసి దృశ్యమాధ్యమాలని చక్కగా చూడొచ్చు. అమ్మమ్మలు, బామ్మలు కూడా పిల్లలకు చక్కగా అద్భుతమైన కథనాల్ని పిల్లలకి అర్థమయ్యేలా చెప్పి ఆ పసి మనసుల్లో ప్రతిభా మూర్తులుగా వెలుగొందే బీజాలు నాటినవారవుతారు.



అలాగే ఎయిర్ ఇండియాలో మహిళా కమాండర్లు, మహిళా పైలెట్లు అద్భుతంగా విధులు నిర్వహిస్తూ చరిత్ర సృష్టిస్తున్నారు. ఇంకా ఆకాశంలో సగం అన్న మాటను నేడు నిజం చేస్తూ అంతరిక్షంలోకి కూడా అడుగుపెడుతున్నారు మహిళా శాస్త్రవేత్తలు. వీళ్ళు ఇస్రోలో అనేక గగన విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. మహిళా వ్యోమగాములు రోదసీలో అడుగుపెట్టి తమ శక్తి సామర్థ్యాలు చూపించి నారీశక్తిని చాటిచెప్పారు. కల్పనా చావ్లా, సునీత విలియమ్స్ అంతరిక్షంలో భారత మహిళా కీర్తి పతాకాల్ని ఎగుర వేశారు. అలాగే మంగళయాన్ ప్రాజెక్టు విజయవంతంలో ముఖ్యపాత్ర పోషించిన రీతు ఖరిజాల్ ఉన్నారు. వీరికి ఆకాశమే హద్దు అంతరిక్ష పరిశోధనలకు, అంతరిక్షంలోను ఆమె, అన్నింట ముందున్నారు. ఆమె లేనిదే ఏదీ లేదని ఇస్రో మహిళా శాస్త్రవేత్తలు నిరూపించారు. వంటగదిలో గరిట తిప్పటమే కాదు భూమి చుట్టూ గ్రహాలను కూడా తిప్పగలమని ప్రకటించి మరీ నిరూపించారు. ఇలా ఎందరో మహిళలు. అన్నింటిని అధిగమించి తమ సత్తా దాటిని ఈ మహిళల్ని దృశ్యమాధ్యమంలో మనమంతా చూడడమే కాకుండా మన పిల్లలకి కూడా చూపించి మన పిల్లలు కూడా ఆ దిశగా ఎదిగేలా కృషి చెయ్యాలి. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పి మహిళ, నాణానికి రెండో వైపు అన్నట్టుగా మహిళలు అన్ని రంగాల్లో దూసుకు వెడుతున్నా కూడా కొంతమంది మహిళలు, బాలికలకు ఎదురీత తప్పడం లేదు. అంటే కొన్ని రకాల దాడులకు, లైంగిక వేధింపులకు, వరకట్న వేధింపులకు గురవుతూన్నరు. ఇటువంటి వారికి ముఖ్యంగా ఓదార్పు, అండదండలు ఎంతో ముఖ్యం. అప్పుడే దాడికి గురైన మహిళ, బాలిక తేరుకోగలుగుతుంది. అలాగే తల్లిదండ్రులు కూడా ఈ విషయం బయటకి తెలిస్తే తమ బిడ్డ జీవితం ఎక్కడ అబాసుపలవుతుందోనని నాలుగు గోడల మధ్య ఉంచకుండా సమాజం దృష్టికి, చట్టం దృష్టికి తీసుకురావాలి. ఇంకా చెప్పాలంటే ధైర్యం చేసి ప్రసారమాధ్యమాల దృష్టికి తీసుకువెడితే వారు ఇలా దాడులకు గురైన మహిళలకు న్యాయంచేకూర్చే విధంగాదాడి తీసుకువెళ్లి చివరి వరకు బాధిత మహిళలకు అండగా నిలబడి అవసరమైతే బాధితుల తరపున మాధనయమాలవారే పోరాడ ఆ మహిళలకు ప్రభుత్వంతరపున న్యాయం చేకూరేలా పోరాటంచేసి ఆమె తన కాళ్ల మీద తాను నిలబడేలా చక్కని మార్గాన్ని సూచించి ఆమె జీవితానికి పూలబాట వేస్తారు ఈ దృశ్య మాధ్యమాలవారు. ఇలా చేస్తేనే మహిళా దినోత్సవనికి సార్ధకత చేకూరుతుంది. అలాగే మహిళలు కూడా భవిష్యత్తులో ఎకునకవగా రాణించాలంటే ఇప్పుడు విజయపదంలో దూసుకు వెడుతున్న మహిళలని హైలైట్ చేసి చూపించాలి. మారుమూల దాగివునన మట్టిలో మాణిక్యాల్ని వెలికి తీద్దాం.వ ఆరి ప్రతిభకు పట్టం కడదాం, మహిళ దినోత్సవానికి సార్ధకత చేకూర్చుదాం. మహిళామతల్లులకు, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి

## నా సూపర్ ఉమన్ అమ్మ

జన్మ నివ్వడమే కాదు.. మంచి చెడ్డలు చెబుతూ, జీవిత పాఠాలు నేర్పుతూ బిడ్డకు తొలి గురువుగా మారుతుంది అమ్మ. తనకు స్ఫూర్తిప్రదాతగా, ఆదర్శ మూర్తిగా నిలుస్తుంది. అలా తననో వ్యక్తిగా, శక్తిగా మార్చిన మహిళా మూర్తి తన తల్లే అంటున్నారు దేశ ప్రధానినరేంద్ర మోడీ. ఆమె నిరాడంబరత, పంచిన నిష్కల్మషమైన ప్రేమే తనలో అన్నివిధాలుగా స్ఫూర్తి రగిలించిందని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. ప్రతిభ ఉన్న మహిళల్ని ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందే ఉంటారు ప్రధాని మోడీ. మహిళా సాధికారతకు పెద్ద పీట వేసేలా ఆయన చేసే ప్రసంగాలు, ప్రారంభించే కార్యక్రమాలు ఎంతోమంది మహిళల్లో స్ఫూర్తి నింపుతుంటాయి. ఇలా మహిళల పట్ల తనలో గౌరవమర్యాదలు రెట్టింపు కావడానికి తన తల్లి హీరాబెన్ మోడీ అందించిన స్ఫూర్తే కారణమంటున్నారాయన. చిన్నవయసు నుంచే ఎన్నో కష్టాలకోర్చి ఆమె దృఢంగా నిలబడిన తీరే తనలో అడుగడునా స్ఫూర్తి నింపిందంటున్నారు.

**అమ్మే ఓ డాక్టర్ ...** అందరమ్మల్లాగే మా అమ్మ కూడా ఎంతో నిరాడంబరంగా జీవితాన్ని గడిపింది. తన చిన్న వయసులోనే మా అమ్మమ్మ చని పోవడంతో తల్లి లేకుండానే పెరిగింది. మట్టి గోడల మధ్యే తన బాల్యాన్ని గడిపింది. ఎలాంటి కష్టమొచ్చినా సానుకూల దృక్పథంతో ఎదుర్కొనేది. ఇంటి పనులన్నీ త్వరత్వరగా ముగించుకొని చరఖా తిప్పేది. ఇలా ఇంటి ఆర్థిక పరిస్థితుల్ని చక్క దిద్దడానికి తన వంతుగా సహకరించేది. మా అమ్మకు



పదహారేళ్లకే పెళ్లైంది. అయినాఅత్తారింట్లోనూ ఆమెకు ఆర్థిక కష్టాలు తప్పలేదు. చదువుకుందామన్న కోరిక ఉన్నా చదువుకోలేని పరిస్థితి. అందుకే మమ్మల్ని ఉన్నత చదువులు చదివించాలని సంకల్పించుకుంది. అమ్మకు ఆయుర్వేదంలో పట్టుంది. అందుకే చదువు లేకపోయినా ఊళ్లో ఎవరికి ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా సహజచిట్కాలతోనే నయం చేసేది. అందుకే అమ్మను ఊళ్లో అందరూ ఓ డాక్టర్‌లా చూసేవారు. 'దోసి మా' అంటూ ప్రేమగా పులిచే వారు.

**చెలి చిట్కా**

ఏదైనా వంటకం మాడిపోయి గిన్నెకు అంటుకపోతే వెంటనే గిన్నెను బోర్లించి చల్లనినీరుపోసి గిన్నెకు అంటుకోకుండా ఊడిపోతుంది.

## ఏక్యూఐ ఉమెన్ అంబాసిడర్



**సరోజ్ బెన్, జరీనా, ముంతాజ్‌లాంటి** సామాన్య మహిళలు తమలాంటి సామాన్యుల కోసం వాయు కాలుష్యంపై ఢిల్లీ గల్లీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పోర్టబుల్ ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) మానిటర్‌లతో వాయు కాలుష్య నివారణకు మన వంతుగా చేయాల్సింది' అనే అంశంపై ప్రచారం చేస్తున్నారు. ఢిల్లీలోని నందనగిరి ప్రాంతం. చేతిలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మానిటర్‌తో 39 సంవత్సరాల సరోజ్‌బెన్ ఇద్దరు ముగ్గురు మహిళలతో మాట్లాడుతున్నప్పుడు విషయం ఏమిటీ? అని అడుగుతూ మరో ఇద్దరు మహిళలు, ఆ తరువాత మరో ముగ్గురు మహిళలు వచ్చారు. అడిగిన వారికల్లా ఓపిగ్గా చెబుతోంది సరోజ్.


మీ ఏరియాలో వాయుకాలుష్యం ప్రమాదకరమైన స్థాయిలో ఉంది. ఉంటూ ప్రారంభించి ఆ సమస్య తలెత్తడానికి కారణాలు, దీని ప్రభావం వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, నివారణ చర్యలు.. మొదలైన వాటి గురించి చెబుతూ పోయింది. మీరు గవర్నమెంట్ ఆఫీసరా? అని ఎవరో అడిగారు. కాదమ్మా నేనూ నీలాగే గృహిణిని. పెరుగుతున్న వాయుకాలుష్యం గురించి బాధపడి, కాలుష్య నివారణకు నా వంతుగా ఏదైనా చేయాలని ఇలా వీధులు తిరుగుతున్నాను అని చెప్పింది సరోజ్. సరోజ్ బెన్ మాత్రమే కాదు గ్రాస్‌రూట్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ మహిళా హౌజింగ్ ట్రస్ట్ కమ్యూనిటీ మూమెంట్ హెల్ప్ ఢిల్లీ బ్రీత్ ప్రభావంతో ఎంతోమంది సామాన్య మహిళలు వాయు కాలుష్యంపై అవగాహన చేసుకున్నారు. తమలాంటి వారికి అవగాహనకలిగించడానికి వాడా వాడా తిరుగుతున్నారు.

కాలుష్య సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి, సాధారణ పౌరుల్లో వాయు కాలుష్యంపై అవగాహన కలిగించడానికి మహిళా హౌజింగ్ ట్రస్ట్, హెల్ప్ ఢిల్లీ బ్రీత్ సంస్థలు సామాన్య మహిళలకు శిక్షణ ఇస్తున్నాయి. పోర్టబుల్ ఏక్యూఐ మానిటర్‌తో ఢిల్లీలోని గల్లీలు తిరుగుతూ వాయుకాలుష్య నివారణపై ప్రచారణ నిర్వహిస్తున్న ఈ మహిళలు 'ఏక్యూఐ ఉమెన్ అంబాసిడర్‌లుగా గుర్తింపు పొందారు.

ఉపన్యాసం ఇచ్చినట్లు కాకుండా మన ఇంటి పరిసరాల్లో ప్రమాదం పొంచి ఉంటే ఎలా చెబుతామో అలా వాయు కాలుష్యం గురించి చెబుతాను. ఉదాహరణతో అర్థమయ్యేలా చెబుతాను. పెద్దవాళ్లకే సాధ్యం కాని పెద్ద సమస్య ఇది. మన వల్ల ఏమవుతుంది అని కొందరు అంటారు. మీలా అందరూ అనుకోవడం వల్ల అది పెద్ద సమస్యగా మారింది అని నేను అంటాను. మొదటగా మీరు చేయాల్సింది మీ పెరట్లో ఒక మొక్క నాటడం అని సలహా ఇస్తాను. నేను చెప్పింది వారికి నచ్చినట్లు వారి హావభావాలను బట్టి గ్రహిస్తాను అంటుంది ఏక్యూఐ అంబాసిడర్ ముంతాజ్. ఐక్యూఐ అంబాసిడర్‌ల కృషి వృథా పోవడం లేదు. ఇప్పుడు ఎంతో మంది కాలుష్యాన్ని నియంత్రించే చర్యల గురించి నిర్మాణాత్మకంగా మాట్లాడుతున్నారు. వారు పెద్ద చదువులు చదువుకుననవారేమీ కాదు. సామాన్య మహిళలు, ఏక్యూఐ అంబాసిడర్‌ల విజయానికి ఇది ఒక ఉదాపరణ.

**బాకాపూర్..** మహారాష్ట్రలో రెండువేల గడపలున్న ఓ చిన్న గ్రామం. ఊరి పెద్దలు తీసుకొచ్చిన ఓ మార్పు ఎంతోమంది ప్రశంసలు అందుకుంటోంది. అదేంటంటారా.. సాధారణంగా ఇల్లు మగవారి పేరు మీద ఉండటం చూస్తుంటాం. పుట్టింటివాళ్లు ఇస్తే తప్ప. కానీ

## అక్కడ ఇళ్లన్నీ మహిళల పేరుమీదే !




ఇక్కడ మాత్రం ప్రత్యేకం. ఈ ఊళ్లో ప్రతి ఇల్లూ, ఆ ఇంటి మహిళల పేరుమీదనే ఉంటుంది. ఒక్క ఇల్లు కూడా మగవారి పేరు మీద ఉండదట. అంతగా ఉండాల్సి వస్తే. కో-ఓనర్‌గా మహిళ తప్పనిసరట. ఏ గడప దగ్గరకు వెళ్లినా, ఇంటిముందు నేమ్ ప్లేట్‌పై యజమాని పేరు మహిళదే ఉంటుంది. అయితే వీళ్ల ఈ నిర్ణయం తీసుకోవడానికీ ఓ కారణముందట. వ్యసనాలకు బానిసైన కొందరు మగవాళ్ల ఇంటిని అమ్మేయాలని ప్రయత్నించడంతో ఇతర కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ పెద్దలు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల మహిళలకు ఇంటిపై హక్కు మాత్రమే కాకుండా, ఆర్థిక భద్రతా ఉంటుందని భావించారట. ఇప్పుడు బాకాపూర్‌లో ఎవరైనా ఇంటిని కొనాలన్నా, అమ్మాలన్నా అందుకు ఆ ఇంటి మహిళల అనుమతి తప్పనిసరి! లింగ సమానత్వాన్ని పాటించడంలో రెండడుగులు ముందే ఉన్న ఈ గ్రామం దేశానికే స్ఫూర్తి అనడంలో అతిశయోక్తి లేదు కదూ!

## టీనేజర్లు ఏం వాడొచ్చు ?

అడపాదడపా పలకరించే యాక్నే, స్నేహి తుల ప్రభావం ఏదైతేనేం. టీనేజర్లలో తెలియకుండానే స్కిన్ కేర్‌పై ఆసక్తి మొదలవుతుంది. వీళ్లకి పిల్లలవీడ వాడలేము, అలాగని పెద్దవాళ్లవీ సరిపడవు. కాస్త పెద్దయ్యాక స్కిన్ కేర్ రొటీన్ అనుకుంటాం. కానీ, ఇప్పటినుంచి ప్రారంభించొచ్చు అంటారు నిపుణులు.

✦ హార్మోనుల్లో మార్పులతో చర్మ తీరులో మారులొస్తాయి. అతిగా విడుదలయ్యే నూనెలు యాక్నేకి దారి తీస్తాయి. మనకు చిన్నవే కానీ వారి ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. పైగా ఇప్పటినుంచి తీసుకునే జాగ్రత్త దీర్ఘకాలంలో సాయపడుతుంది కూడా!

✦మామూలుగానే వీరికి సీబమ్ ఎక్కువగా విడుదలవుతుంది. అంతమాత్రాన జిడ్డు చర్మం అనుకోవాల్సిన పనిచేలేదు. అందుకోసం జిడ్డు, పొడి కాంబినేషనల్ వాళ్లది ఏ చర్మతీరో ఒక రోజంతా గమనించండి. దాని ఆధారంగా ఫేస్‌వాష్‌నో సబ్బునో ఎంపిక చేస్తే సరి. ఉదయం, రాత్రి నిద్రపోయే ముందు తప్పక ముఖం శుభ్రం చేసుకునేలా చూడాలి. ✦ జిడ్డు చర్మతత్వం అయినా సరే, మాయిశ్చరైజర్ తప్పక వాడాలి. లైట్ వెయిట్ రకాలను ఎంచుకుంటే చర్మానికి తేమా అందుతుంది. యుకె కూడా దరిచేరదు. వాటితోపాటు ఎండలో తిరిగే అవకాశముంటే సన్‌స్క్రీన్‌నీ జోడిస్తే సరిపోతుంది.



✦ వీళ్ల చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. కాబట్టి, అలర్జీలు, దురదలకు అస్కారమెక్కువ. కాబట్టి, ఉత్పత్తుల్లో ఆల్కహాల్, సల్ఫేట్లు, గాఢ రసాయనాలు, కృత్రిమ సువాసనలు లేకుండా చూసుకోవాలి. బిపిఎ, థాలేట్లు, పారాబెన్లు ఉనననవాటికీ దూరంగా ఉంచాలి.

# తొలిరోజు చెలరేగిన బౌలర్లు



## 218 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్

### భారత్ 135/1 వద్ద ముగిసిన తొలిరోజు ఆట

**ధర్మశాల:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే సిరీస్ కైవసంచేసుకున్న భారత్ఐదో టెస్టులో కూడా పట్టు చూపిస్తోంది. ధర్మశాలలో జరుగుతున్న ఈ టెస్టులో తొలిరోజు ఆటలో టీమిండియా ప్లేయర్లు ఆల్‌రౌండ్‌ప్రదర్శనతో అదరగొట్టారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 218 పరుగులకే కుప్పకూల్చారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో తొలిరోజు ఆటముగిసే సమయానికి 135/1తో నిలిచింది. ఇంగ్లండ్ స్కోరుకంటే 83 పరుగులు వెనకబడింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు ఓపెనర్లు శుభారంభం ఇచ్చారు. తొలి వికెట్‌కు 64 పరుగులుజోడించారు. బెన్‌డకెట్ 27ను ఔట్‌చేసిన కుల్దీప్‌యాదవ్ టీమిండియాకు తొలి వికెట్ అందించాడు. మరో ఓపెనర్ జాక్‌క్రాలీ ధాటిగా బ్యాటింగ్‌చేయడంతో ఇంగ్లండ్ ఒదశలో 100/1వద్ద నిలిచింది ఇదే సమయంలో కుల్దీప్ మ్యాజిక్‌చేసి ఓలిపోప్‌ను 11 పరుగులవద్దబెయిర్‌స్టోను 29 పరుగులవద్ద బెన్‌స్టోక్స్‌ను పరుగులే చేయనీయకుండా ఔట్‌చేసాడు. రవీంద్ర జడేజాకూడా 26 పరుగులవద్ద రైట్‌ను ఔట్‌చేయడంతో ఇంగ్లండ్ వేగంగా వికెట్లు నష్టపోయింది. రవిచంద్రన్ అశ్విన్ సైతం వికెట్ల వేటను ప్రారంభించడంతో ఇంగ్లండ్ 183 పరుగులకే 8 వికెట్లు కోల్పోయింది. దీనితో ఆజట్టు 200 పరుగులు అయినాచేస్తుందా అనిపించింది. కానీ బెన్‌ఫోక్స్ 24 షాట్లు ఆడటంతో ఇంగ్లండ్ స్కోరు200 దాటింది. చివరకు 218 స్కోరు వద్దనే ఫోక్స్ ఆండర్సన్‌ను ఔట్‌చేసి రవిచంద్రన్ అశ్విన్ ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. ధర్మశాల పిచ్ పేసర్లకు అనుకూలిస్తుందని భావించినా స్పిన్నర్లుచెలరేగిపోయారు. 21 ఓవర్లు వేసిన బుమ్రా, సిరాజ్‌లు ఒక్క వికెట్ తీయలేకపోయారు. కుల్దీప్‌యాదవ్ ఐదు, వందో టెస్టు ఆడుతున్న రవిచంద్రన్ అశ్విన్ నాలుగు, రవీంద్ర జడేజా ఒక వికెట్‌తీసారు. తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఓపెనర్లు జైస్వాల్, రోహిత్‌శర్మలు మెరుపు ఆరంభం అందించారు. ఈ సిరీస్‌లో లీడింగ్‌రన్ స్కోరర్‌గా ఉన్న జైస్వాల్‌మరోసారి చెలరేగాడు. వన్డే తరహా బ్యాటింగ్‌చేసాడు. దీనితో భారత్ 20 ఓవర్లలోనే వందపరుగుల మార్కు దాటేసింది. అర్ధసెంచరీ తర్వాత షోయబ్ బషీర్ బౌలింగ్‌లోయశస్విజైస్వాల్ 57 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. దీనితో 104 పరుగులవద్ద టీమిండియా తొలి వికెట్ కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ రోహిత్‌శర్మ 52కు జతకలిసిన శుభ్‌మన్‌గిల్ 26 పరుగులుచేసి మరో వికెట్ పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీనితో భారత్ తొలిరోజు ఆటను 135/1వద్దనే ముగించింది. ఇంకా 83 పరుగులు ఇంగ్లండ్‌తో వెనుకబడి ఉంది.

# రికార్డుల రన్‌మెషిన్ యశస్విజైస్వాల్




**ధర్మశాల:** టెస్టుల్లో సూపర్‌ఫామ్‌ను కొనసాగిస్తున్న టీమిండియా యువ బ్యాటర్ యశస్విజైస్వాల్ విరాట్‌కోహ్లీ పేరిట ఉన్న ఒక రికార్డుబ్రేక్‌చేసాడు. ఇంగ్లండ్‌పై ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులుచేసిన భారత బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో మొదటి నాలుగు మ్యాచ్‌ల్లో జైస్వాల్ 655పరుగులుచేసాడు. 2016లో స్వదేశంలో ఇంగ్లండ్‌తోజరిగిన టెస్టు సిరీస్‌లో కోహ్లీ 655 పరుగులుచేసాడు. ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐదో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లోయశస్వి జైస్వాల్ 58 బంతుల్లో నాలుగుఫోర్లు మూడు సిక్స్‌లతో 57 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ జట్టుపై అత్యధికంగా 712 పరుగులుచేసిన భారత క్రికెటర్‌గా ఘనత సాధించాడు. ఒక ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో 700కిపైగా పరుగులుచేసిన రెండో భారత ఆటగాడిగా కూడా జైస్వాల్‌రికార్డు సాధించాడు. సునీల్ గవాస్కర్ వెస్టిండీస్‌పై రెండుసార్లు అటే 774 పరుగులు 1971లోను, 1979లో 732 పరుగులు సాధించాడు. టెస్టుల్లో అతితక్కువ మ్యాచ్‌ల్లో వెయ్యిపరుగులు పూర్తిచేసిన ఆటగాడిగాను యశస్వి రికార్డుసాధించాడు. అంతకుముందు సునీల్‌గవాస్కర్, ఛతేశ్వర్‌పుజారా 11 మ్యాచ్‌ల్లో ఈ రికార్డుసాధించారు. అరంగేట్రంచేసిన అనంతరం తక్కువ రోజుల్లో అంటే 239 రోజుల్లోనే వెయ్యిపరుగులుచేసిన ఘనత యశస్వికి దక్కింది. 14 ఇన్నింగ్స్‌లో వినోద్‌కాంబ్లీచేస్తే జైస్వాల్ 16 ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించాడు. టెస్టుల్లో ఒకే జట్టుపై అత్యధిక సిక్స్‌లు కొట్టిన భారత బ్యాటర్‌కూడా జైస్వాలే. ఇంగద్లండ్‌పై 26 సిక్స్‌లు కొట్టి ఆస్ట్రేలియాపై 25 సిక్స్‌లు కొట్టిన సచిన్ రికార్డుబ్రేక్‌చేసాడు.

## దినేశ్ కార్తీక్‌కు చివరి ఐపిఎల్ ఇదే?

**ధర్మశాల:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ దినేశ్‌కార్తీక్ ఐపిఎల్‌కు వీడ్కోలు పలకనున్నాడు. మార్చి 22నుంచి ప్రారంభించే ఐపిఎల్ 17వ సీజన్ కార్తీక్‌కు చివరిసీజన్. దీని తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌నుంచి రిటైర్మెంట్‌పై కార్తీక్ నిర్ణయం తీసుకుంటాడని బిసిసిఐ వర్గాలు కొన్ని తెలిపాయి. ఐపిఎల్‌లో అత్యంత సీనియర్ అయిన వికెట్ కీపర్ బ్యాటర్లలో డీకే ఒకడు. 2008 నాటి తొలి ఎడిషన్‌నుంచి అన్ని సీజన్లలో



ఆడాడు. ఈ లీగ్ టోర్నీలో ఇప్పటివరకూ ఇరుజట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2008 నాటి ఢిల్లీ డేర్‌డెవిల్స్ నేటి ఢిల్లీకేపిటల్స్‌తో ఐపిఎల్ కెరీర్‌ప్రారంభించాడు. తర్వాత కింగ్స్ ఎలెవెన్ పంజాబ్, ముంబయి ఇండియన్స్, గుజరాత్ లయన్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్లకు ఆడాడు. ప్రస్తుతం ఆర్సీబీకి కొనసాగుతున్నాడు. 16 సీజన్లలో ఇప్పటివరకూ 242 మ్యాచ్‌లు ఆడిన కార్తీక్ 4516 పరుగులుచేసాడు. వీటిలో కొన్ని 20 అర్ధశతకాలున్నాయి. కీపర్‌గా 141 క్యాచ్‌లు పట్టాడు. 36 స్టంపౌట్లు చేసాడు. 2022 టి20లో పెద్దగా రకాణించలేదు. తర్వాతనుంచి జాతీయ జట్టుకు డీకే దూరంగా ఉంటున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లకు వాఖ్యాతగా మారాడు. 2004లో సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రంచేసిన ఆతడు 26 టెస్టులు ఆడాడు. 1025 పరుగులుచేసి 57 క్యాచ్‌లు ఆరు స్టంపింగ్‌లు తన ఖాతాలో వేసుకున్నాడు. చివరిగా 2018లో టెస్టు మ్యాచ్ ఆడాడు. వన్డేల్లో 94 మ్యాచ్‌లు ఆడిన డికే 1752 పరుగులుచేసాడు. కీపర్‌గా 64 క్యాచ్‌లు పట్టుకున్నాడు.



## అశ్విన్ హుందాతనానికి నెటిజన్లు ఫిదా

**ధర్మశాల:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో చివరి టెస్టుమ్యాచ్ తొలిరోజు ఆటలో అశ్విన్‌వ్యవహరించిన ధోరణి అందరినీ ఆకట్టుకుంది. ఇంగ్లండ్ ఆల్ ఔట్ అయ్యాక మైదానాన్ని వీడే సమయంలో కుల్దీప్ యాదవ్ అంపైర్ నుంచి బంతిని తీసుకుని వందో టెస్టు ఆడుతున్న అశ్విన్‌కు అందించాడు. అయితే బంతిని తాను తీసుకునేందుకు నిరాకరించిన అశ్విన్ ఐదు వికెట్ల హాల్‌సాధించిన కుల్దీప్‌కు తిరిగి ఇచ్చేసాడు. కుల్దీప్ నవ్వుతూ తిరిగి బంతిని అశ్విన్‌వైపు విసరగా సిరాజ్ అందుకుని దాన్ని అశ్విన్‌కు ఇచ్చాడు. బంతిని తీసుకుని అందరికంటే ముందు నడువు భయ్యా అని కుల్దీప్ చెపుతుంటే ఆతడిని వారించిన అశ్విన్ఐదు వికెట్లు తీసావ్ కదా అందుకే నువ్వే బంతిని తీసుకుని అందరికంటేముందు నడువు అంటూ కుల్దీప్‌చేతిలో బంతినిపెట్టాడు. ఇక తప్పనిస్థితిలో అశ్విన్‌నుంచి బంతిని తీసుకున్న కల్దీప్‌ప్రేక్షకులకు బంతిని చూపిస్తూ మైదానం వెలుపలకు నడుస్తూ ముందుకు సాగాడు. ఇన్నింగ్స్ ముగిసాక జట్టును లీడ్‌చేసే క్రమంలో అశ్విన్‌కుల్దీప్‌మధ్య జరిగిన ఈ ఘటన అందరినీ ఆకట్టుకుంది. వందో టెస్టు ఆడుతున్న అశ్విన్ తాను ముందుకువెళ్లకుండా అద్భుతప్రదర్శనచేసిన తన సహచరుడిని ముందు నడవాలని చెప్పడం చూసిన నెటిజన్లు ఎంతో హుందాగా అశ్విన్ వ్యవహరించాడని ప్రశంసలుకురిపించారు.

## సన్‌రైజర్స్ కొత్త జెర్సీ



**ముంబయి:** ఐపిఎల్ కొత్తసీజన్‌కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ కొత్త జెర్సీని ప్రకటించింది. స్టార్‌పేసర్ భువనేశ్వర్‌కుమార్ ఈజెర్సీని గురు వారం విడుదలచేసాడు. ఆరెంజ్ కలర్ షర్ట్, బ్లాక్ కలర్ నెక్‌తో ఉన్న ఈ జెర్సీలో స్పాన్సర్లు స్పష్టంగా కనిపించేలా రూపొందించారు. గతేడాది జెర్సీలో టీషర్ట్ ముందు అంతా ప్లెయిన్‌గా ఉండగా ఈసీజన్‌లో మాత్రం టీషర్ట్ ఈస్టన్‌కకేఫ్ సన్‌రైజర్స్ జెర్సీని పోలిఉంది. గురువారం ఈజెర్సీతో భువనేశ్వర్ ఫోటోలకు ఫోజులిచ్చాడు. హైదరాబాద్‌లోని వేడిని బయటపెట్టేందుకు సిద్ధం ఐపిఎల్ 2024 కోసం మాసరికొత్త జ్వలించే కవచం అంటూ క్యాప్షన్ ఇచినచంది. అయితే ఈజెర్సీపై ఫ్యాన్స్ భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరికి ఈజెర్సీ నచ్చితే మరికొందరు పెదవి విరిచారు. ఎస్ఎ20 జెర్సీని తెచ్చి కొత్తజెర్సీ అంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఐపిఎల్ 17లో సన్‌రైజర్స్ తన తొలిమ్యాచ్‌ను ఈనెల 23ను ఆడుతుంది. కెకెఆర్ జట్టుతో తలపడుతుంది. తిరిగి 27న సన్‌రైజర్స్ తొలతిమానయచ్ ముంబయి ఇండియన్స్‌తో ఆడుతుంది.

## టెస్టుల్లో 50 వికెట్లు కుల్దీప్ రికార్డు



**ధర్మశాల:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 72 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీసి విజృంభించాడు. జానీ బెయిర్‌స్టోను ఔట్‌చేయడంద్వారా కుల్దీప్ టెస్టుల్లో 50 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. భారత్ తరఫున టెస్టుల్లో వేగంగా బంతులపరంగా 50 వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. కుల్దీప్‌కేవలం 1871 బంతుల్లోనే 50 వికెట్లు సాధించాడు. అంతకుముందు ఈరికార్డు అక్షర్‌పటేల్ 2205 బంతుల్లో 50 వికెట్లు తీసాడు. జస్‌ప్రీత్‌బుమ్రా 2520 బంతుల్లో 50 వికెట్లు తీసాడు. ఇపుడు కేవలం 1871 బంతుల్లోనే కుల్దీప్ యాదవ్ 50 వికెట్లు సాధించాడు. లెగ్‌బ్రేక్, గూగ్లీలతో ఇంగ్లండ్ నడ్డివిరిచిన కుల్దీప్ సుదీర్ఘ ఫార్మాట్‌లో 50 వికెట్ల క్లబ్‌లోచేరాడు. టెస్టుల్లో ఈఫీట్ సాధించిన మూడో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా కుల్దీప్ రికార్డు సాధించాడు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ పాల్ ఆడమ్స్, ఇంగ్లండ్ స్పిన్నర్ జానీ వార్డేలు ఈ జాబితాలో కుల్దీప్‌కంటే ముందున్నారు. ఆడమ్స్ 134, జానీ 102 వికెట్లుతీసాడు.

# పారమౌంట్ గ్లోబల్ రిలయన్స్ పరం!

**ముంబై, మార్చి 7:** తాజాగా ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో అమెరికన్ మీడియా గ్రూప్ భారతీయ వ్యాపారాన్ని కొనుగోలు చేయవచ్చని తెలుస్తోంది. యుఎస్ మీడియా గ్రూప్ పారమౌంట్ గ్లోబల్ భారతదేశంలో తన మీడియా జాయింట్ వెంటర్ వాటాను విక్రయించడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో చర్చలు జరుపుతోందని తెలిసింది. ఈ వాటా విక్రయం ద్వారా పారమౌంట్ గ్లోబల్‌కు 550 మిలియన్ డాలర్లు రానున్నాయి. ఈ మొత్తాన్ని రుణాల చెల్లింపులకు వినియోగించనున్నట్లు తెలుస్తోంది. పారమౌంట్ గ్లోబల్ రిలయన్స్ ఇండస్ట్రీస్ 'వయాకామ్18' జాయింట్ వెంచర్‌తో కలిసి భారతీయ మీడియా పరిశ్రమలో పని చేస్తున్న విషయం విదితమే. ఈ జాయింట్ వెంచర్ నెట్‌వర్క్18 మీడియా అండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ పేరుతో స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయింది. వాటాల విక్రయ చర్చల నేపథ్యంలో గురువారం పారమౌంట్ స్టాక్ 5శాతం పెరిగింది. దీంతో కంపెనీ ఒక్కో షేరు ధర రూ.90.40కి చేరింది. దీనికి ముందు అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ భారతీయ వ్యాపారాన్ని కొనుగోలు చేసేందుకు ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ డీల్‌లో ప్రధాన వాటా రిలయన్స్ ఇండస్ట్రీస్‌కి చెందుతుంది. ఈ కొత్త సంస్థలో రిలయన్స్ ఇండస్ట్రీస్ 16.34శాతం, వయాకామ్18 46.82శాతం, డిస్నీ 36.84శాతం వాటాలను హోల్డ్ చేయనున్నట్లు తెలిసింది. వయాకామ్18 అనేది రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థ. అంటే కొత్తగా ఏర్పడనున్న కంపెనీలో రిలయన్స్ గ్రూప్ ప్రత్యక్షంగా, పరోక్షంగా మొత్తంగా 63.16శాతం వాటాను కలిగి ఉంటుంది. విలీనం తర్వాత ఏర్పడిన సంస్థకు ముఖేష్‌అంబానీ భార్య నీతా అంబానీ చైర్‌పర్సన్‌గావ్యవహరిస్తారని తెలుస్తోంది. ఈ డీల్ మొత్తం విలువ రూ.70 వేల కోట్లుగా ఉంది.




# టాప్‌గేర్‌లో ఆటోమొబైల్ సేల్స్

**న్యూఢిల్లీ, మార్చి 7:** ఫిబ్రవరిలో వాహన రిటైల్ విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 13శాతం పెరిగినట్లు ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య ఫాడా గురువారం వెల్లడించింది. ప్రయాణికుల, ద్విచక్ర వాహనాలు సహా అన్ని విభాగాల్లో అమ్మకాలు పుంజుకున్నాయని తెలిపింది. క్రితం యేడాది ఇదే నెల్లో 17,94,866 యూనిట్ల విక్రయాలు నమోదవగా, ఈ సారి ఆసంఖ్య 20,29,541 కు చేరినట్లు తెలిపింది. ప్రయాణికుల వాహన విక్రయాలు 2023 ఫిబ్రవరిలో 2,93,803 యూనిట్లుగా నమోదయ్యాయి. ఈ సారి అవి 12 శాతం పెరిగి 3,30,107కు చేరాయి. ఫిబ్రవరిలో ఈ విభాగంలో ఇప్పటి వరకు ఇవే రికార్డు విక్రయాలని ఫాడా తెలిపింది. కొత్త కార్ల విడుదల, వాహనాలు అందుబాటులో ఉండడమే అందుకు దోహదం చేసినట్లు వివరించింది. ద్విచక్రవాహన అమ్మకాలు వార్షిక ప్రాతిపదికన 13శాతం పెరిగి 14,39,523 యూనిట్లకు



చేరాయి. గ్రామీణప్రాంతాల్లో గిరాకీ, ప్రీమియం మోడళ్లకు డిమాండ్, ఎంట్రీ లెవెల్ బైక్‌లకు ఆదరణ వంటి అంశాలు విక్రయాలకు దన్నుగా నిలిచినట్లు ఫాడా పేర్కొంది. పెళ్లిళ్ల సీజన్, ఆర్థిక పరిస్థితులు మెరుగవ్వడం కూడా కలిసొచ్చినట్లు తెలిపింది. వాణిజ్య వాహన విక్రయాలు క్రితం యేడాదితో పోలిస్తే ఐదుశాతం పెరిగి 88,367 యూనిట్లకు చేరాయి. ఎన్నికల సీజన్ నేపథ్యంలో కొనుగోళ్ల వాయిదా వంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ఈ విభాగంలో వృద్ధి నమోదు కావడం విశేషమని ఫాడా అభిప్రాయపడింది. త్రిచక్ర వాహన అమ్మకాలు 24శాతం పెరిగి 94,918 యూనిట్లకు చేరాయి. ట్రాక్టర్ల విక్రయాలు 11శాతం పెరిగి 76,626కు పెరిగాయి. వాహన విక్రయాలకు రాబోయే రోజుల్లోనూ సానుకూలతలు ఉన్నాయని ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వాతావరణం ప్రోత్సాహకరంగా ఉందన్నారు. ప్రీమియం, ఎంట్రీ లెవెల్ ద్విచక్ర వాహనాలకు డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ఆర్థికసంవత్సరం ముగింపు నేపథ్యంలో వాణిజ్య, త్రిచక్ర వాహన విక్రయాలు కూడా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ సూచీలు





**ముంబై, మార్చి 7:** స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో గురువారం ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా ఒడుదుడుకులకు లోనయ్యాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 74,245 వద్ద, నిఫ్టీ 22,523 వద్ద సరికొత్త జీవనకాల గరిష్టాలను నమోదు చేశాయి. చివర్లో అమ్మకాల ఒత్తిడిలో ఆరంభ లాభాలను కోల్పోయి ఫ్లాట్‌గా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 33.40 పాయింట్లు లాభపడి 74,119.39 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 19.50 పాయింట్లు లాభపడి 22,493.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 6 పైసలు పెరిగి రూ.82.77వద్ద నిలిచింది. టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 82.34 వద్ద కొనసాగుతుండగా, బంగారం 2,165 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## 6% పెరిగిన ఇంధన వినియోగం

**ముంబై, మార్చి 7:** దేశంలో ఇంధన వినియోగం పెరిగింది. వార్షిక ప్రాతిపదికన ఈ యేడాది ఫిబ్రవరిలో 5.7శాతం వృద్ధి నమోదైనట్లు ప్రభుత్వ గణాంకాలు గురువారం వెల్లడించాయి. దేశవ్యాప్తంగా ఫ్యాక్టరీ కార్యకలాపాలు పెరగడమే ఇందుకు కారణమని చమురు మంత్రిత్వ శాఖలోని పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ (పిపిఎసి) డేటా పేర్కొంది. సమీక్షించిన నెలలో మొత్తం ఇంధన వినియోగం 1.97 కోట్ల మెట్రిక్ టన్నులకుచేరింది. గతేడాది ఇదే నెలలో దేశీయంగా 1.86 కోట్ల మెట్రిక్ టన్నుల ఇంధనం వాడినట్లు పిపిఎసి డేటా వివరించింది. రోజువారీగా కూడా జనవరిలో నమోదైన 47.4 లక్షల బ్యారెళ్ల కంటే గత నెల 5.1 శాతం పెరిగింది. గడచిన కొద్ది నెలల నుంచి దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి కారణంగా పెరుగుతున్న డిమాండ్‌ను ఇంధన వినియోగం సూచిస్తుందని కెప్లర్‌కు చెందిన విశ్లేషకులు విక్టర్ కటౌనా చెప్పారు. ఇదే సమయంలో డీజిల్ వినియోగం చరిత్రలో మొదటిసారిగా రోజుకు 20 లక్షల బ్యారెళ్లను అధిగమించింది. ఇది రాబోయే జూన్ నెలలో కొత్త రికార్డులను చేరవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రధానంగా ట్రక్కులు, కమర్షియల్ వాహనాల్లో డీజిల్ వాడకం ఎక్కువ కావున అమ్మకాలు ఫిబ్రవరిలో 6.2 శాతం 74.4 లక్షల టన్నులకు చేరాయి. పెట్రోల్ అమ్మకాలు గతేడాదితో పోలిస్తే 8.9 శాతం పెరిగి 30.2 లక్షల టన్నులుగా నమోదయ్యాయి.

## ఎయిర్‌టెల్‌లో జిక్యూజి పార్ట్‌నర్స్‌కు వాటా

**ముంబై, మార్చి 7:** దేశీయ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్‌కు చెందిన ప్రమోటర్ గ్రూప్ కంపెనీ సింగపూర్ టెలికమ్యూనికేషన్‌లో అమెరికాకు చెందిన పెట్టుబడుల సంస్థ జిక్యూజి పార్ట్‌నర్స్ 0.8శాతం వాటాను కొనుగోలు చేసింది. ఒక్కో షేర్‌కు రూ.1,193.70 చొప్పున మొత్తం 4.9కోట్ల షేర్లను జిక్యూజి పార్ట్‌నర్స్ సొంతం చేసుకుంది. ఈ కొనుగోలు విలువ 710.81 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో సుమారు రూ.5,886 కోట్లు. ఈ లావాదేవీ అనంతరం భారతీఎయిర్‌టెల్‌లో సింగ్‌టెల్ వాటా 29.8 శాతం నుంచి 29శాతానికి తగ్గింది. 2022 నుంచి ఇప్పటి వరకు సింగ్‌టెల్ సంస్థ ఎయిర్‌టెల్‌లో 3.3 శాతం వాటాను విక్రయించింది. డేటా సెంటర్, ఐటి సేవల కోసం నిధులను సమకూర్చడంతో పాటు అప్పులు తగ్గించుకునేందుకు ఎయిర్‌టెల్‌లో వాటాను విక్రయించినట్లు సింగ్‌టెల్ ఓ ప్రకటనలో వెల్లడించింది.




# విద్యుత్ వాహనాలపై రాయితీ.. మరో 4 నెలలు పొడిగింపు!

**న్యూఢిల్లీ, మార్చి 7:** దేశంలో విద్యుత్తు వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించేందుకు తీసుకొచ్చిన ఫేమ్-2 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మరో నాలుగు నెలలు పొడిగిస్తున్నట్లు తెలిసింది. అందుకోసం అదనం రూ.500 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ పథకం 2024 మార్చి 31తో ముగియాల్సి ఉంది. పరిశ్రమ నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఫేమ్-2ను ఈ మేరకు తాత్కాలికంగా పొడిగిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలను పేర్కొంటూ ఒక కథనం వెలువడింది. విక్రయాలు క్రమంగా పుంజుకుంటున్న తరుణంలో ఈ పథకాన్ని తొలగించడం ప్రతికూలంగా మారుతుందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఫేమ్ పేరిట ఇప్పటికే రెండు దఫాల్లో విద్యుత్తు వాహన కొనుగోళ్లకు రాయితీ ఇచ్చిన ప్రభుత్వం, ఫేమ్-3ని కూడా తీసుకొచ్చే యోచనలో ఉంది. ఈ మేరకు ఆర్థిక శాఖకు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు పంపింది. రూ.12,600 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. తాజా పొడిగింపు నేపథ్యంలో ఫేమ్-3కి సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆమోదం లభించే అవకాశం ఉంది. ఫేమ్-3ని దాదాపు రెండేళ్ల వ్యవధితో తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయి. విద్యుత్తు ట్రక్కులు, ట్రాక్టర్లు, ద్విచక్ర, త్రిచక్ర, ప్రయాణికుల వాహనాలకు రాయితీ లభించొచ్చు.



# వాణిజ్యం

## ఫోర్బ్స్ బిలియనీర్ మహిళల్లో ఐదుగురు భారతీయులు

**న్యూఢిల్లీ, మార్చి 7:** భారతదేశంలోని అత్యంత సంపన్న మహిళల జాబితాలో సావిత్రి జిందాల్ అగ్రస్థానంలో నిలిచారు. ఆమె భారతదేశంలోనే అత్యంత సంపన్న మహిళ. సావిత్రి జిందాల్ ఒపి జిందాల్ గ్రూప్ చైర్మన్. ఆమె దేశంలోని అత్యంత సంపన్నుల జాబితాలో ఆరో స్థానంలో నిలిచింది. మహిళల జాబితాలో మొదటి స్థానంలో ఉంది. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల జాబితాలో జిందాల్ 94వ స్థానంలో ఉన్నారు. 73 యేళ్ల సావిత్రి నికర విలువ 17 బిలియన్ డాలర్లు. అంటే రూ.13,91,31,82,50,000. భర్త చనిపోవడంతో వ్యాపారం నిర్వహిస్తోంది. సావిత్రిజిందాల్ తర్వాత రోష్నినాడార్ మల్హోత్రా, రేఖా ఝున్‌ఝున్‌వాలా, ఫల్గుణి నాయర్, కిరణ్ మజుందర్ షాల పేర్లు దేశంలోని టాప్ బిలియనీర్ మహిళల జాబితాలో ఉన్నాయి. దేశంలోని టాప్-5 సంపన్న మహిళల్లో రోష్నినాడార్ మల్హోత్రా కూడా ఉన్నారు. గతేడాది



విడుదలైన ప్రముఖ సంపన్న మహిళల నివేదిక ప్రకారం రోష్ని నాడార్ మొత్తం సంపద రూ.84,330 కోట్లు. రోష్ని నాడార్ హెచ్‌సిఎల్ చైర్‌పర్సన్. రోష్ని తండ్రి శివ్ నాడార్ భారతదేశంలో మూడవ అత్యంత సంపన్న వ్యక్తి. బిగ్ బుల్‌గా పేరుగాంచిన రాకేష్ ఝున్‌ఝున్‌వాలా భార్య రేఖా ఝున్‌ఝున్‌వాలా దేశంలోని టాప్ 5 సంపన్న మహిళ ల్లో ఒకరు. రేఖా ఝున్‌ఝున్‌వాలా నికర విలువ 5.9 బిలియన్ డాలర్లు అంటే రూ.47,650.76 కోట్లు. ఫల్గుణి నాయర్ బ్యూటీ ప్రొడక్ట్ ఇండస్ట్రీలో సుపరిచితమైన పేరు. ఆమె నైకా వ్యవస్థాపకురాలు. కంపెనీలో సగం వాటా నాయర్‌కు ఉంది. దేశంలోని టాప్ బిలియనీర్ మహిళల్లో నాయర్ పేరు కూడా ఉంది. అతని మొత్తం సంపద 2.7 బిలియన్ డాలర్లు అంటే రూ.22,192 కోట్లు. దేశంలోని టాప్ బిలియనీర్ మహిళల జాబితాలో కిరణ్ మజుందార్ షా పేరు కూడా ఉంది. షా బయోకాన్ చైర్‌పర్సన్. అతని నికర విలువ రెండు బిలియన్ డాలర్లు అంటే రూ.16,438 కోట్లు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.